ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

28-7-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 178, పేజీలు : 10+6 వెల : 6.50

ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

సిఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి భేటీ

2లో

# పొంగుతున్న వాగులు, నదులు



అయితవరం వద్ద జాతీయరహదారిపై వరద ప్రవాహం

## జనజీవనం అస్తవ్యస్తం

ఇంద్రకీలాద్రి వద్ద రోడ్డుపైకి జారిపడ్డ కొండచరియలు

దారులన్నీ యేరులే

నందిగామ 65వ జాతీయ రహదారిపైకి పొంగి ప్రవహిస్తున్న మున్నేరు, స్తంభించిన రవాణా

**విజయవాడ,జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎడతెరిపిలేని భారీ వర్షాలు కురుస్తునే ఉన్నాయి.పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు, నదులుపొంగి ప్రవహిస్తున్నాయి.వరద నీరు రోడ్లపై వచ్చి చేరడంతో గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రాక పోకలు నిలిచిపోయాయి.వరి నారు మళ్ల నీటి మునిగాయి,లోతట్టు ప్రాంతాల్లో వాన నీరు భారీగా చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లో వాన నీరు ఇళ్ళలోకి చేరింది.కొన్ని చోట్లు చెట్లు నెలకులాయి.ఈ పరిస్థితుల్లో వాతావరణ శాఖ హెచ్చరికలను అనుసరించి ప్రభుత్వం వర్షప్రభావం తీవ్రంగా ఉన్న జిల్లాల్లో పాఠశాలలకు,కళాశాలకు గురు, శుక్రవారాలు సెలవులు ప్రకటించారు. రాష్ట్రంలో ఆరు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం అధికంగా ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఆ శాఖ తెలిపినట్లు పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. అల్లూరు సీతారామరాజు, పశ్చిమ గోదావరి తీర ప్రాంత పశ్చిమ గోదావరి,బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి.తూర్పుగోదావరి,కాకినాడ,అంబేద్కర్ కోనసీమ, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. శ్రీకాకుళం, పార్వతీ పురం మన్యం, విజయనగరం, విశాఖపట్టణం, అనకాపల్లి, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీసత్యసాయి. వైఎస్సార్ కడప జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి.ఇదే సందర్భంలో గంటలకు 30-40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు, ఎగువ పశ్చిమగోదావరి జిల్లా రేపు కుడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

దక్షిణ ఒడిశా- ఉత్తరాంధ్రను అనుకుని స్థిరంగా తీవ్ర అల్పపీడనం కొనసాగుతుందని తెలిపింది. నెమ్మదిగా కదులుతున్నందన రోజంతా భారీ వర్షాలకు అవకాశం ఉంది. ఈ సమయంలో తీరం వెంబడి గాలులు తీవ్రంగా వీస్తాయని వాతావరణ శాఖ వివరించింది. సముద్రం అల్లకల్లోల స్థితిలో ఉంటుందని వాతావరణ శాఖ వివరించింది.భారీ వాన విజయవాడ నగరాన్ని ముంచెత్తింది. దాదాపుగా నగరంలోని అన్ని ప్రధాన దారులన్ని వాననీటితో జలమయంగా మారాయి.వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. విశాఖ, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, కాకినాడ, తిరుపతి, నెల్లూరు, రాజమహేంద్రవరం, భీమ వరం, మచిలీపట్టణం తదితర నగరాలపై వాన ప్రభావం కన్పించింది.వాన ప్రభావంతో రాష్ట్ర మంతటా జనజీవనం స్థంభించిందనే చెప్పాలి.రోజు వారి కూలీలు, సామాన్య వ్యాపారులు వానలు కారణంగా ఉపాధి దెబ్బతిని ఇబ్బంది పడ్డారు. వానలు వలన లోతట్టు ప్రాంతాల్లో ముంపు పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా అక్కడ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎక్కడిక్కడ అధికారులు సహాయక చర్యలు చేపడుతు న్నారు. ఇక రాష్ట్రంలో వర్షాల ప్రభావం ≫2



ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణమ్మకు భారీ వరద

# హైకోర్టు సిజె నేడు ప్రమాణం



జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్‌కు స్వాగతం చెబుతున్న సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,జులై27,ప్రభాతవార్త ప్రతినిధి:** హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులైన జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్ నేడు బాధ్యతలు స్వీకరించను న్నారు. ఇటీవల ఆయనను హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తిగా రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ నియమించారు. ఆయన విజయవాడ తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రంలో శుక్రవారం ఉదయం ప్రమాణస్వీకారం చేస్తారు. ఆయనతో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేయిస్తారు. ఈకార్యక్రమా నికి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజరవు ≫2

# పేద విద్యార్థులకు 'విదేశీ విద్య'

● విద్యాదీవెన కింద 357 మంది విద్యార్థులకు రూ. 45.53 కోట్లు ● బటన్ నొక్కి జమ చేసిన సిఎం జగన్ ● ప్రపంచంలోని 50 ప్రముఖ వర్శిటీల్లో పేద విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం




కంప్యూటర్ బటన్‌నొక్కి లబ్దిదారుల ఖాతాలకు నిధులను జమచేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్క రణలు తీసుకునిరావడంద్వారా పేదవర్గాలకు చెందిన విద్యార్దులను ఉన్నత స్థాయి వ్యక్తులుగా,నాయకులుగా తీర్చిదిద్దుతామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టంచేసారు. సామాన్య, మధ్యతరగతివర్గాలకు చెందినవిద్యార్దులకు ప్రపంచం లోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యను అందిస్తున్నామన్నారు. జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం ద్వారా ప్రపంచంలోని ఏ విశ్వవిద్యా లయంలోనైనా పేద విద్యార్థులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలుస్తోం దన్నారు. సిఎం జగన్ తన కార్యాలయం నుంచి జగనన్న విదేశీ విద్యా దీవెన కింద అర్హులైన 357 మంది విద్యార్థులకు కంప్యూటర్ బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో రూ.45.53కోట్లు జమ చేసారు.దేవుడి దయతో ఈ రోజు మరో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు.

మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి కుడా అంతంత డబ్బులు అక్కడకి వెళ్లి కట్టాలంటే కట్టలేని పరిస్థితుల్లో ఉంటూ,ఆ స్తోమత లేని రాష్ట్ర విద్యార్థులకు విదేశాల్లో చదువులకు ఒక వరంలా జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం అన్ని రకాలుగా తోడ్పాటు నిస్తుందన్నారు.వారికి ఒక భరోసా ఇస్తుందన్నారు.విదేశాల్లో ఉన్నత విద్య కోసం అటువంటి మంచి కాలేజీల్లో సీట్లు వచ్చి చదువుతున్న దాదాపు 367 మంది పిల్లలకు ఫీజులు కింద రూ.45.53 కోట్లు ఇవాళ పేద,సామాన్య మధ్యతరగతి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమచేస్తున్నామన్నారు. ఈ పథకాన్ని అత్యంతపారదర్శకంగా ఎక్కడా వివక్ష,లంచాలకుతావులేకుండా అమలు చేస్తున్నా మన్నారు. ఒక్కరికైనా క్యూఎస్‌లేదా టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో ప్రపంచంలోనే అత్యుత్తమంగా నిలిచిన టాప్-50 విద్యాసంస్థల్లో సీటు వచ్చిన ఎవరైనా దరఖాస్తు పెట్టుకోవచ్చునన్నారు. సాచ్యురేషన్ పద్ధతిలో ఎవరు దరఖాస్తు పెట్టుకున్నా, అర్హత ఉంటే వాళ్లకు సపోర్టు ఇవ్వడం జరుగుతుంద న్నారు ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాల పిల్లలకు రూ.1.25 కోట్లు వరకు, ఇతరులకైతే రూ.1 కోటి వరకు చెల్లిస్తున్నామన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే పిల్లలకు, వారి విమాన చార్జీలు,వీసా చార్జీలు దగ్గర నుంచి మొదలు పెట్టి ప్రతి అడుగులోను వారిని చేయిపట్టుకుని నడిపిస్తున్నామన్నారు.చికాగో విశ్వవిద్యాలయం బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబిఏ రూ.1.32 ≫2

# రియాల్టీ షో 'బిగ్‌బాస్'కు హైకోర్టు షాక్

**విజయవాడ, జులై27,ప్రభాతవార్తప్రతినిధి:** స్టార్ మా టీవీ రియాల్టీ బిగ్‌బాస్‌కు హైకోర్టు షాకి చ్చింది. ఈ షో విషయంలో చాలా ఘాటైన వ్యాఖ్యలు చేసింది.ఈ రియాల్టీ షోకి ప్రసారం చేసే ముందు సెన్సార్‌షిప్ చేయాల్సిన అవస రాన్ని నొక్కిచెప్పింది.ఎందుకు ఈ ప్రసారాన్ని ముందు సెన్సార్ షిప్ చేయకపోతే ఎలాగని ప్రశ్నించింది.బిగ్‌బాస్ షో ప్రసారం అయ్యాక దానిపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ దాఖలయ్యే పిటిషన్లు పరిశీలించడం 'పోస్టుమార్టం' వంటిం దని తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బిగ్‌బాస్ షో అశ్లీలతను ప్రోత్సహించేదిగా ఉందంటూ తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వర రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచా రణ చేపట్టింది.పిటిషనర్ తరపున న్యాయవాది గండాల శివప్రసాద్‌రెడ్డి వాదనలు విన్పించారు. సెన్సార్ లేకుండా షోను ప్రసారం చేస్తున్నారని కోర్టు దృష్టిని తీసుకుని వెళ్లారు.ఇటువంటి కార్యక్రమాలను రాత్రి 11గంట నుంచి తెల్లవారు జాము 5లోపు ప్రసారం చేయాలన్నారు. ఎండే మోల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ తరపున సీనియర్ న్యాయవాది ≫2



# పడకేసిన ప్రాజెక్టులు

## కోసాంధ్రలో టిడిపి హయాంలో ప్రాజెక్టులపై రూ.21,442 కోట్లు

## నాలుగేళ్లలో వైఎస్సార్సీ ప్రభుత్వం చేసిన ఖర్చు రూ,4,375 కోట్లే!

### మీడియా సమావేశంలో చంద్రబాబునాయుడు

**అమరావతి, జులై 27, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సాగునీటి రంగానికి సిఎం జగన్ తీరని ద్రోహం చేశారని, అసమర్ధ సిఎం కారణంగా సాగు నీటి ప్రాజెక్టులు అన్నీ అటకెక్కాయని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు విమర్శిం చారు. ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి,.. ఇటు గోదావరి, కృష్ణా, పెన్నా నదులతోపాటు మొత్తం రాష్ట్రంలోని 69 నదులలను అనుసం ధానం చేస్తే. ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారత దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందని అన్నారు. కోస్తాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై గురువారం ఇక్కడి పార్టీ జాతీయ కార్యాలయంలో మీడియాలో సమా వేశంలో మాట్లాడారు.. ఉత్తరాంధ్రలోని నదుల అనుసంధాన ప్రక్రియే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి అని చెప్పారు. వంశధార, నాగావళి కింద చంపా వతి, గోస్తా, శారద, వరాహా, తాండవ, ఏలేరు వంటి అనేక ఉపనదులు ఉన్నాయని, వీటన్నింటిని అనుసంధానానికి టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు వేసిందన్నారు.

వంశధారనుంచి హీరమండలం అక్కడినుంచి నాగా వళిని అనుసంధానించటం ఎక్కటైతే, వంశధార నుంచి నేరుగా వరద కాలువల ద్వారా మహేంద్ర తనయ, బాహుదా నదిని కలపటం, ఉత్తరాంధ్ర లోని అన్నినదుల అనుంసంధాన ప్రక్రియే ఉత్త రాంధ్ర సుజల స్రవంతి అన్నారు. తూర్పుగోదావరి నుంచి విశాఖ పట్నంకు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొదలవుతుందన్నారు. రాష్ట్రానికి అత్యంత కీలక మైన పోలవరం ప్రాజెక్టులో భాగమైన పురుషోత్తమ పట్నం ఎత్తిపోతల పూర్తిచేసి ఏలేరుకు నీళ్ల తీసుకొచ్చామన్నారు. గోదావరి నీటిని ఉత్తరాంధ్రకు తీసుకెళితే, ఆ ప్రాంతం మొత్తం సస్యశ్యా మలం అవుతుందన్నారు. నిన్న రాయల ≫2



28-07Pg2exHMNWJQE:Layout 1 1/1/02 7:16 AM Page 1



# ధవళేశ్వరం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక

## సముద్రంలోకి 12.32 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల

**ధవళేశ్వరం,జులై 27, (ప్రభాతవార్త):** ధవళేశ్వరం బ్యారేజీ వద్ద అఖండ గోదావరి ఉగ్రరూపం దాల్చుతోంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉపనదులు శబరి, ఇంద్రావతి, పెన్‌గంగా పొంగిపోర్లు తుండటంతో బ్యారేజీ వద్ద గోదావరి ఉధృతి లంక వాసులను, పరివాహ ప్రాంతాల గ్రామాల వాసులను బెంబేలెత్తిస్తోంది. దాంతో గోదావరి కుడి ఎడమ ఏటిగట్ల వద్ద ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తమ సిబ్బందిని 24 గంటలు అప్రమత్తంగా ఉండాల్సిందిగా ఆదేశించారు. నదిలో పడవలు, మరబోట్లు, పర్యాటక లాంచీలు, పంటులు రాకపోకలను నిషేధించారు. గోదావరి ఎగువ ప్రాంతాలు గ్రామాల మధ్య వాగులు పొంగిపోర్లు తుండటంతో రహదారులు ఛిద్రమై రాకపోకలు స్తంభించి పోయాయి.

శ్రీరాంసాగర్, కడెం, సింగూరు, సీలేరు, తదితర ప్రాజెక్టులన్నీ పూర్తిస్థాయిలో నిండి జలకళ సంతరించుకోగా మిగులు వరద జలాలను నదిలోనికి విడిచి పెడుతున్నారు. శ్రీరాంసాగర్‌లో ఒక లక్ష 30వేలు క్యూసెక్కులు, కిన్నెరసాని నుంచి 1,80,000 క్యూసెక్కులు గోదావరిలోకి ప్రవేశిస్తు న్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ఏడు ముంపు మండలాలలోని సుమారు 30 గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఆయా గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి నిత్యావసర వస్తువులను అందిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రస్తుతం గోదావరి నుంచి రోజుకు 85 టిఎంసిల నీరు వృదాగా సముద్రంలోకి నేరుగా కలుస్తోంది. ధవళేశ్వరం వద్ద గురువారం ఉదయం 7గంటలకు 10లక్షల 36వేల 130 క్యూసెక్కులు వరద ప్రవహిస్తూ సముద్రంలోకి చేరుతుంది. అప్పుడు మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయికి బుధవారం రాత్రి 9గంటల సమయంలో 11.75 అడుగులకు చేరుకుని రెండు గంటలకు ఒక పాయింట్ చొప్పున పెరుగుతూ వస్తుంది. ఎగువ భద్రాచలంలో బుధవారం రాత్రి 11గంటలకు 48 అడుగులకు చేరుకోగా డేంజర్ లెవిల్‌కు 53 అడుగులకు చేరుకోకుండానే నీటిమట్టం తగ్గడం ప్రారంభించింది.

అయితే ధవళేశ్వరం బ్యారేజీ వద్ద ఉదయం పది లక్షల 36వేల 113 క్యూసెక్కులు, సాయంత్రం 13 లక్షల 50వేల క్యూసెక్కులకు పెరుగుతూ వస్తోంది. శుక్రవారం ఉదయానికి ఈ ఉధృతి స్థిరంగా ఉండి అనంతరం తగ్గవచ్చని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం నది ఎగువ ప్రాంతాలైన కాళేశ్వరం, పేరూరు, దుమ్ముగూడెం, భద్రాచలంలో నది నీటిమట్టాలు స్థిరంగా కొనసాగుతున్నాయి.

# పడకేసిన ప్రాజెక్టులు

>> సీమ సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడితే, చీఫ్ సెక్రటరీ హడావుడిగా సమీక్ష చేశారన్నారు. ముఖ్యమంత్రికి తీరికలేదు.. ఇరిగేషన్ మంత్రి ఆంబోతులా అరుస్తాడు తప్ప ఏమీ తెలియదని అన్నారు. ఈసంవత్సరాంతానికి 5 ప్రాజెక్టులు ప్రారంభిస్తామంటున్నారు. ఉత్తుత్తి సమీక్షలతో ఒరిగేదేంలేదన్నారు. ప్రాజెక్టుల వద్దకు వెళ్లి చూస్తే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుంద న్నారు.. తాను మొత్తం ప్రాజెక్టుల స్థితిగతులను పవర్‌పాయింట్ ద్వారా ఎపుడు ఎంతెంత పనులు జరిగాయో, ఎంత శాతం పూర్తయ్యాయో ప్రజల ముందు ఉంచానని అన్నారు. రాష్ట్ర సాగునీటి రంగం, ప్రాజెక్టుల నిర్మాణంపై సమాధానం చెప్పాలన్నారు. చెప్పలేకపోతే మీకు అధికారంలో కొనసాగే అర్హత లేదన్నారు.

కోస్తాంధ్ర ప్రాజెక్టులపై టిడిపి ప్రభుత్వంచేసిన ఖర్చు 2014-19 మధ్య రూ.21,442 కోట్లు ఖర్చు చేయగా, వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక 2019-23 మధ్య పెట్టిన ఖర్చు రూ.4,375 కోట్లు అన్నారు.. దీనిపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.. ఈసందర్భంగా కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల స్థితిగతులను చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి మొత్తం ఆయకట్టు 8లక్షల ఎకరాలని, 30లక్షల మందికి తాగునీరు అందిస్తుందన్నారు.



భారీవర్షాలకు పొంగుతున్న వాగులు



పశ్చిమగోదావరి జిల్లా దెందులూరులో పొలాల్లోకి చేరిన వర్షపు నీరు

# పొంగుతున్న వాగులు, నదులు

>> మరో రెండు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖాధికారులు వెల్లడించారు.

**ప్రకాశం బ్యారేజీ వద్ద ఉరకలేస్తున్న కృష్ణమ్మ**

కృష్ణానది ఉరకలు వేస్తుంది..వరద ఉధృతి పెరగటం ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లును అవసరమైన మేరకు ఎత్తివేసి,దిగువకు నీరు విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీబాబు ఆదేశించారు.ఇరిగేషన్ అధికారులు ఆ మేరకు చర్యలు తీసుకున్నారు.మొత్తం 70గెట్లు కొంత మేరకు ఎత్తివేసారు.లభించిన సమాచారాన్ని అనుసరించి గురువారం సాయంత్రానికి 1.20లక్షల నుంచి 1.60లక్షల కూసెక్కుల వరకు నీరు బ్యారేజీ వద్దకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీకి ఎగువన ఉన్న పాలేరు నుంచి 10,403 కూసెక్కులు, మునేరు(కీసర) నుంచి 92,218 క్యూసెక్యులు,వెలగలేరు నుంచి 3,223 క్యూసెక్కులు బ్యారేజీకి నీరు చేరుతుంది.దీంతో 40 గేట్లును రెండు అడుగులు,30గేట్లును అడుగుమేర పైకి ఎత్తి 80,000 కూసెక్కుల నీటిని దిగువకు సముద్రంలో వదులుతున్నారు.ఎగువన వానలు కురుస్తున్నాయి.దీంతో ఎగువ ప్రాంతాలనుంచినీరు వచ్చిచేరడంతో నదికి నీటి వెల్లువ పెరిగింది.దీనికి తోడు కృష్ణకు ఉపనదులయిన మున్నేరు,కట్టలేరు,వైరాలకు వరద ఉధృతి బాగా వుంది.పెనుగంచిప్రోలు,నందిగామ,కీసరల వద్ద మున్నేరు కట్టలు తెంచుకుని ప్రవహిస్తుంది.ఇప్పటికే ఏటిపట్టు గ్రామాల పొలాలు ముంపుకు గురయ్యాయి,వీరులపాడు దగ్గరలో కట్టలేరు క్యాజ్‌వేని దాటి ప్రవహించడంతో నందిగామ- వీరులపాడు మండలాల నడుమ,ఖమ్మం జిల్లా మధిర,వీరులపాడు మండలాల నడుమ రవాణా సదుపాయాలు బంద్ అయ్యాయి. ముక్త్యాల, వేదాద్రి, రామన్నపేట,ఏటూరు గ్రామాల హద్దులో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది.ఉపనదుల నీరు.కృష్ణమ్మకు ఎగువ నుంచి వస్తున్న నీరు వేగంగా విజయవాడ ప్రకాశం బ్యారేజీ ప్రాంతానికి చేరుకుంటుంది.

# హైకోర్టు సిజె నేడు ప్రమాణం

>> తారు. ఇందుకోసం ఆయన ఉదయం9.45గంటలకు తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి బయలు దేరి విజయవాడ చేరుకుంటారు. కళాక్షేత్రంలో జరిగే సిజె జస్టిస్ దీరజ్‌సింగ్ ఠాగూర్ ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని ఆయనను అభినందిస్తారు. అనంతరం తాడేపల్లి నివాస గృహానికి చేరుకుంటారు.రేపు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలను స్వీకరించనున్న జస్టిస్ దీరజ్‌సింగ్ విజయవాడ చేరుకున్నారు.విజయవాడ(గన్నవరం) అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆయనకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకటశేషసాయి, జస్టిస్ దుర్గాప్రసాద్, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ వై.లక్ష్మణరావు, అదనపు డిజిపి ఎస్‌బి బాగ్చీ,కృష్ణా జిల్లా కలెక్టర్ రాజాబాబు,జిల్లా ఎస్పీ జాషువా, రాష్ట్ర ప్రోటోకాల్ అధికారి బాల సుబ్రమ్మణ్యం, విమానాశ్రయం డైరెక్టర్ ఎంఎల్‌కే రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు.కాసేపు రిజర్వ్ లౌంజ్‌లో విశ్రాంతి తీసుకున్న అనంతరం ప్రధాన న్యాయమూర్తికి పోలీసులు గౌరవ వందనం చేసారు.స్వాగత కార్యక్రమంలో సహాయ ప్రోటోకాల్ అధికారి టి.విజయ్‌కుమార్‌రెడ్డి, ఏసీబీ వెంకటరత్నం,ఎడిషినల్ ఎస్పీ ఎస్వీడీ ప్రసాద్,గుడివాడ ఆర్డీవో పద్మావతి,గన్నవరం డీఎస్పీ జయసూర్య,ఎస్పీఎఫ్ పోలీసు అధికారులు గుప్తా, గజపతి ఉన్నారు.

# వినుకొండలో టిడిపి, వైఎస్సార్సీ వర్గీయుల పరస్పర దాడులు

## గాల్లోకి పోలీసుల కాల్పులు

**వినుకొండ (పల్నాడుజిల్లా),జులై27,ప్రభాతవార్త:** పల్నాడుజిల్లా వినుకొండ పట్టణంలో గురువారం టిడిపి, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. వినుకొండ వైఎస్సార్సీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఆరోపిస్తూ అందుకు టిడిపి శ్రేణులు చేపట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వివరాల్లోకి వెళజతే అక్రమ మట్టి తవ్వకాలకు వ్యతిరేకంగా తెదేపా శ్రేణులు ఉదయం నుంచి ర్యాలీ నిర్వహించాయి.. ఈక్రమంలో ర్యాలీలో పాల్గొన్న పలువురు టిడిపి శ్రేణులపై పోలీసులు కేసులు నమోదుచేశారు.. తమపై అక్రమ కేసులు పెట్టారంటూ మరోసారి టిడిపి శ్రేణులు నిరసన ర్యాలీని చేపట్టాయి.. అదే సమయంలో టిడిపి శ్రేణులకు పోటీగా వైఎస్సార్సీ శ్రేణులు అక్కడకు చేరుకున్నాయి. ఈక్రమంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది..ఒకరిపై మరొకరు కర్రలు, రాళ్లతోదాడిచేసుకున్నారు.. వైఎస్సార్సీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కారుపై రాళ్లు రువ్వారు.. ఇరువర్గాల దాడిలో 15 మంది గాయపడినట్టు తెలిసింది.. ఈ నేపథ్యంలో పరిస్థితిని అదుపులోకి తీసుకురావటానికి పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. ప్రస్తుతం వినుకొండలో ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద సుమారు 3గంటల వరకు ఘర్షణ వాతావరణం ఏర్పడింది. ఒకరిపై మరొకరు విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకున్నారు. పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈమేరకు 144 సెక్షన్ విధించారు.

# సిఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి భేటీ

**విజయవాడ, జులై27, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌తో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి బేటీ అయ్యారు.వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు అవినాష్‌రెడ్డి ఈ ఉదయం తాడేపల్లిలోని సీఎం జగన్ కార్యాలయానికి చేరుకున్నారు.ఆయన సీఎం జగన్‌తో బేటీ అయ్యారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అవినాష్‌రెడ్డిని సీబీఐ 8వ నిందితు నిగా చేర్చింది.దీనిపై పలు మార్లు అవినాష్‌రెడ్డిని సీబీఐ అధికారులు విచారించారు. ఇటీవల సీబీఐ కోర్టులో అవినాష్‌ను విచారించి, నిందితు నిగా చేరుస్తూ చార్జ్‌షీటులో దాఖలు చేసారు.ఆ తరువాత ఈ అంశపై అవినాష్ సీబీఐ డైరెక్టర్‌కు సీబీఐ మాజీ విచారణా ధికారి రాంసింగ్‌పై పలు ఆరోపణలు చేస్తూ లేఖరా సారు. ఈ నేపథ్యంలో సీఎం జగన్‌తో అవినాష్‌రెడ్డి బేటీపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి పెరిగింది.అయితే అవినాష్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై



# పేద విద్యార్థులకు 'విదేశీ విద్య'

>> కోట్లు, యూనివర్శిటీ ఆఫ్ మాంచెస్టర్‌లో ఎంఎస్ కింద రూ.1.02 కోట్లు, కొలంబియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ రూ.1.11 కోట్లు, న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోఎంఎస్ రూ.1.09 కోట్లు,ఇన్సీడ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఫ్రాన్స్‌లో ఎంబీఏ రూ.88లక్షలు, యూసీ బర్కిలీలో ఎంఎస్ రూ.61లక్షల నుంచి రూ.2.06 కోట్లు వరకు ఫీజులు ఉన్నాయన్నారు.ఈ టాప్ 50 కాలేజీల్లో చదవాలంటే. ఫీజులు ఏరకంగా ఉన్నాయన్నారు. ఎవరికైనా సీటు వచ్చినా సామాన్యుడు,పేదవాడు చదువుకునే పరిస్థితి ఉందా అనే అంశంపై ఈ ఉదాహరణ చెప్పానన్నారు,.ప్రపంచ ప్రఖ్యాత కాలేజీలలో మన పిల్లలకు ఎవరికైనా సీట్లు వచ్చినా, సామాన్యుడికి, పేదరికంలో ఉండేవాళ్లకు ఇంత ఫీజులు కట్టి ఇలాంటి ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల్లో చదవడం సాధ్యమేనా? అన్నది మొట్టమెదట నేను ఈ పథకం గురించి అనుకున్నప్పుడు నాకు తట్టిన మొదటి ఆలోచన ఇది అన్నారు.ఇటువంటి కాలే జీల్లో మన పిల్లలు చదివి బయటకు వస్తేనే.రేపు పొద్దున ప్రపంచాన్ని శాసించే విధంగా టాప్ మోస్ట్ కంపెనీలలో సీఈవోలుగా ఉద్యోగాలు చేసే స్థాయి వస్తుందన్నారు. పెద్ద స్థాయిలోకి వెళ్లే అవకాశం వస్తుందన్నారు. ఇటువంటి కాలేజీల్లో సీట్లు సాధించిన మన పిల్లలను మనం సపోర్టు చేయాలని నిర్ణయించుకున్నామన్నారు.అలా చేయకపోతే, ఏ రకంగా మన పిల్లలను, మన రాష్ట్రానికి లీడర్లుగా చూడగలుగుతున్నామన్నారు.అదే ఈ బృహత్తర కార్యానికి ప్రేరణ అన్నారు.పేద విద్యార్థులకు విదేశీ విద్య అంటూ గతంలో ప్రభుత్వం వారిని మోస గించిందన్నారు. అక్కడ కుడా ప్రతిదానిలో కోత పెట్టేవారు అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారం దరికి దొరికేది కాదన్నారు. సాచ్యురేషన్ విధానం లేదన్నారు. సిఫార్సులతోగాని ఇచ్చేవారు కాద న్నారు. గతంలో పరిస్థితి చూస్తే కేవలం రూ.10లక్షలు,ఎస్సీ.ఎస్టీలకు అయితే రూ.15లక్షలు మాత్రమే ఇచ్చేవారన్నారు.ఈ అమౌంట్ ఎక్కడ? మనమిస్తున్న రూ.1.02 కోటి,రూ.1,16కోట్లు, రూ.1.09 కోట్లు, రూ.87 లక్షలు, రూ.70లక్షలు, రూ.1.32 కోట్లు ఫీజులు ఎక్కడా ! అన్నారు. గతంలో ఇచ్చామంటే ఇచ్చామన్నట్లు ఇచ్చారన్నారు. అక్కడ కుడా ప్రతిదానిలో కోత పెట్టేవారు అన్నారు. దరఖాస్తు చేసుకున్నవారందరికిదోరికేది కాదన్నారు. అది కుడా సక్రమంగా ఇవ్వకుండా 2016-17 నుంచి దాదాపు రూ.318కోట్లు బకాయిలు పెట్టి ఈ పథకాన్ని నీరు కార్చే ప్రయత్నం చేసారన్నారు.మన ప్రభుత్వంలో ఇందుకు భిన్నంగా ఆ పథకానికి పూర్తిగా మార్పుతీసుకుని వచ్చామన్నారు.గతంలో ఆదాయపరిమితి రూ.6లక్షలు ఉంటే దాన్ని రూ.8లక్షల వరకు పెంచి సాచ్యురేషన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకుంటేచాలు, అర్హత ఉంటే రూపాయి లంచం ఇవ్వకుండా,వివక్షకు తావు ఇవ్వకుండా, పార్టీలతో సంబంధం లేకుండా అత్యంత పారదర్శ కంగా మన ప్రభుత్వం వచ్చిన తరువాత మన పిల్లలకు తోడుగా ఉండే గొప్ప అడుగులు వేస్తూ దేవుడి దయతో చేయగలిగామన్నారు. విదేశీ విద్యాదీవెన కింద విద్యార్థులకు నాలుగు విడుతలగా స్కాలర్ షిప్‌ను అమలు చేస్తున్నామన్నారు. ఇమ్మిగ్రేషన్ కార్డు పొందిన విద్యార్థులకు తొలి విడుత,ఫస్ట్ సెమిష్టర్ ఫలితాలు అనంతరం రెండో విడుత, రెండో సెమిష్టర్ టెర్మ్ ఫలితాలు విడుదైలనప్పుడు మూడో విడుత విజయవంతంగా నాలుగో సెమిస్టర్ పూర్తి చేసి, మార్క్స్ షీటు అప్‌లోడ్ చేసిన తరువాత చివరి విడుతగా నాలుగో వాయిదా కుడా పిల్లలకు ఇచ్చే విధంగా దీన్ని డిజైన్ చేసామన్నారు. అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ పిల్లలందరికి ఈ టాప్-50 కాలేజీలలో,21 ఫ్యాకల్టీల్లో ఎక్కడ సీటు వచ్చినా, దరఖాస్తు పెట్టుకుంటే రాష్ట్ర ప్రభుత్వం సాయం చేస్తుందన్నారు.తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమం వల్ల మన పిల్లలకు ఇంకా మంచి జరగాలని, ఆ తల్లిదండ్రుల మీద ఎటువంటి భారం పడకూడదని అప్పులు పాలవుతా మనే భయం లేకుండా తల్లిదండ్రులు ఆ పిల్లలను గొప్ప చదువు లకు పంపించాలన్నారు. పిల్లలకు కుడా తమ తల్లిదండ్రులు అప్పులు చేసి తమను పంపించారన్న బాధ ఎక్కడా ఉండకూడదనే ఈ పథకాన్ని రూపొందించామన్నారు. ఆ పిల్లలు అక్కడకు వెళ్ళి గొప్పగా చదివి మనరాష్ట్ర ఖ్యాతిని ఇంకా పెంచా లన్న మంచి సంకల్పంతో జరుగుతున్న ఈ కార్యక్రమానికి దేవుడే ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నానన్నారు.

# 'బిగ్‌బాస్'కు హైకోర్టు షాక్

>> సి.రఘు వాదనలు విన్పించారు.ప్రస్తుతం బిగ్‌బాస్ షో ప్రసారం కావడం లేదన్నారు. ఈ దశలో పిటిషన్లపై విచారణ అవసరం లేదన్నారు. ఇకముందు ప్రసారం అయ్యే కార్యక్రమంపై అభ్యంతరం ఉంటే తాజాగా పిల్ వేయడానికి పిటిషనర్‌కు స్వేచ్ఛ ఇవ్వాలని సూచించారు. ఇంకా షో ప్రసారం కావడం లేదనే కారణంతో ఈ వ్యవహారంపై న్యాయస్థానం కళ్లు మూసుకుని ఉండలేదని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంలో కేంద్రానికి తగిన సూచనలు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని వెల్లడించింది.పిల్లి మెడలో గంట కట్టేదెవరనేది ఇక్కడ ప్రధాన విషయమని వ్యాఖ్యానించింది. పూర్తి వివరాలతో కౌంటరు వేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్, స్టార్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ మాటీవి, ఎన్‌డేమోల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బ్రాడ్ కాస్టింగ్ కార్పోరేషన్, సిని హీరో అక్కినేని నాగార్జునలను ఆదేశించింది.

తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ వెంకట జ్యోతిర్మయిలతో కూడిన ధర్మా సనం ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది.

## వారం - వర్జ్యం

**28-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
దశమి ఉ.09-22; అనూరాధ రా.09-02
వర్జ్యం రా.02-30 ల 04-03
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. పనులు పూర్తవుతాయి.

**మిథునం:** రుణాలు మంజూరవుతాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లోని వారికి బాగుంటుంది. విద్యార్థులకు విజయం.

**కన్య:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**ధనుస్సు:** వృత్తి వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:27/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 679579
2nd Prize Rs.7000/- 09338
3rd Prize Rs.3500/-
04916 27887 43260 52055 63444
64974 74433 75112 78638 98051
4th Prize Rs.200/-
0564 1552 2219 3106 6896 7925 7988
8485 8741 8913
5th Prize Rs.100/-
0714 0741 2028 3366 4279 5789 6121
6132 7298 9541
6th Prize Rs.50/-
0207 1623 3202 4458 5843 7388 9031
0214 1772 3284 4638 5992 7757 9091
0237 2313 3328 4774 6164 7835 9482
0304 2481 3344 4867 6215 7920 9497
0457 2505 3402 4970 6225 8006 9514
0519 2606 3436 5101 6310 8177 9666
0526 2640 3534 5145 6365 8181 9697
0695 2860 3595 5176 6494 8303 9724
0710 2869 3655 5296 6679 8315 9795
0874 2926 3668 5359 6795 8414 9958
0904 2937 3789 5437 6903 8528
1063 2939 3839 5464 6921 8591
1150 2976 3876 5498 7061 8739
1250 3023 3949 5552 7133 8796
1320 3142 4072 5600 7169 8859

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 147992
2nd Prize Rs.7000/- 92314
3rd Prize Rs.3500/-
07705 22239 25512 26076 38490
44377 57982 58555 67077 67431
4th Prize Rs.200/-
0692 3608 4524 4982 5387 7372 7512
8015 8082 9326
5th Prize Rs.100/-
1099 2909 4685 5242 6104 7281 7761
8267 9095 9491
6th Prize Rs.50/-
0056 1790 3896 5260 6582 7671 9010
0165 1854 3993 5267 6818 7748 9021
0367 2246 4024 5464 6839 7867 9037
0537 2295 4037 5493 6904 7919 9492
0768 2312 4256 5510 6928 8118 9547
0784 2480 4322 5584 6982 8259 9555
1113 2630 4351 5631 6994 8471 9612
1172 2847 4519 5796 7096 8479 9674
1238 3060 4694 5887 7112 8558 9772
1274 3104 4968 5939 7148 8638 9822
1275 3159 4976 6003 7179 8798
1339 3193 5081 6009 7272 8866
1502 3266 5178 6139 7367 8926
1578 3389 5196 6189 7461 8955
1689 3429 5228 6418 7610 9003

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:27/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 838741
2nd Prize Rs.7000/- 97405
3rd Prize Rs.3500/-
12537 19422 19500 36040 38536
49589 50560 53700 87932 93613
4th Prize Rs.200/-
1730 2219 3288 4776 6701 7463 8174
8456 9396 9764
5th Prize Rs.100/-
2398 3483 4423 4936 5740 6572 6945
7780 8726 9653
6th Prize Rs.50/-
0105 1564 2669 4518 5994 7081 8959
0120 1662 2690 4859 6082 7111 9041
0150 1688 2971 5096 6132 7174 9124
0185 1721 3020 5105 6212 7225 9389
0269 1817 3211 5173 6229 7511 9429
0325 1825 3216 5252 6265 7605 9636
0357 1850 3264 5345 6279 7810 9677
0427 1869 3266 5461 6328 7933 9718
0430 1898 3540 5575 6536 8290 9897
0489 1930 3547 5625 6679 8309 9907
0608 2060 3556 5717 6780 8388
0716 2309 3797 5839 6843 8442
0830 2321 4003 5869 6864 8487
1007 2497 4025 5897 6930 8555
1195 2547 4138 5990 6956 8641

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 516628
2nd Prize Rs.7000/- 84427
3rd Prize Rs.3500/-
08617 16245 17095 19267 71676
74370 78120 82598 97396 97939
4th Prize Rs.200/-
1896 2076 2425 4060 4134 5309 5876
6338 6589 7320
5th Prize Rs.100/-
0211 2218 3007 3187 5987 8001 8514
8863 8904 9125
6th Prize Rs.50/-
0081 1422 3093 4834 6206 7261 8837
0152 1623 3123 4954 6323 7266 8908
0194 1726 3129 5247 6378 7296 8952
0433 1789 3284 5268 6414 7404 9079
0516 1916 3371 5324 6463 7427 9092
0556 2051 3483 5414 6476 7468 9149
0594 2111 3651 5434 6601 7580 9184
0786 2367 3818 5566 6622 7587 9414
0801 2379 3979 5691 6644 7646 9609
0812 2413 4145 5754 6646 7671 9918
0869 2420 4190 5760 6672 8146
0892 2438 4405 5790 6750 8226
1100 2979 4514 5928 6890 8696
1151 2983 4623 6046 7058 8700
1366 3055 4641 6088 7243 8719

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:27/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 429263
2nd Prize Rs.7000/- 71538
3rd Prize Rs.3500/-
11714 21185 23028 46085 48046
67795 71568 91353 93188 96779
4th Prize Rs.200/-
0184 0932 2211 2529 2640 4018 4490
6284 8569 8669
5th Prize Rs.100/-
2535 3601 4115 4155 4614 5494 5615
6005 7300 7610
6th Prize Rs.50/-
0050 1747 3522 4630 6145 7326 8715
0071 1772 3553 4678 6188 7432 8857
0166 1795 3650 4981 6267 7475 8865
0437 1916 3677 5050 6396 7589 9016
0691 2092 3749 5179 6437 7688 9032
0863 2100 3849 5191 6515 7744 9041
0946 2357 3919 5266 6692 7771 9132
0955 2874 3933 5282 6719 7828 9390
1190 2915 4011 5360 6773 7869 9875
1211 2924 4158 5446 6948 8081 9911
1288 3060 4222 5765 7076 8099
1319 3294 4233 5772 7166 8322
1461 3314 4282 5880 7213 8370
1502 3371 4392 5988 7216 8538
1574 3455 4462 5995 7262 8608

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 376485
2nd Prize Rs.7000/- 86199
3rd Prize Rs.3500/-
03820 08102 08331 11007 26725
47204 48274 58418 62783 96551
4th Prize Rs.200/-
0733 1168 1966 2951 4954 7194 7786
8413 8596 9365
5th Prize Rs.100/-
0887 2309 3172 4057 4547 4818 5774
6146 6777 7139
6th Prize Rs.50/-
0005 1908 3115 5340 6540 8205 9585
0029 1934 3179 5404 6664 8261 9613
0159 2033 3386 5704 6722 8359 9614
0458 2067 3705 5724 6784 8527 9680
0574 2076 4007 5852 6978 8614 9684
0708 2275 4167 5867 7159 8635 9787
0737 2490 4312 5869 7241 8789 9791
0786 2626 4653 5879 7348 8866 9858
0797 2681 4656 5942 7439 8909 9866
0850 2701 4906 6088 7584 8922 9875
0853 2842 4910 6106 7695 8996
0991 2857 4955 6129 7717 8997
1004 2873 4984 6246 7764 9041
1453 2877 5169 6348 7778 9100
1802 2908 5189 6526 7979 9368

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:27/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 684253
2nd Prize Rs.7000/- 96719
3rd Prize Rs.3500/-
18083 21274 25829 31474 38862
43141 45035 47428 65044 91246
4th Prize Rs.200/-
0003 1208 1849 2970 3075 3967 5022
7290 7863 9436
5th Prize Rs.100/-
1727 3433 3633 4018 6463 6952 7320
7962 9074 9660
6th Prize Rs.50/-
0077 1171 2945 5229 5869 7224 8870
0082 1413 2955 5280 5870 7277 8901
0191 1435 3093 5294 5891 7340 8927
0281 1491 3279 5331 6020 7529 8929
0355 1694 3294 5371 6058 7695 9030
0358 1996 3711 5401 6291 7851 9075
0461 2056 3718 5458 6341 8105 9126
0485 2161 3942 5469 6431 8124 9219
0757 2341 4093 5481 6564 8144 9574
0761 2359 4237 5608 6802 8150 9841
0870 2372 4252 5730 6811 8352
0906 2412 4500 5779 6835 8672
0922 2551 4711 5843 6894 8707
1093 2740 4839 5848 7172 8763
1120 2746 5110 5868 7198 8803

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 578860
2nd Prize Rs.7000/- 30666
3rd Prize Rs.3500/-
08334 21119 44331 47901 50460
91828 94245 96152 97621 98485
4th Prize Rs.200/-
0177 1606 3192 3216 3734 4026 4543
8386 8687 9682
5th Prize Rs.100/-
0763 0779 0930 1549 2860 3314 5822
8320 8376 9803
6th Prize Rs.50/-
0081 1197 2066 3707 5029 7149 9045
0107 1231 2078 3728 5218 7293 9099
0218 1286 2298 3755 5221 7401 9390
0221 1321 2478 3758 5313 7687 9455
0244 1376 2511 3787 5552 7926 9528
0295 1389 2615 3994 5581 8005 9572
0349 1521 2642 4199 5667 8129 9839
0525 1522 2791 4223 5930 8315 9895
0733 1584 2949 4354 6513 8349 9971
0857 1618 3205 4773 6575 8477 9997
0868 1689 3226 4775 6583 8542
1019 1865 3234 4788 6695 8608
1129 1980 3350 4836 6832 8628
1161 1987 3380 4872 7009 8778
1192 2052 3502 4956 7127 8876

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:27/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 333704
2nd Prize Rs.7000/- 57811
3rd Prize Rs.3500/-
37333 38714 49267 50589 55726
58402 73507 75613 84198 96969
4th Prize Rs.200/-
0385 5619 5894 6708 7220 7261 7346
7860 8267 8407
5th Prize Rs.100/-
2215 2569 4004 5399 5646 5908 7330
8740 8775 9671
6th Prize Rs.50/-
0062 1158 2796 4441 5657 7508 9496
0075 1190 2815 4476 5798 7644 9497
0175 1252 3047 4487 5892 8046 9542
0226 1278 3215 4561 5959 8053 9670
0314 1314 3240 4570 6052 8324 9673
0380 1492 3284 4707 6122 8381 9699
0415 1563 3299 4836 6337 8460 9807
0421 1680 3324 4891 6444 8498 9912
0430 1730 3400 5197 6676 8726 9914
0436 1768 3550 5241 6761 8851 9934
0465 1877 3866 5268 7227 9108
0518 2017 3926 5288 7262 9161
0598 2055 3984 5309 7284 9243
0764 2514 4087 5459 7370 9309
0934 2741 4177 5576 7502 9434

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234417
2nd Prize Rs.7000/- 67206
3rd Prize Rs.3500/-
05395 16233 35526 45517 47302
55180 67159 76650 89266 98542
4th Prize Rs.200/-
0084 0456 1912 2626 3539 3679 4617
8500 9854 9925
5th Prize Rs.100/-
0271 0722 1419 1995 2969 4870 6166
7463 8187 8255
6th Prize Rs.50/-
0075 2039 3323 5183 6504 7642 8965
0301 2203 3455 5190 6606 7650 9048
0339 2241 3617 5392 6609 7712 9153
0399 2262 3623 5503 6828 7899 9213
0464 2322 3692 5521 6958 7913 9561
0650 2456 3752 5573 7039 7969 9628
0783 2506 3876 5665 7045 8090 9647
0883 2569 4002 5711 7158 8092 9685
1042 2695 4032 5823 7241 8232 9802
1214 2832 4063 5931 7303 8443 9966
1326 2837 4127 5949 7375 8487
1375 2953 4370 5955 7402 8613
1470 3040 4747 6228 7481 8674
1553 3153 4774 6413 7530 8836
1836 3318 4989 6428 7542 8903

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:27/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 351210
2nd Prize Rs.7000/- 84840
3rd Prize Rs.3500/-
16274 27548 38410 38744 49323
51645 62827 73710 84549 95425
4th Prize Rs.200/-
1134 1756 3610 3918 6491 8462 8900
8947 9064 9769
5th Prize Rs.100/-
0636 1444 1746 1793 3857 4501 4538
5430 7712 8239
6th Prize Rs.50/-
0028 2042 3437 4708 6480 7584 8936
0036 2077 3616 4710 6515 7636 9143
0294 2097 3693 4813 6547 7680 9147
0475 2148 3728 5135 6695 7971 9461
0935 2243 3843 5435 6890 7992 9471
1024 2251 3866 5512 6903 8019 9507
1078 2449 3915 5616 6944 8181 9699
1305 2563 3923 5650 6974 8250 9760
1362 2584 4265 5675 7045 8299 9848
1393 2708 4269 5704 7228 8304 9945
1518 2978 4377 5782 7267 8403
1549 3001 4513 5793 7337 8506
1596 3268 4599 5872 7388 8748
1679 3335 4680 6374 7441 8763
1842 3336 4692 6419 7528 8832

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 672912
2nd Prize Rs.7000/- 94743
3rd Prize Rs.3500/-
15472 26487 37822 48457 48700
59232 59767 61729 72415 83660
4th Prize Rs.200/-
2756 3095 3733 5028 6999 7153 7434
7782 8423 9376
5th Prize Rs.100/-
0707 0987 3865 6379 6681 8129 8987
9007 9683 9724
6th Prize Rs.50/-
0018 1596 3141 4790 6815 8166 9282
0055 1605 3193 4796 6947 8201 9367
0190 1645 3207 4840 7146 8257 9394
0235 1649 3260 5086 7177 8321 9422
0274 1721 3322 5183 7180 8345 9482
0297 1733 3742 5577 7186 8404 9521
0335 1851 4060 5738 7221 8724 9786
0489 1874 4289 6102 7509 8896 9842
0495 1875 4293 6136 7560 8926 9853
0546 2192 4316 6141 7603 8958 9995
0878 2417 4504 6142 7621 9003
0913 2454 4606 6207 7714 9161
0962 2556 4628 6567 7867 9170
1204 2757 4667 6585 7893 9192
1312 2816 4759 6768 8061 9213




# శ్రీరామగిరి గోదావరి వరద బాధితులకు వైసీపీ నేతల పరామర్శ



**వి.ఆర్.పురం, జూలై 27, ప్రభాతవార్త**

మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామమైన శ్రీరామగిరి గ్రామంలో గురువారం వైసీపీ నేతలు పర్యటించారు. గత పది రోజులుగా గుట్టపై గుడారాలు వేసుకుని ఉంటున్న బాధితులను వారు పరామర్శించారు. ఈ సందర్భంగా అక్కడి వరద బాధితులు వైసీపీ నేతలకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. వరద బాధితులను ఉద్దేశించి వైసీపీ నాయకులు మాట్లాడారు. ఎవరు అధైర్యపడవద్దని, రాష్ట్ర ప్రభుత్వం బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని వారు భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ముత్యాల శ్రీనివాస్‌రావు, చిక్కాల బాలు, మాదిరెడ్డి సత్తిబాబు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

**పాడేరు, జూలై 27, ప్రభాతవార్త**

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో కళాశాలలో సుమారు 200 మొక్కలు నాటారు. దీనిలో భాగంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.టి.ఎన్.రసూల్ మాట్లాడుతూ యువత మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని అలాగే మెడిసినల్ ప్లాంటేషన్‌ను బొటనీ విభాగం వారు, హార్టికల్చర్ విభాగం వారు తయారు చేయాలని సూచించారు.




# ఇంటింటికి ఓటరు సర్వే



**నక్కపల్లి, జూలై 27, ప్రభాతవార్త**


ప్రతిష్టాత్మకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు జరుగుతున్న ఓటరు జాబితాల పరిశీలన విషయమై ఇంటింటికి బీఎల్వోలు సంబంధిత రెవెన్యూ సిబ్బంది వెళ్తున్నారు. ఈ మేరకు నక్కపల్లి పట్టణంలో తహశీల్దార్ అంబేద్కర్ గురువారం 209 నుంచి 212 ఉన్న ఆయా పోలింగ్ బూతులు ఓటరు వివరాలను జాబితాల వారీగా పరిశీలించారు. ఓటరు జాబితాలో ఉన్న పేర్లు ఆ ఇంట్లో నివసిస్తున్న వారి పేర్లు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది పరిశీలిస్తున్నారు. ఒకవేళ ఇంటికి సంబంధిత వారి పేర్లు వేరే చోటు ఉంటే ఒక చోట తీసుకొచ్చే ప్రక్రియ కూడా చేస్తున్నామని వారు వివరించారు. అర్హత కలిగిన వారు ఓటరు నమోదు చేయించుకోవచ్చని తహశీల్దార్ అంబేద్కర్ వారికి తెలిపారు. ఆయనతోపాటు వీఆర్వో కామరాజు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు ప్రతిపక్ష పార్టీకి చెందిన పెద్దిరెడ్డి రమేష్, పచ్చిపులుసు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# టీడీపీతోనే బీసీలకు బంగారు భవిష్యత్తు



**ఎస్.రాయవరం, జూలై 27, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల్లో టీడీపీతోనే బీసీ బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందని బీసీ సాధికార రాష్ట్ర యూత్ కమిటీ కన్వీనర్ ఓనుం శ్రీనివాస్ అన్నారు. బుధవారం రాత్రి గుర్రా జుపేట గ్రామం లో జరిగిన భవి ష్యత్తు గ్యారంటీ గ్రామ పోరు బాట కార్యక్ర మంలో ఈయ న ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. వెను కబడిన కులాలైన గీత కార్మి కులకు, యా దవ కుల స్తులకు ఇతర వెనుక బడిన తరగ తుల కులాలం దరికీ టీడీపీ ప్రభ త్వం వస్తేనే అన్ని విధాలా ఆదుకుంటుం దన్నా రు. రాష్ట్ర యాత కమిటీ డైరెక్టర్ గుత్తుర్తి పాండురంగ మాట్లాడుతూ గీత కార్మికుల కోసం గీతన్న నేస్తం, పది లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రభుత్వం మద్యం దుకాణాలలో 25శాతంనీరా ప్రాజెక్ట్‌లు సాధించుకోగలు గలమని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు కురందాసు శ్రీనివాస్, గొంప సింహాచలం, మునసారాజులు అండిబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.













# రైతులకు ఎంఆర్‌పి ధరలకే ఎరువులు అమ్మాలి

**ఎస్.రాయవరం, జూలై 27, ప్రభాతవార్త**

మండలంలోని ఎరువులు పురుగుమందులు విత్తనాలను రైతులకు ఎంఆర్పీ ధరలకే విక్రయించాలని మండల వ్యవసాయాధికారి సౌజన్య సూచించారు. గురువారం మండల పరిధిలో గల ఎరువులు, పురుగు మందులు, విత్తనాల షాపులను ఆమె తనిఖీ చేశారు. డీలర్ల లైసెన్సులు, స్టాక్లు తనిఖీ చేసిన ఆమె, ఎవరైనా ఎక్కువ ధరకు విత్తనాలు ఎరువులు విక్రయించినట్లు తెలిసినచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయమై రైతులు తమ కార్యాలయానికి గాని సిబ్బందికి గాని ఫిర్యాదు చేయవచ్చని సూచించారు.







# CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I CH BHARATI, spouse of CHAMPATRUNI PRABHAKARA RAO, That my date of birth is 22-06-1970, resident of DNo: 24-60-5, MIG2b114, VinayakaNagar, Vuda Colony, Gajuwaka, Visakhapatnam have changed my name from CH BHARATI to CHAMPATRUNI BHARATHI as per affidavit dated 21/07/2023

(Ro.No. 18675)

## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

28-7Pg4 :Layout 1 1/1/02 6:04 AM Page 1



వార్త

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

-ఎడ్మండ్ బర్క్

# వణుకుతున్న జనం!


అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. అంతేకాదు రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పంతంబూని విరుచుకుపడుతున్నదేమోననిపిస్తున్నది. కనీవిని ఎరుగని రీతిలో వరుణదేవుడు ప్రతాపాన్ని చూపించడంతో తెలుగు రాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే పంటలు దెబ్బతిన్నాయి. గోదావరితోపాటు ఉపనదులు, వాగులు, వంకలు, పొంగిపొర్లడంతో వందలాది గ్రామాలు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో నిన్న,మొన్నటివరకు నీటి తడి ఎరుగక రాష్ట్రంలో బీటలు వారిన చెరువులు రాత్రికిరాత్రే నిండి పొంగిపొర్లి కాలనీలకు కాలనీలనే ముంచెత్తాయి. కోట్లాది రూపాయల విలువ చేసే రహదారులు కూడా దెబ్బతిన్నాయి. తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భూపాలపల్లి జిల్లాలో వర్షాలు ఒకేరోజు నలభై నుంచి అరవైరెండు సెంటిమీటర్లు పడినట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో అరవైరెండు సెంటిమీటర్లు వర్షపాతం నమోదుకావడంతో గ్రామానికి గ్రామమే మునిగిపోయింది.చెట్లపైన,ఎత్తు ప్రదేశాల్లో ఉండి ప్రాణాలు కాపాడుకుంటున్న ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపైన చర్యలుచేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అటు డిజిపికి, ఇటు ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. సివిల్ హెలికాప్టర్లతో మోరంచపల్లి గ్రామస్తులను రక్షించడం కష్ట సాధ్యమవుతుందని అధికారులు వివరించడంతో సికింద్రాబాద్‌లోని కంటోన్మెంట్‌కు చెందిన మిలిటరీ అధికారులతో సంప్రదించి అక్కడికి రెండు సైనిక హెలికాప్టర్లను పంపారు.గ్రామంలో కొందరు వరదలో కొట్టుకపోయినట్లు ధృవీకరించని వార్తలు వెలువడుతున్నాయి. ఇక గోదావరికి వరద ఉధృతి బాగాపెరిగింది. ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మానేరు, ప్రాణహిత నుంచి వస్తున్న వరదలతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృత రూపం దాల్చింది.నదినీటిమట్టం నలభైఎనిమిది అడుగు లకు చేరడంతో రెండో ప్రమాదహెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతవాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇక కడెం ప్రాజెక్టు పరిస్థితి ఆందోళనకరంగాఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులు కాగా ప్రస్తుతం 699.5 అడుగులకు చేరుకున్నది. ఇన్‌ఫ్లో మూడు లక్షల ఎనభైవేల క్యూ సెక్కులకుపైగా ఉంది. ఈ పరిస్థితుల్లో మొత్తంగేట్లను ఎత్తి నీటిని బయటకు వదిలేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా ఫలించలేదు. రెండు గేట్లు సాంకేతిక కారణాలతో లేపలేకపోయారు. దీంతో రెండులక్షల యాభైవేల క్యూసెక్కులకు మించి నీరు వదల్లేకపోతున్నారు. ప్రమాదపు అంచుల్లో ప్రాజెక్టు ఉండడంతో ముంపునకు గురయ్యేప్రాంతాల గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాండవాపూర్ వద్ద వంతెనపై నుంచి వరద ప్రవహించడంతో దెబ్బతినే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్త చర్యలుగా మంచిర్యాల, నిర్మల ప్రాంతాలకు రాకపోకలను నిలిపి వేశారు. వాస్తవంగా కడెం ప్రాజెక్టుకు సంబంధించి గత యేడాది జూన్ రెండోవారంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.అప్పుడు రెండు గేట్లు మొరాయించాయి.ఇన్‌ఫ్లో ఆరులక్షల ఎనభైవేల క్యూసెక్కులు దాటి, పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులకు మించి ఐదారు అడగులుపెరిగింది.అదృష్టవశాత్తు గండంతప్పింది. వెంటనే మరమ్మతులు చేసేందుకు చేసినహడావుడి అంతా ఇంతాకాదు. కానీ ఈసారికూడా రెండు గేట్లు మొరాయించడం అధికారుల సామర్థ్యానికి, శ్రద్ధకు,నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని చెప్పొచ్చు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు నదులను తలపిస్తున్నాయి.కొన్ని చోట్ల ఆరోడ్లను దాటేందుకుప్రయత్నించి వరదలో కొట్టుకుపోయిన సంఘటనల గూర్చి సమాచారం అందుతుంది. భద్రాది కొత్తగూడెం జిల్లా మొలకపల్లి మండలం పాములేరువాగు దాటేక్రమంలో సీతమ్మ అనే మహిళ కొట్టుకపోగా ఆమె కుమార్తె చెట్టు కొమ్మను పట్టుకొని ప్రాణాలను కాపాడుకుంది.అదే జిల్లాలో దుప్పితోగు వాగు దాటేందుకు ప్రయత్నిస్తూ ఒక ఆటోడ్రైవర్ ఆటోతోసహా వరదలో కొట్టుకుపోయాడు. మొత్తంమీద బుధవారం ఆకాశం చిల్లులు పడినట్లుగా ఒక్కసారిగావర్షాలు విరుచుకుపడ్డాయి. అయితే ఈ వర్షాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి.ఒక జిల్లాలో కొన్ని గ్రామాల్లో కుంభవృష్టి కురిస్తే మరికొన్ని గ్రామాల్లో చిరుజల్లులకే పరిమితమవుతున్నాయి. ఇందుకు కారణాలు ఎల్‌నినో వల్లేనని శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు వేడెక్కడం మూలంగా ఉద్భవించే ఎల్‌నినోతో ప్రపంచవ్యాప్తంగాఉష్ణోగ్రతలు, వర్షపాతాల తీరుతెన్నులు మారిపోతాయి. కొన్నిచోట్ల కుంభవృష్టి కురిస్తే మరికొన్ని ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితులు కోరలు చాస్తాయి. ఇండియాలో 2001 నుంచి 2020 మధ్యకాలంలో తొమ్మిది ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొంటే వాటిలో నాలుగేళ్ల కరవులు కాగా మిగిలినవి అతివృష్టికి కేంద్రాలయ్యాయి. మరో రెండు రోజులపాటు ఈఅతివృష్టి కొనసాగే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు చేస్తున్న హెచ్చరికలు జనాన్ని వణి కిస్తున్నాయి. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు కుంభవృష్టి సంభవిస్తే ప్రాజెక్టుల పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అవసరమైన అన్ని చర్యలకు రాజకీయాలకు అతీతంగా నేతలు నడుంకట్టాలి. ఆ బాధ్యతను పాలకులపైనే వదలిపెట్టకుండా స్థానిక ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ముందుకువచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయసహకారాలు అందించాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

తమకు సంబంధించిన విషయాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించే కళే రాజకీయాలు.



సాల్ వాలేరి

## ప్రజావాక్కు

### దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

ఎక్కడైనా, ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి కొంతకాలంపాటు ఎదురులేకుండా తమ పలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్లమనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాల కోసం రాజకీయవాదులు ఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరి వల్ల దేశానికి కలిగేనష్టం అపారమైనది.ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### సృజనాత్మకతను పెంపొందించాలి

సృజనకూ,చదువుకూ అవినాభావ సంబంధంఉంది. సృజననుపెంచేదే చదువు.కాబట్టి రెండూ ఏకకాలంలో సాగాలి. పూర్వకాలంలో గురుకుల విద్యా విధానంలో ఈ విధమైన విద్యావ్యవస్థ ఉండగా బ్రిటిష్ వారి కాలంలో వారి అవసరాలకోసం భారతీయులను గుమాస్తాలుగా తయారు చేయడానికి అనువైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం కొద్ది మార్పులతో అదే విద్యావిధానం కొనసాగుతుండడం దురదృష్టకరం. ఎల్‌కెజి నుండి ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలే లక్ష్యంగా విద్యాబోధన సాగుతోంది. ఆటపాటలకు, సృజనాత్మకతకు, నాయకత్వ లక్షణాలు వంటి సాఫ్ట్ స్కిల్స్‌కు తిలోదకాలిచ్చి ర్యాంకులు, మార్కులు తెచ్చిపెట్టే బట్టీ విద్యావిధానం అమలులో ఉన్నంతవరకు విద్యార్థులకుఎటువంటి ప్రయోజనంకలగదు.పరిశ్రమల్లో నైపుణ్యం కావాలంటున్నారు.ఐఐటి,ఎన్ఐటివంటి ఉన్నతవిద్యాసంస్థలో తప్పితే నైపుణ్యం పెంచేచదువులు కానరావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జాబ్ క్యాలెండర్‌లోనే ఉద్యోగాలు!

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలు వేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదులసంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలు లేవు. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు.మరి ఆరు లక్షల ఉద్యోగాలు ఎక్కడినుంచి వచ్చాయో ఇప్పటివరకు అర్థంకాలేదు.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూల్

### ఆలులేదు చూలు లేదు..

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ గెలిస్తే, కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఇందులో ఏ అనుమానం లేదు. ఒకవేళబిజెపి గెలిస్తేఅధిష్టానంఅందరికి ఆయోగ్యమైనవారిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపికచేస్తుంది. అందుకు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఎదురు చెప్పరు. అయితే ఓ.కె అంటారు. ఈ రెండు పార్టీల్లో ఏదో ఒకటి గెలిస్తే ఏ గొడవా ఉండదు. అదే కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని నాక్కావాలంటే నాకావాలని పదిమంది పరిగెత్తుకు వస్తారు. వారిలో ఒకరిని ఎంపిక చేయడానికి అధిష్టానానికి ఎంతకాలం పడుతుందో తెలియదు.ఎంపిక చేసిన అభ్యర్థి కొందరికి నచ్చదు. దాంతో అసమ్మతి, అసంతృప్తి విమర్శలు షరా మామూలుగా మొదలవుతాయి. ఈ గొడవలతో పాలన గాడి తప్పుతుంది. రాజకీయసంక్షోభం తలెత్తుతుంది. యేడాది తిరిగేసరికి ముఖ్యమంత్రి మార్పు జరుగుతుంది. కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే ఇంత కథ ఉంటుంది. అయినా ఇప్పుడే ఎందుకు ఈ చర్చ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వర్షాలు.. జాగ్రత్తలు

కాలానుగుణంగా దేశవ్యాప్తంగా వర్షాలు ఆరంభమయ్యాయి. వర్షాకాలం ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో అదే రీతిలో ఇబ్బందులూ చూస్తాం.ఏ పని ప్రారంభించాలన్నా అవాంతరాలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రోజూ విద్యుత్ అంతరాయాలుఏర్పడతాయి.ఇక ముఖ్యంగా చెప్పాలంటే విద్యుత్‌స్తంభాలతో ప్రమాదాలు జరుగుతాయి. ఏదో చోట విద్యుద్ఘాతాలు సంభవిస్తుంటాయి.వాన నీటిలో నడుస్తూ వెళ్తున్నప్పుడు కరెంటు స్తంభాలు అనుకోకుండా తాకినప్పుడు, విద్యుత్ తీగల కింద నిల్చున్నప్పుడు తెగిపడి ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.ఇందులో జనం నిర్లక్ష్యం,అశ్రద్ధ, చిన్నపిల్లల ఆటలు, తప్పిదాలు, ఇతర కారణాలతో అవి ప్రాణాలు బలి తీసుకునే యమపాశాలవుతున్నాయి. ఈ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడోవంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధన సంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రకృతి సహజత్వాన్ని కాపాడలేమా?

ఎన్ని విపత్తులు సంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్య వసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమాన వాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి.



సుంకవల్లి సత్తిరాజు

శాస్త్రవేత్తలు ఇతర గ్రహాలపై ఎన్ని పరిశోధనలుచేసినా, ఆయా గ్రహాలపై జీవముందో లేదో భవిష్యత్తులో మానవాళి ఆవాసానికి ఇతర గ్రహాలు అనుకూలమో కాదో ఇంతవరకు సరైన నిర్ధారణకు రాలేకపోయారు.మానవ మనుగడకు ఆధారమైన భూగ్రహాన్ని కాదని,గాలి, నీరు లేని గ్రహాలపై పరిశోధనలకు ఇప్పటికే ప్రపంచ దేశాలు ముఖ్యంగా అగ్రరాజ్యాలు ఎన్నో బిలియన్ల డాలర్లను ఖర్చుచేయడం జరిగింది. మానవ నివాసయోగ్యమైన భూమిని వదలిపెట్టి, జీవరాశుల ఉనికికి ప్రతికూలమైన ఇతర గ్రహాలపై, నిజమో కల్పితమో తెలియని గ్రహాంతర వాసుల గమనంపైన దృష్టి సారించడం హాస్యాస్పదమే కాగలదు. ఇంకా ఈ భూ ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆకలి, దరిద్రం, అనారోగ్యం వంటి సమస్యలతో అలమటిస్తున్నాయి. ఒకవైపు భూమి కలుషితాలతో నిండిపోతున్నది.భూవాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. గాలిలో నాణ్యత తగ్గిపోతున్నది. ప్రకృతిలో అనేక అవాంఛనీయ పరిణామాలు సంభవిస్తున్నాయి. పర్యావరణం ఛిద్రమైపోతున్నది. మానవ ప్రేరిత తప్పిదాలతో భూగోళం భగభగమండుతున్నది. ఇలాంటి భయంకరమైన పరిస్థితులను చక్కదిద్దకుండా, అంతరిక్షంలో నివాసాలు ఏర్పటు చేసుకోవాలని ఆరాటపడడం, ఊహల్లో తేలియాడడం నేల విడిచి సాము చేయడమే. త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడటమే కాగలదు. భూగోళం మానవాళికే కాకుండా సకల జీవరాశులకు ఒక వరం. చుట్టూ కొండలు, కోనలు, సెలయేళ్లు, నదీ నదాలు, సముద్రాలు, అడవులు, గాలి, నీరు వీటిమధ్య వేలాది జీవరాశులు తమ మనుగడ సాగిస్తున్నాయి. ఈ భూమిపై అనేక వనరులున్నాయి. జీవించడానికి తగిన పరిస్థితులున్నాయి. ఈ భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన ఒక అద్భుతమైన ఏర్పాటు ఉంది. ఇది ప్రకృతిలో ఒక భాగం. మనం నివసిస్తున్న భూగోళం ఇతర గ్రహరాశుల కంటే విభిన్నమైనది. విశిష్టమైనది. ఇతర గ్రహాల్లో లేని వాతావరణ అనుకూలతలు భూమిపై ఉన్నాయి. జీవరాశుల మనుగడకు భూమి ఆధారం. కోటాను కోట్ల జీవులతో, అనేక భౌతిక, రసాయనిక పదార్థాలతో నిండు కుండలా అగుపించే ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యం. అలాకాకుండా ప్రకృతిని విధ్వంసం చేసి, ఏదో సాధించాలని తపనపడితే అది ప్రళయానికి మూలకారణమవుతుంది. ఈ సువిశాలమైన ధరిత్రిపై కేవలం 0.01 శాతం మాత్రమే మానవ సమూహముంది. ఇంత స్వల్పస్థాయిలో ఉన్న మనం ప్రకృతిలో 90 శాతంపైగా ఇమిడి ఉన్న ఇతర జీవరాశులను, సహజ వనరులను వాటి మనుగడకు అవసరమైన పరిస్థితులను నాశనం చేస్తూ భూగోళంపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. ప్రకృతిలో జీవవైవిధ్యం నాశనం చేయడం వలన అడవులను, నరికివేయడంవలన, మానవ అవసరాల కోసం ప్రకృతిలోని సహజ సిద్ధమైన రక్షణను విచ్ఛిన్నం చేయడం వలన భూతలం వేడెక్కి అనేక జీవరాశులు నశించిపోతున్నాయి. చెరువులను విధ్వంసం చేయడం, ఆకాశాన్నంటే భవనాలను నిర్మించడం వలన వివిధ రకాల కాంక్రీటు నిర్మాణాల వలన చినుకుపడితే చాలు నీరుపోయే మార్గం లేక మహానగరాలు మునిగిపోతున్నాయి. చెట్లను నరికేయడం, చెరువులను ధ్వంసం చేయడం, అవసరం లేకపోయినా ఆర్భాటం కోసం ఆకాశ హర్మ్యాలను నిర్మించడం, భూమిని క్రమక్షయానికి గురిచేయడం వంటి విధ్వంస చర్యలను నిలువరించకపోతే రాగల విపత్కర పరిణామాలు వర్ణనాతీతంగా ఉంటాయి. మానవ ఆధిక్యత, ఆధిపత్యం బయోడైవర్సిటీని నాశనం చేస్తున్నది. ప్రకృతి ప్రసాదించిన వనరులను విచ్చలవిడిగా వినియోగించడం, మానవ ఆవాసాలకు పచ్చని పుడమిని విధ్వంసం చేయడం అజ్ఞానం. ప్రకృతి ఒక అక్షయపాత్ర లాంటిది. బంగారు బాతు లాంటిది. ఎన్నో సహజ సంపదలను స్వార్థబుద్ధితో ఒకేసారి కబళించాలని యోచన చేయడం వినాశనానికి హేతువు. ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే మనతోపాటు అన్ని జీవరాశులు మనుగడ సాగించాలి. ఈ ప్రకృతిలో ప్రతీ





జీవరాశికి ఒక ప్రత్యేకత ఉంది. అయితే మానవ విధ్వంస కార్యకలాపాల వలన, కాలుష్య కారకాల వలన అనేక జీవరాశులు అంతర్థానమైపోయాయి. మరికొద్ది సంవత్సరాల్లో మిగిలిన జీవజాలం కూడా ఈ భూమిపై మనుగడ సాగించే పరిస్థితులుండవు. మనం నివసించే భూమి పర్యావరణ, వాతావరణ మార్పుల ఫలితంగా మానవ నివాసానికి ప్రతికూలంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిపై, పర్యావరణంపై, భూగ్రహ పరిరక్షణపై అవగాహన పెంపొందించి రాబోవు విపత్తును నిలువరించాలనే ఉద్దేశ్యంతో పలు అంతర్జాతీయ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం ప్రతి యేటా జులై 28వ తేదీన ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటున్నాం. జీవ వైవిధ్యానికి, అటవీ సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా పలు సంస్థలు పనిచేస్తున్నాయి. ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ వంటి సంస్థలు ప్రకృతి పరిరక్షణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి సంకల్పించడం హర్షదాయకం. దీనితోపాటు అన్నిదేశాల ప్రభుత్వాలు ప్రకృతి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందమైన ప్రకృతిలో మమేకమైన మనం ప్రకృతి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ పర్యావరణాన్ని కలుషితం చేయడం పచ్చదనాన్ని నిర్వీర్యంచేస్తూ, హానికారక రసాయనాల మధ్య అత్యంత సౌకర్యవంతంగా జీవిస్తున్నామనే భ్రమలో ఉన్నాం. కోట్ల సంఖ్యలో రోడ్లపై తిరిగే వాహనాలు బిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను వెదజల్లుతున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం మానవ జీవితాలకు మరణశాసనం లిఖిస్తున్నాయి. శాస్త్ర విజ్ఞానం వలన రూపొందించబడ్డ అనేక యంత్రాలు, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, వ్యవసాయంలో, పరిశ్రమల్లో వినియోగించే రసాయనాలు అత్యంత హానికరమైన కాలుష్యాన్ని వెదజల్లుతూ, వాతావరణాన్ని కలుషితం చేస్తూ, పర్యావరణానికి, ప్రకృతికి చేటు తెస్తున్నాయి. ఆరోగ్యవంతమైన ప్రకృతిలో అనారోగ్యవంతమైన కాలుష్యాన్ని నింపి స్వీయ వినాశనాన్ని కొనితెచ్చుకుంటున్నమానవ ఆలోచనల్లో మార్పురావాలి. ప్రస్తుతం ఎనిమిది బిలియన్ల జనాభాకు సరిపడా వనరులను ప్రకృతి నుండి వినియోగించడం వలన వనరుల కొరత ఏర్పడుతుంది. మానవ విజ్ఞానమే ఇందుకు తగిన పరిష్కారం అన్వేషించాలి. ప్రకృతికి హానికలిగించని రీతిలో సైన్స్ పరిశోధనలు సాగాలి. అనవసరమైన,కృత్రిమమైన జీవన పద్ధతులకు స్వస్తి చెప్పాలి. ప్రకృతికి హాని కలిగించని సహజ సిద్ధమైన జీవన శైలిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలి.ప్లాస్టిక్ వినియోగాన్ని రూపుమాపి, సముద్ర జీవులను రక్షించడంద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. అలాగే మానవాళికి శాపంలా మారిన కాలుష్య భూతాన్ని నిలువరించాలి. మానవ చర్యల వలనే అధిక శాతం కాలుష్యం ఏర్పడుతున్నది. మనం వినియోగించే శిలాజ ఇంధనాల వలన విపరీతమైన కాలుష్యం ఏర్పడుతున్నది.ప్రకృతిలో సహజంగా లభించే గాలి,సూర్యకాంతిని వినియోగించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. పునరుత్పాదక శక్తివనరులు ఎప్పటికీ తరగవు. పునరుత్పాదక శక్తివనరులను వినియోగించి అతి తక్కువఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు. పచ్చని ప్రకృతి జీవకోటి మనుగడను, జీవజాతికి నెలవైన ధరిత్రిని పదికాలాలపాటు పదిలంగా కాపాడగలదు. కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న మానవాళిని కాపాడాలంటే విరివిగా మొక్కలను పెంచాలి. అడవులను సంరక్షించాలి.ప్రపంచంలో సుమారు పదిబిలియన్ల ఎకరాల అటవీప్రాంతం ఉంది. భారతదేశ భూభాగంలో సుమారు 25శాతం అటవీ విస్తీర్ణం కలదు. ప్రతిసంవత్సరం ప్రపంచంలో పది మిలియన్ల హెక్టార్లలో అడవులను నరికివేయడం వాటిస్థానంలో సగం అడవులను పెంచడం జరుగుతున్నది. అంటే యేటా సగం అడవులను విధ్వంసం చేస్తున్నాం.ఇలాంటి ప్రకృతి విధ్వంస కార్యకలాపాలను అరికట్టాలి. మనం సైన్స్‌అందించిన ఫలితాలను ఆస్వాదిస్తూ, ప్రకృతిలో నిక్షిప్తమైన జ్ఞానాన్ని తృణీకరిస్తున్నాం. దాని ఫలితమే కృత్రిమ జీవన విధానం. స్వార్థం, సమూహం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసంవినియోగపడితే అలాంటి స్వార్థంఇతర మానవ జాతికిఉపద్రవంగా మారడంఖాయం.ఎన్ని విపత్తులుసంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్యవసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమానవాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి. ●

# కాలేయ వ్యాధి పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

కాలేయం మెదడు తరువాత శరీరంలో రెండో అతి పెద్ద, రెండో అత్యంత క్లిష్టమైన అవయవం. కాలేయం జీవక్రియలను, జీర్ణవ్యవస్థను నియంత్రించడంలో, శరీరంలోని వ్యర్థపదార్థాలను తొలగించుటలో ఎంతగానో సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియ, గ్రహించిన పోషకాల నిల్వ, విసర్జనకు సంబంధించిన కీలకమైన విధులను నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం ప్రతి యేటా జులై 28న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.వైరల్ హెపటైటిస్ గురించి అవగాహన పెంచడం, హెపటైటిస్ నిర్మూలించేలా ప్రపంచ నలుమూలల ఉన్న ప్రజలను ప్రోత్సహించడం, అలాగే హెపటైటిస్‌తో బాధపడుతున్న లక్షలాది మందిని గుర్తించే లక్ష్యంతో ఈ రోజును ఏర్పాటు చేశారు. హెపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యూల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజు జులై 28 నాడు జరుపబడుతుంది. ప్రతి సంవత్సరం 100కిపైగా దేశాలలో ప్రదర్శనలు,ప్రచారాలు, కచేరీలు, టాక్‌షోలు, ఫ్లాష్‌మాబ్స్, టీకా డ్రైవ్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. 2004 అక్టోబరు 1న యూరోపియన్, మిడిల్ ఈస్టర్న్ పేషెంట్ గ్రూప్స్,బేబీ మురియెల్ సమన్వయంతో అంతర్జాతీయ హెపటైటిస్ సి అవగాహన దినోత్సవం జరిగింది. వేర్వేరు సమూహాలు వేర్వేరు తేదీలలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఈ కారణంగా 2008లో వివిధ ప్రాంతాలలోని రోగులసమూహాల సహకారంతో ప్రపంచ హెపటైటిస్ అలయన్స్‌సంస్థ మే 19ను మొదటి ప్రపంచ కాలేయవ్యాధి దినోత్సవంగా ప్రకటించింది.కాలేయవ్యాధి దినోత్సవం నిర్వహించాలన్న ఆలోచన కటక్‌లో వచ్చింది. హెపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్‌బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యూల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజైన జులై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కటక్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.పి.సింగ్ ప్రతిపాదించాడు. 2010 మే నెలలో జరిగిన 63వ ప్రపంచ ఆరోగ్య సభలో ఈ ప్రతిపాదన ఆమోదించబడి, జులై 28న ప్రపంచకాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించబడింది.కాలేయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజలపై ప్రభావి తం చూపిస్తుంది. ఈ వ్యాధితీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధికిగురై ప్రతి సంవత్సరం 1.34 మిలియన్ల మంది చనిపోతున్నారు. బాధితుల్లో 12.22శాతం మంది 30 ఏళ్ల లోపు వారుంటే 40 యేళ్లలోపు వారు 25.8శాతం, 50 ఏళ్లలోపు వారు 28.10 శాతం, 60యేళ్లలోపువారు 21.74 శాతం ఉండడంగమనార్హం. సాధారణంగా మద్యం, మాంసం, ఆయిల్‌ఫుడ్ అతిగా తీసుకునేవారే ఎక్కువగా కాలేయ జబ్బుల బారిన పడుతుంటారు. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే కనీస బరువుతో ఉన్నవారు, ఎలాంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రస్తుతం ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. ఇలా ప్రతి పది మందిలో ఐదారుగురు ఈసమస్యతో బాధపడుతుండడం ఆందోళన కలిగించే అంశం. కాలేయ మార్పిడి తప్పనిసరైన పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన వారికి తమ కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చినా,వయసు, బ్లడ్ గ్రూప్ మ్యాచింగ్ కావడం లేదు.ఒకవేళ మ్యాచ్ అయినాప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లైవ్ డోనర్ సర్జరీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించినస్థాయిలో చికిత్సలు జరగడం లేదు. నిల్వఉంచిన ఆహారపదార్థాలలో ఎక్కువ శాతం కృత్రిమ కొవ్వులు, కృత్రిమ చక్కెరలుంటాయి. ఇవి ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపించగలవు. ఊబకాయం,అస్తవ్యస్త జీవక్రియలు, జీర్ణాశయ పనితీరు మందగింపు,మూత్రాశయ సంబంధిత సమస్యలు,రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హెచ్చుమీరడం, రక్తపోటు,హృదయ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికికారణం అవుతుంటాయి.ఉప్పు అధికంగా తీసుకోవడం కాలేయ కణాలకు కూడా అసౌకర్యాన్నికలిగించి ఫైబ్రోసిస్‌కుదారితీస్తుంది. ముఖ్యంగా డీప్‌ఫ్రైచేసిన నిల్వఉంచి ఆహార పదార్థాల కారణంగా శరీరంలో అధికకొవ్వులు పేర్కొనిపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. నోటిద్వారా తీసుకున్న ఏఆహారమైనా అది ఖచ్చితంగా కాలేయానికి ఏదోఒక రూపంలో చేరుతుంది.కావున తీసుకునే ఆహార ప్రణాళికలో భాగంగా తృణధాన్యాలు,ప్రోటీన్లు,పాల పదార్థాలు, పండ్లు,కూరగాయలు,ఆరోగ్యకర కొవ్వుపదార్థాలు తీసుకోవడంతో కాలేయం ఆరోగ్యంగాఉండేలా జాగ్రత్త తీసుకోవచ్చు. ●

# పేదరిక నిర్మూలనకు ఎన్నో సవాళ్లు

డి.జె మోహనరావు

ప్రాచీన కాలంలో ప్రజల పేదరికాన్ని గణించడంలో కేవలం కూడు, గూడు, గుడ్డ అంటే పొట్ట నింపుకోవడానికి తిండి, తలదాచుకోవడానికి ఇల్లు, ఒళ్లు కప్పుకోడానికి బట్ట, ఈ మూడు కారకాలు మాత్రమే ప్రధాన భూమిక పోషించాయి. కాలక్రమేణా మనిషి అవసరాలు పెరగడం వలన ఆధునిక సమాజంలో పేదరికాన్ని అంచనా వేయడంలో మరికొన్ని పరిశీలనలను చేర్చవలసి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల పేదరికాన్ని లెక్కించడంలో 2010 సంవత్సరం నుండి యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యు.యన్.డి.సి), ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ సంస్థలు సంయుక్తంగా బహుమితీయ పేదరిక సూచిక (గ్లోబల్‌మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ -యం.పి.ఐ) నివేదికలను ప్రతీ సంవత్సరం విడుదల చేస్తున్నాయి. 2023 సంవత్సరానికి గాను జులై 11వ తేదీన నివేదికను విడుదల చేశాయి. ఈ నివేదిక ప్రధానంగా ఒక కుటుంబ ఆరోగ్య, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఈ మూడింటిలో మరికొన్ని సూచికలు ఉన్నాయి. అవి ఆరోగ్య కొలమానంలో పిల్లల మరణాలు, పోషణ అనే రెండు సూచికలు, విద్యా కొలమానంలో పాఠశాల విద్యాసంవత్సరాలు, పాఠశాల హాజరు అనే రెండు సూచికలు, జీవన ప్రమాణ కొలమానంలో వంటచెరకు,పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్,గృహం, ఆస్తులు అనే ఆరు సూచికలు కలవు. మొత్తం 10సూచికలను ఆధారంగా చేసుకొని కుటుంబ పేదరికాన్ని లెక్కిస్తారు. ఈ పది సూచికాలలో మూడింట ఒక వంతు లేదా అంతకంటే ఎక్కువ కోల్పోయినట్లయితే వారు బహుమితీయంగా పేదవారిగా ఒక సగం లేదా అంతకంటే ఎక్కువ సూచికలను కోల్పోయిన వారు తీవ్ర బహుమీతియ పేదరికంలో జీవిస్తున్నారని లెక్కిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల పేదరిక స్థితిగతులను గణించి నివేదికను విడుదల చేశారు.మొత్తం 6.1 బిలియన్ ప్రజల్లో 1.1 బిలియన్ల (18శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8 శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9 శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు,అరబ్ దేశాల్లో 53 మిలియన్లు, లాటిన్ అమెరికా, కరేబియాన్ దేశాలలో 33 మిలియన్లు,




యూరప్ మధ్య ఆసియా దేశాలలో రెండు మిలియన్ల మంది పేద ప్రజలు ఉన్నారు. ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్పఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566మిలియన్లు మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే! 84 శాతం మది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు ఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉంది. భారతదేశంతోసహా 25దేశాలు 15 సంవత్సరాలలో తమ గ్లోబల్ యం.పి.ఐ విలువలను విజయవంతంగా సగానికి తగ్గించాయి. ఈ దేశాల్లో కంబోడియా, చైనా, కాంగో, హోండురాస్, ఇండియా, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం ఉన్నాయి. అయితే కొవిడ్-19 మహమ్మారి కాలంలో సమగ్ర డేటాలేకపోవడం తక్షణ అవకాశాలను అంచనావేయడంలో సవాళ్లను కలిగిస్తుంది. 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-2006లో 44.3శాతం నుండి 2019-2021 లో 11.8శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5 శాతం నుండి 1.5శాతానికి తగ్గాయి. తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు వెనుకబడిన వారిశాతం ఈకాలంలో 16.4 నుండి 2.7కి,విద్యుత్ (29 శాతం నుండి 2.1 శాతానికి), గృహ నిర్మాణ 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు,సామాజిక ఆర్థిక సమూహాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతోసహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర సామాజిక అభివృద్ధి పథకాలు అయిన మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, గ్రామీణ కౌసల్య యోజన, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన,ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన, మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలనా పథకాలు అమలు చేయడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. ఈ సంవత్సరంలోనే మనదేశ జనాభా చైనాను అధిగమించింది. పేదరికం పెరగకుండా ఉండాలంటే మన ముందు ఎన్నోసవాళ్లు ఉన్నాయి. 2030నాటికి ప్రతిచోటా పేదరికాన్ని అన్నిరకాలుగా అంతంచేయాలని నివేదికలో తెలిపారు. ●

# మావోయిస్టుల వారోత్సవాలు సందర్భంగా పాడేరు ఆర్టీసి డిపో బస్సు రూట్ సర్వీసులు మార్పు

పాడేరు,జూలై 27,ప్రభాతవార్త

ఈనెల 28వ తేదీ నుంచి ఆగస్టు 3వ తేదీ వరకూ మావోయిస్టులవారోత్సవాలు సందర్భంగా పోలీస్ శాఖ ఆదేశాలు మేరకు పాడేరు ఆర్టీసి డిపోకు చెందిన కొన్ని రూట్ బస్సు సర్వీసులను మార్పు చేసామని పాడేరు డిపో మేనేజర్ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పాడేరు డిపోకు సంబందించిన అన్ని బస్సు సర్వీలు యధావిధగా తిరగనున్నాయని అయితే కొన్ని రూట్ సర్వీసులను మార్పు చేయడం జరిగిందన్నారు.పాడేరు-డొంకరాయి రూట్‌కు ఇక బస్సు సర్వీసును,మంప 2 బస్సులు,మూలకొత్తూరు 1 బస్సు,మద్దిగరువు ఒక బస్సు,గోమంగి రూట్‌కు ఒక బస్సు,కుమడ రూట్‌కు ఒక బస్సు,గెమ్మెలి కి ఒక బస్సు,వేంగడ రూట్‌కు ఒక బస్సు,రంపచోడవరం ఒక బస్సు,పెదగుడ రూట్‌కు ఒక బస్సు సర్వీసులను నడపనున్నామని డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు.జోలాపుట్టు బస్సును ముంచంగిపుట్టులో నైట్‌హాల్ట్ చేయడం జరుగుతుందన్నారు.మంప బస్సు కొయ్యూరులో నైట్ హాల్ట్ చేయనుందని అలాగే రంపచోడవరం కెడిపేట పోలీస్ వారిని అడిగి రూట్ సర్వీసుకు వెళ్లాలని డిఎం తెలిపారు.పై రూట్ సర్వీసు బస్సులన్నీ మావోయిస్టుల వారోత్సవాలు సందర్భంగా ముందస్తు జాగ్రత్తలో భాగంగా పోలీస్ శాఖ అదేశాలు మేరకు మార్పులు చేయడం జరిగిందని బస్సు రూట్ల మార్పును ప్రయాణికులు గమనించి యాజమాన్యానికి సహకరించాలని డిపో మేనేజర్ శ్రీనివాస్ కోరారు.




## ఆశ్రమ పాఠశాలల్లో నిబంధనల ప్రకారం మెనూ అమలు చేయాలి

**ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె**

చింతూరు జూలై26 ప్రభాతవార్త



ఆశ్రమ పాఠశాలల్లో నిభంధనల ప్రకారం మెను అమలుచేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం ఆయన చింతూరు మండలం నరసింహాపురం ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖి చేశారు.మెను ప్రకారం అన్ని ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు పౌష్టికాహారం అందెలా చర్యలు ఉండాలని,రెండు పూటల వేడి నీటిని విద్యార్థులకు అందించాలని,దోమలు కుట్టకుండా పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడాలని,విద్యార్థులకు ఉపాధ్యాయులు బోదించేది అర్థం అవుతుందో లేదో తెలుసుకోవాలని,విద్యార్ధిని,విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని ఆయన సూచించారు.










## కరువు కాటకాలకు శాశ్వత చిరునామా మీరే బాబూ

**-వర్షాలతో రాష్ట్రమంతటా వ్యవసాయ పనులు ముమ్మరం**



విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

వర్షాలతో రాష్ట్ర మంతటా వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతుంటే 26శాతం లోటు వర్షపాతం కరువు ప్రణాళిక ఏదంటూ మాజీ సీఎం చంద్రబాబునాయుడు ప్రశ్నిస్తున్నారు. జగన్ సీఎం అయిన తర్వాత వర్షాభావం అనేది రాష్ట్రం దరిదాపులకు రాకుండా పారిపోయింది. కరువు కాటకాలకు శాశ్వత చిరునామా మీరే బాబు అని విజయసాయిరెడ్డి టిట్వర్ వేదిక గా స్పందించారు. ఎలక్షన్లు దగ్గర పడుతుండటంతో తన నటనా కౌశల్యాన్ని బయటపెడుతున్నారు. చంద్ర బాబు అని అర్ధరాత్రిదాటే వరకు రివ్యూలు, ప్రెజెంటేషన్స్ అంటూ సొంత మీడియాలో ఒకటే ఊదర కోడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతుల ఉసురు తీసిన ఆయన...ఇప్పుడు రాయలసీమ సాగునీటి కోసం మాట్లాడతున్నారు అని తెలిపారు.








## 26న తెరవబడుతున్న యాధార్త్ హాస్పటల్ ట్రామా కేర్ సర్వీసెస్ పబ్లిక్ ఆఫర్

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

యాధార్త్ హాస్పటల్ ట్రామా కేర్ సర్వీసెస్ లిమిటెడ్ జూలై 26, 2023 బుధవారం నాడు ఒక్కొక్కటి రూ. 10ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌లను (ఈక్విటీ షేర్‌లు) ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ గా తెరవాలని ప్రతిపాదించి ఈ ఆఫర్ లో రూ. 4,900మిలియన్ల వరకు ఈక్విటీ షేర్‌ల తాజా ఇష్యూ షేర్ హోల్డర్‌లకు చెందిన 6,551,690 ఈక్విటీ షేర్‌ల వరకు ఆఫర్ ఫర్ సేల్‌గా ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ మంగళవారం జూలై 25, ఈ ఆఫర్ జూలై 26 బుధవారం తెరవబడుతుంది. 28తో ముగుస్తుంది. ఆఫర్ ప్రెస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 285 నుంచి 300 వరకు నిర్ణయించడింది. కనిష్టంగా 50 ఈక్విటీ షేర్లు ఆ తర్వాత 50 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు అమ్మకానికి సంబందించిన అఫర్ లో విమల త్యాగి, ప్రేమ్ నారాయణ్ త్యాగి 2,021, 200 వరకు ఈక్విటీ సేర్లు నీనా త్యాగి ఈక్విటీ షేర్లు ఉన్నాయి. ఇంటెన్సివ్ ఫిస్కల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆంబిట్ ప్రైవేట్ లిమిటెడ్ ఐఐ ఎఫ్ఎల్ సెక్యూరిటీస్ లిమిటెడ్ ఈ ఆఫర్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నాయి.



# వ్యవసాయాన్ని సంక్షోభంలో ముంచిన జగన్‌రెడ్డి : బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, జూలై 27, ప్రభాతవార్త

జగన్‌రెడ్డి నాలుగేళ్ళలో పాలనలో కూడిపోయారని అన్నదాతలో తీవ్ర సంక్షోభంలో కూరికపోయారని పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని రైతు భరోసా పంట నష్టపరిహారం జీరో వడ్డి రుణాలు ధాన్యం కొనుగోలు రైతులకు యంత్ర పరికరాల పంపిణీలో పూర్తిగా వైసీపీ ప్రభుత్వం విఫలమైందని అన్నదాతలు ఆక్రందం చెందారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు విరుచుకుపడ్డారు అనకాపల్లి జిల్లాలో రైతాంగం రైతు భరోసా పూర్తిగా దగాపడ్డారని జిల్లాలో సుమారు 4వేల మంది కౌలు రైతులు ఉండగా 5వేల మందికి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం ఉందని పేరు గొప్ప ఊరు దిబ్బగా అయిందని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఏ ఒక్కటి కూడా గుర్తింపు కార్డులు ఇవ్వలేని పరిస్థితుల ఈ ప్రభుత్వం ఉందని పేరు గొప్ప ఊరు దిబ్బగా అయిందని ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఏఒక్కటి కూడా పూర్తిగా నెరవేరులేదని రైతు భరోసా కేంద్రాలలో ఆర్భాటం తప్ప భరోసా కేంద్రాలలో ఆర్భాటం తప్ప రైతులకు ఒరిగింది. ఏమి లేదని వ్యవసాయం గిట్టుబాటు కాక వ్యవసాయం గిట్టుబాటుగాక క్రాప్ హాలిడేస్ ప్రకటిస్తున్న వైనం ఒక జగన్ రెడ్డి ప్రభుత్వంలో నే చూస్తున్నామని అన్ని వర్గాలతో పాటు రైతులను కూడా అన్యాయం చేయడం తగదని నాగజగదీష్ అన్నారు. తెలుగు రాష్ట్ర ఉపాధ్యక్షులు గునూరు మల్లు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రం అప్పులతో కాలం గడపడం వల్ల కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయాజనాల కోసం ప్రవేశపెట్టిన పథకాలకు రాష్ట్రావాట ఇవ్వకపోవడం వల్ల ఎస్సీ ఎస్టీ బీసీ రైతాంగం కౌలే రైతు తీవ్రంగా నష్టపోయారని సుమారు 36వేల మంది రైతుల ప్రయోజనాలను దెబ్బతీశారని కేంద్ర పథకాలు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, జాతీయ ఆహార భద్రత మిషన్ జాతీయ నూనె గింజలు ఆయిల్ ఫామ్ మిషన్ వ్యవసాయ విస్తరణ సాంకేతిక జాతీయ మిషన్ ప్రధానమంత్రి కృషి సించాయి యోజన పరం పరాగ్‌త్ కృషి యోజన, పరం పరాగ్ పరంపరాగత్ కృషి వికాస్ యోజన వ్యవసాయ జాతీయ మిషన్ లాంటి పథకాలకు 50నుంచి 60శాతం గ్రాంటును ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నుంచి మ్యాచింగ్ గ్రాండ్ ఇవ్వకపోవడం వల్ల రైతుల మీ పథకాలను వినియోగించుకోలేకపోవడం వల్ల తీవ్రంగా అన్యాయమైపోయారని జిల్లాలో కౌలు రైతులు కూడా సుమారు 36వేల రైతులు కేంద్ర పథకాలు నోచుకోలేకపోతున్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. టీడీపీ ప్రభుత్వం హయాంలో రైతు ప్రయోజనాల కోసం లక్ష నుంచి మూడు లక్షల వరకు పావలా వడ్డీ రణాలకు రద్దు రుణాలను రద్దు చేశారని చంద్రన్న పాలనలో మూడు లక్షల రుణానికి 6వేలు చెల్లిస్తే జగన్‌రెడ్డి పాలనలో 12వందలు చెల్లించవలసి వస్తుందని వైసీపీ ప్రభుత్వంలో బ్యాంకుకు ముందుగా వడ్డీ చెల్లించే రైతుకే లక్ష వరకు సున్నా వడ్డీ అమలు చేస్తున్నారని తక్కిన రైతులకు అన్యాయ జరుగుతుందన్నారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వహణ కార్యదర్శి దాడి ముసలినాయుడు ఆవేదన వ్యక్తపరిచారు జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మల్లవరహా నరసింహారావు మాట్లాడుతూ తెలుగుదేశం హాయంలో వారంరోజుల్లోనే ధాన్యం బకాయిలు చెల్లింపులు చేయగా జగన్ పాలనలో నెలలు గడుస్తున్న బకాయిలు చెల్లిండం లేదని ధాన్యం సేకరణ కూడా ఎత్తివేశారని తరుగు తేమ పేరుతో టన్నుకు మూడు వేల కోత కోస్తున్నారని అదే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కార్మికులకు చెరువులకు పంట కాలవలకు కొండల మీద టన్సింగ్ వంటి పనులు చేస్తున్నారని అలాకాకుండా రైతులకు ఉపయోగపడే విధంగా వారిని ఉపయోగించడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తద్వారా జిల్లాకు రాష్ట్రానికి సంపద సృష్టించిన వాళ్ళు అవుతారని దీన్ని పరిశీలించవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని నరసింగరావు కోరారు. ఈకార్యక్రమంలో చోడవరం ఎక్స్ ఎంపీపీ గనూరు పెద్దబాబు తదితరులు పాల్గొన్నారు.















# 14వ విడత పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి విడుదల



పాయకరావుపేట, జూలై 27 ప్రభాతవార్త

రైతుసంక్షేమమే ధ్యేయంగా అలాగే పెట్టుబడి సహాయంగా 14వవిడత పిఎం కిసాన్‌సమ్మాన్ నిదిని భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం విడుదల చేసారు. రాజస్థాన్‌లోజరిగే ఈ కార్యక్రమాన్ని బిసిటి కృషివిజ్ఞా నకేంద్రం ఆధ్వర్యంలో అలాగే తాండవారైతు ఉత్పత్తిదారుల సంస్థ సహకారంతో పేటమండలం పడాలవానిలక్ష్మీపురం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద రైతులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యక్షప్రసారం ఏర్పాటుచేసారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిదులుగా జిలా గ్రంధాలయసంస్థమాజీ చైర్మన్ తోటనగేష్, జిల్లావ్యవసాయసలహామండలి చైర్మన్ చిక్కాలరామారావు పాల్గొని మాట్లాడారు. కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వంసంవత్స రానికి ఇస్తున్న రూ13వేల500లు రైతుల ఖాతాల్లోనికి నేరుగా జమఅవుతున్నట్లుతెలిపారు. ఇంకా కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ద్వారా యూరియా టిఏసివంటి ఎరువులకు రాయితీతోపాటు వ్యవసాయ యాంత్రీకరణ ఎస్‌పిఓలద్వారా విత్తనాలు ఎరువుల కొనుగోలు వాటికిఇచ్చే రాయితీలను రైతులకు వివరించారు. ప్రభుత్వపథకాలు మాత్రమే కాకుండా సాంకేతిక వివరాలను వివరిస్తూ ఆర్ధికంగా దిగుబడి పరంగా అభివృద్ధిసాధించేలా సహాయపడాలని శాస్త్రవేత్తలను కోరారు. దేశప్రధానమంత్రి 1.25లక్షలకిసాన్ సమృద్ధి కేంద్రాలనుజాతికి అంకితం చేసినట్లు బిసిటి కృషివిజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజకుర్రా తెలిపారు. యూరియాగోల్డుసల్ఫర్‌కోటెడ్ యూరియా ప్రారంభంచేయడం ద్వారా ఎరువుల వినియోగసామర్ధ్యం పెంచవచ్చునని అన్నారు. పిఎంకిసాన్14వ విడతలో భాగంగా 8.5కోట్ల మంది రైతులఖాతాలకు 217.500కోట్లకంటఎక్కువ మొత్తాన్ని ఇప్పటికే బదిలీచేయడం జరిగిందన్నారు. వృయవసాయఅధికారులు ఉమాప్రసాద్, ఆదినారాయణ ఉద్యానవన శాఖాధికారి రాధిక ప్రభుత్వపథకాలను రాయితీలను తెలియచేసారు. తాండవారైతు ఉత్పత్తి దారులసంస్థ సీఈఓ జివివి సత్యనారాయణ ఎఫ్‌పిఓద్వారా రైతులకుకలిగే ఉపయోగాలను తెలియచేసారు. కేవలం వ్యవసాయపరంగా కాకుండా అనుభందరంగాలు అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా కలిగే లాభాలను తెలియచేసారు. ఈకార్యక్రమంలో వైకాపా జిల్లాప్రచార వింగ్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, గ్రామసర్పంచ్ పడాల సోమన్నదొర, రాజేష్‌ఖన్నా, శాస్త్రవేత్తలు డాక్టర్ వానప్రసాద్, బండినాగేంద్రప్రసాద్, డాక్టర్ ఆర్‌ప్రవీణ్‌శ్రీకాంత్‌గౌడ, విజయబాబ్జి, దివ్యసుధ, తాండవప్రతినిదులు సూర్యనారాయణ, కృష్ణ, 152మంది అభ్యుదయరైతులు రైతుమహిళలు తదితరులు పాల్గొన్నారు.










# శ్రీప్రకాష్‌లో పెద్దబాలవనం విద్యార్థులకు స్నాతకోత్సవం



పాయకరావుపేటరూరల్, జూలై 27 ప్రభాతవార్త

పాయకరావుపేట శ్రీప్రకాష్ విద్యాసంస్థలనందు యుకెజి విద్యార్థులకు స్నాతకోత్స వంనిర్వ హించి పట్టాలను ప్రధానం చేసారు. ఈసంధర్భంగా హాజరైన తల్లిదండ్రు లతో ద్యాసంస్థల సంయుక్తకార్య దర్శి విజయప్రకాష్ మాట్లాడుతూ నేడు తల్లిదండ్రులు విద్యార్థుల చదువు అలాగే వారి సర్వతోముఖా భివృద్ధికి విలువ ఇస్తున్నారని ఇదిశుభపరిణామమని తెలిపారు. విద్యార్థుల ఆశయసాధనకోసం తల్లిదండ్రులు వారికి చేయూతనిచ్చి వారి బంగారుభవిష్యత్‌కు బాటవేయాలని కోరారు. విద్యార్థులతో రోజుకు ఒకగంటైనా గడపాలని వారితో కథలు వివిధ విషయాలు చర్చించడం ద్వారా వారికి విషయపరిజ్ఞానం పెరిగి వారువిజ్ఞానవంతులుగా తయారవుతారని విద్యార్థుల తల్లిదండ్రులు తమపిల్లల మానశిక అలాగే శారీరక ఎదుగుదలకు చక్కటి నైపుణ్యత పెంపొందించుకోవడానికి తగినంత సమయం కేటాయించాలని ప్రిన్సిపాల్ మూర్తితెలియచేసారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలుఅందరినీ అలరించాయి. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.










# తల్లిదండ్రులిద్దరూ మృతి.. ఏమిటీ దీనస్థితి?

## అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు... ఆదుకోవాలని వినతి



కొయ్యూరు, జూలై27, ప్రభాతవార్త

తల్లిదండ్రులిద్దరూ ఒకరితర్వాత ఒకరు మృతి చెందడంతో అనాధలుగా మారిన ఆ ఇద్దరు పిల్లల దీనస్థితి చూస్తే ఎవరికైనా విచారం వ్యక్తంచేయకమానరు. వివరాలిలా ఉన్నాయి. మండలంలోని ఎం.మాకవరం గ్రామానికి చెందిన గిరిజనుడు ఎలంపర్తి బాలరాజు హోంగార్డుగా పనిచేస్తున్నాడు. ఇతనికి ఒక కుమార్తె, కుమారుడు సంతానంగా ఉన్నారు. అయితే బాలరాజు భార్య గోపమ్మ అనారోగ్యకారణంతో అకాలమృతి చెందడంతో పిల్లలను బాలరాజు వృద్ధురాలైన తన అత్తగారు ఇల్లు రేవళ్లలోనే ఉంచి ఇతను నాతవరం పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ పిల్లలను పోషించుకునేవాడు. అయితే విధి వక్రించి బాలరాజు కూడా ఇటీవల మృతిచెందడంతో పిల్లలు రోహిత్‌బాబు, రమాదేవి అనాధలుగా మిగిలారు. ఈ పిల్లలకు అమ్మమ్మ, నానమ్మ ఉన్నప్పటికీ వారు వృద్ధులు కావడంతో పిల్లలను పోషించేశక్తి లేక, అలాగని ఈ పిల్లలను పోషించేదిక్కులేక ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం ఈ ఇద్దరు పిల్లల పరిస్థితి చాలా దీనంగా తయారైంది. దీనిపై అనకాపల్లి జిల్లా ఎస్పీగారు స్పందించి, అనాధలుగా మారిన హోంగార్డు పిల్లలు ఆదుకునేలా ప్రభుత్వం తరపున తగుచర్యలు తీసుకోగలరని ఈ కుటుంబం అభ్యర్థిస్తోంది










# గాంగంటందొర, మల్లుదొర కుటుంబీకులకు పక్కా ఇళ్లు

## లంకవీధిలో ఇళ్ల నిర్మాణాలకై స్థల పరిశీలన



కొయ్యూరు, జూలై27, ప్రభాతవార్త

ఎట్టకేలకు స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామ రాజు అనుచరులైన గాంగంటందొర, గాంమల్లుదొర కుటుంబీకులకు పక్కాఇళ్ల నిర్మాణాలకు తొలిఅడుగుపడింది. గాం కుటుంబీకులు ఉండటానికి పక్కాఇళ్లులేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి, అరకు ఎంపి గొడ్డేటి మాధవి ప్రత్యేక చొరవతీసుకోవడంతో హైదరాబాదుకు చెందిన క్షత్రియపరిషత్ వారు మండలంలోని బట్టపనుకుల పంచాయితీ, లంకవీధిలో 11మంది గాం కుటుంబీకులకు పక్కాఇల్లు కట్టించేందుకు ముందుకొచ్చారు. ఈమేరకు గురువారం లంకవీధిలో ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, ఎన్‌సిసి కన్సల్టెంట్‌సభ్యులు ఎంపి రాజు, ఎంపిపి బడుగురమేష్, వైసిపిమండలపార్టీ అధ్యక్షులు జల్లి బాబులు, తహశీల్దార్ తిరుమలరావు, రెవెన్యూసిబ్బంది స్థలపరిశీలన చేసారు. నెలరోజుల వ్యవధిలో ఇళ్లనిర్మాణాలు జరుగుతాయని క్షత్రియపరిషత్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో క్షత్రియపరిషత్ సభ్యులు బంగారాజు, ప్రదీప్‌వర్మ, నడింపల్లినానిరాజు, చక్రపాణి రాజు, నాగేంద్రరాజు, అలాగే వైసిపినేతలు గాడిసత్యనారాయణ, బండిసుధాకర్, పాటిశేఖర్, వనంబాబు, సావిత్రి, ఎంపిటిసి మల్లీశ్వరి, సర్పంచ్ బాలకృష్ణ, గాం కుటుంబీకులు పాల్గొన్నారు.







# 28 నుంచి ఆగస్టు 3 వరకు మావోయిస్టు వారోత్సవాలు... వెలసిన వారోత్సవాల వ్యతిరేక వాల్ పోస్టర్లు

కొయ్యూరు, జూలై27, ప్రభాతవార్త

ఈనెల28నుండి ఆగస్టు3వరకు మావోయిస్టువారోత్స వాలు జరగనున్న నేపధ్యంలో గురువారం ఉదయానికి మండలంలోని పలుగ్రామాల్లో మావోయిస్టు వారోత్స వాల వ్యతిరేక వాల్‌పోస్టర్లు వెలియడం చూపరులను విస్మయానికి గురిచేస్తోంది. మండలంలోని రాజేంద్ర పాలెం, మంప, రేవళ్ల, బూదరాళ్ల తదితర ప్రాంతాల్లో మావోయి స్టులకు వ్యతిరేకంగా అల్లూరి ఆదివాసీయువజన సంఘం పేరుతో వెలసిన ఈ పోస్టర్లలో గిరిజనులకు ఉపయోపడని వారోత్స వాలు వద్దంటూ, అమాకగిరిజనులను ఇన్‌ఫార్మర్ల పేరుతో చంపుతున్న వారోత్స వాలు వద్దంటూ, సెల్‌ట వర్లు పేల్చివేస్తూ, ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు అంతదకుండా చేస్తున్న వారోత్స వాలు వద్దంటూ, రోడ్డురాకుండా అభివృద్ధికి ఆమడదూరంలోనే ఉంచే వారోత్స వాలు వద్దం టూ, మావో యిస్టులు ఎక్కడ ఉంటే అక్కడ వినాశనం, విధ్వ ంసం ఉంటాయి కావున వారో త్స వాలు వద్దం టూ ఈ వాల్ పోస్టర్ల సారాంశం. ఈ పోస్ట ర్లను స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.
















# స్థాయీ సంఘ సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సమావేశం గురువారం స్టాండింగ్ కమిటీ చైర్పర్సన్ గొలగాని హరివెంకటకుమారి అధ్యక్షతన జీవిఎంసీ స్థాయీ సంఘ సమావేశం మందిరంలో నూతనంగా ఎన్నికైన సభ్యులతో నిర్వహించారు. స్థాయీ సంఘం అజెండాలో 39 అంశాలు ఒకటి టేబుల్ అజెండా తో కలిసి మొత్తం 40 అంశాలు పొందుపరిచారని అందు టేబుల్ అజెండాతో పాటు అన్ని అంశాలు ఆమోదం పొందాయని చైర్పర్సన్ తెలిపారు. అందు ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ. 519.63 లక్షల పనులకు ప్రజారోగ్య విభాగానికి సంబంధించి పలు కార్యక్రమాలకు అదనపు పారిశుధ్య కార్మికుల ఏర్పాటు కుక్కల నియంత్రణ గన్మెన్‌ల ఏర్పాటు తదితర పనులకు సంబంధించి సుమారు రూ. 1.30 మిగతా 11లో

# సినీ కార్మికులకు కష్టానికి తగ్గ ఫలితం అందాలి



సినీమాటో గ్రాఫ్ బిల్లుపై చర్చలో విజయసాయిరెడ్డి సూచన

15లో

# దక్షిణ నియోజకవర్గంలో కలకలం రేపుతున్న పోస్టర్లు

- వాసుపల్లి నెక్స్ట్ ఏ పార్టీ ... వినూత్నంగా పోస్టర్లు - హాట్ టాపిక్‌గా మారిన వైనం





విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

విశాఖ జిల్లాలో ఆ నియోజకవర్గం ఎప్పుడు కూడా హాట్ టాపిక్ గానే ఉంటుందని, గత ఎన్నికల్లో వైసీపీ గాలి ఉన్న టిడిపి గెలిచిన ఎమ్మెల్యే ఒక్కసారిగా పార్టీని మారడం జరిగిందని, ఆ నియోజకవర్గంలో ఇప్పుడు ఆదిపత్య పోరు జరుగుతూ ఉంటుందది. ఎమ్మెల్యేకి సుధాకర్‌కి ఎమ్మెల్యే వెర్సెస్ కార్పొరేటర్లకు మధ్య హోరాహోరీగా కార్యక్రమం చేసుకుంటూ ఉంటారు. నేడు ఒక్కసారిగా నియోజకవర్గంలో ఎక్కడ చూసిన ఒక పోస్టర్ కలకలం రేపింది. ఆ పోస్టరు అయ్యే ఎమ్మెల్యేగా నెక్స్ట్ ఏ పార్టీ అంటూ ఎక్కడపడితే అక్కడ పోస్టర్ ఉండడం పట్ల నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా ప్రజలు కార్యకర్తలు చర్చించుకోవడం పట్ల రాజకీయాల అప్పుడే రణ రంగా మారినట్టు అయింది.

ఎలక్షన్కి ఎనిమిది నెలల ముందే నియోజకవర్గం ఎమ్మెల్యేపై గోడపత్రికలు రావడం పట్ల నియోజకవర్గంలో నేడు రాజకీయాల్లో ఇప్పుటి నుంచే అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రానున్న ఎన్నికల్లో నియోజకవర్గం ఎమ్మెల్యేకి ఈ పోస్టరు ఒక పెద్ద డ్యామేజ్ అనే చెప్పుకోవచ్చు ఎమ్మెల్యే గెలిస్తే ఏ పార్టీలో ఉంటాడో తెలియదని ఊహాగానం వల్ల పార్టీలు టికెట్ ఇస్తాయో లేదని సందేహపడ ఆలోచనలో ఉన్నట్టు రాజకీయ విశ్లేషకులు వాపోతున్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన జివిఎంసీ కమిషనర్



విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

అల్పపీడనం ప్రభావం వలన భారీ వర్షాలు పడుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ లోతట్టు ప్రాంత ప్రజలను విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన జివిఎంసీ పరిధిలోని 4, 5 జోన్లలోని 35, 41, 45 వార్డుల పరిధిలోని రామకృష్ణ వీధి, ఎస్ఎల్ కెనాల్, సెబాస్టియన్ కాలనీ ఎర్రిగెడ్డ ఏఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అల్పపీడనం కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకొనే పరిస్థితి వస్తే వెంటనే వార్డు సచివాలయంలో ఫిర్యాదు చేయాలన్నారు. 35వ వార్డు రామకృష్ణ వీధిలో భారీ వర్షం వలన ముంపు గురైనందున ఆ ప్రాంత నివాసతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎస్ఎల్ కెనాల్ వరద నీటి ఫ్లో ఎక్కువగా ఉన్నందున ముఖ్యంగా చిన్న, పెద్ద కాలువలో పూడికలు లేకుండా పారిశుధ్య కార్మికులచే తొలగించాలని జివిఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి.సన్యాసిరావును ఆదేశించారు. ఎస్ ఎల్ కెనాల్ ద్వారా సముద్రంలో కలిసే వర్షపు నీటికి ఆటంకాలు లేకుండా పోర్ట్ అధికారులతో సమన్వయం చేసుకుని పూడికలు తొలగించాలన్నారు. తదుపరి 41వ వార్డులో జ్ఞానాపురంలోని సెబాస్టియన్ కాలనీ ఎర్రగెడ్డను సందర్శించి ఆ ప్రాంత ప్రజలను అప్రమత్తం చేశారు. ఎర్రగెడ్డ పొంగకుండా ఎప్పటికప్పుడు పూడికులు తీసయించాలని జివిఎంసీ ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం 45వ వార్డు ఏఎస్ఆర్ నగర్‌లో పర్యటించి రోడ్లపై బురద నీరు అధికంగా ఉన్నందున పారిశుధ్య కార్మికులను ఉపయోగించి రోడ్లపై ఉన్న వరదను కాలువలోని పూడికలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు పడుతున్న దృష్ట్యా నీటి నిల్వలు పెరిగి దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ముఖ్యంగా సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి నీటి నిల్వలు లేకుండా చేయాలని వాటిలో స్రేయింగ్ బ్లీచింగ్ ఫాగింగు మొదలైనవి చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# టిఎన్‌టియుసి మహా పాదయాత్ర పోస్టల్ ఆవిష్కరణ



విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ టిఎన్‌టియుసి మహాపాదయాత్ర పోస్టల్ ఆవిష్కరణ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, టిఎన్‌టియుసి అధ్యక్షులు నక్కల లక్ష్మణరావు విల్లా రామ్మోహన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జున, మారిసా రమణమూర్తి, కె.తారక్, పి.కృష్ణ, బొట్టా పరదేశి యాదవ్, షేక్ రామ్, మహమ్మద్ గౌస్, అబ్దుల్ అనీఫ్, జఫ్రుల్లా, తుల్లా, గరికిన ప్రతాప్, కృష్ణ, పెద్దడ పైడ్రాజు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ విశాఖ

- కైలాసపురంలో యువకుని హత్య
- వరుస సంఘటనలతో ప్రజలు బెంబేలు

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)



వరుస హత్యలతో విశాఖ ప్రజలు బెంబేలెత్తుతున్నారు. తాజాగా కైలాసపురంలో యువకుడు హత్యకు గురైన ఘటనతో మరోసారి విశాఖ ఉలిక్కిపడింది. స్థానికుల సమాచారం మేరకు కైలాసపురం ప్రాంతానికిచెందిన గణేష్ అనే వ్యక్తి కూలిపనులు చేస్తుంటాడు. ఈమేరకు గురువారం రాత్రి 7 గంటలకు భట్లసింగ్‌కిరణ్ కైలాసపురం తాటిచెట్లపాలెం, హైవే బస్టాప్ దగ్గర ఉన్న వైజాగ్ రెస్టారెంట్ అండ్ బార్‌కి మద్యం సేవించడానికి వెళ్ళాడు. ఈ క్రమంలో బార్‌లో ఏమైందో తెలియదు గానీ కిరణ్‌పై ముగ్గురు వ్యక్తులు దాడిచేసి, పిడిగుద్దులతో హతమార్చిపరారైనట్టు చెబుతునా న్నరు. స్థానికులు చూసేసరికి ముఖం నిండా గాయాలతో పడి ఉండడంతో 108కి కాల్‌చేసిహుటాహుటిన రప్పించారు. అయితే 108 సిబ్బంది తనిఖీ చేయగా మిగతా 11లో

# రైతు బాట పట్టిన జడ్పిటిసి...

- తండ్రి డిప్యూటీ సీఎం ఆమె మాత్రం తన పోలంలో వరి నాట్లు వేస్తుంది
- నా పని నేను చేసుకోవడంలో నాకు తృప్తి

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త



ఆమె ఒక రాజకీయ నాయకురాలు దేవరపల్లి జడ్పిటీసీ జిల్లా మహిళా వైఎస్ఆర్‌సీపీ ప్రెసిడెంట్ అయినా ఒక రైతు బిడ్డగా తన పోలంలో రైతుకు సమానంగా వారి నోట్లో వేస్తుంది. తండ్రి రాష్ట్రంలో డిప్యూటీ సీఎం గర్వం ఎక్కడ లేకుండా నేడు రైతే రాజు అన్న నానుడు వరిస్తున్న సమయంలో ఆమె ఒక రైతు కూలీలతో తన భూమిలో వరి నాట్లు వేస్తూ అందరిని ఉత్సాహరిచి రైతులకు సమానంగా పనులు చేస్తూ వ్యవహరించింది నడు పదవుంటే మనం ఎందుకు చేయాలనుకుంటున్నారు తాను రాజకీయంలో ఉంటున్న రైతు బిడ్డని మర్చిపోకుండా తన పోలంలో వరి నాట్లు వేయడం అందర్నీ ఆశ్చర్యపరిచిది నియోజకవర్గం రైతులందరూ ఆమె వ్యవహరించిన తీరు పట్ల అందరూ ఎంతో సంతోషిస్తున్నారు. రాజకీయాల్లో ప్రజా సమస్యల తీరుస్తూ మరోపక్క రైతన్న కష్టం తెలుసుకుంటున్నా ఆమెను పలువురు అభినందిస్తున్నాను అని అన్నారు.

# మహా పాదయాత్రను విజయవంతం చేయండి

## కూర్మన్నపాలెం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు 30, 31న టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో పాదయాత్ర

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో జరిగే పాదయాత్ర కూర్మన్నపాలెం నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు 30న ఆదివారం ఉదయం 9గం. కు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ శిబిరంలో సంఘీభావంగా వారితో మధ్యాహ్నం వరకు ఉండడం, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం, వారికి సంఘీభావంగా స్టీల్‌ప్లాంట్ నిర్వాసితులకు న్యాయం కోసం సభా వేదికపై మన గొంతు వినిపించడం జరిగింది.


పల్లా శ్రీనివాసరావు మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ జిల్ల అధ్యక్షులు జెండా ఊపి పాదయాత్రను మధ్యాహ్నం 3గం.కు ప్రారంభం చేస్తారు. పాదయాత్ర కూర్మన్న పాలెం, శ్రీనగర్, పాతగాజువాక, కొత్తగాజువాక, జింక్ గేటుకు 4.30గం.కు 6కి.మీ ప్రయాణించి అక్కడ జింక్ నిర్వాసితుల గురించి మాట్లాడుతూ జరుగుతుంది. 5గం.కు బయలుదేరి గాజువాక డిపో కోరమండల్ శ్రీహరిపురం హెచ్‌పిసిఎల్ దగ్గర అన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గరకు 3కి.మీ పాదయాత్ర చేసి 6గం.కు చేరుతుంది. అక్కడ కార్మికులను ఉద్దేశించి మాట్లాడి ముగుస్తుంది. రాత్రికి అక్కడ బస ఏర్పాటు చేయడం జరుగుతుంది. 31న సోమవారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పిజివిఆర్ నాయుడు పాదయాత్రను ప్రారంభిస్తారు. ఉదయం 7గం.కు హెచ్‌పిసిఎల్ అసంఘటిత కార్మికులను ఉద్దేశించి వారి సమస్యలపై మాట్లాడడం జరుగుతుంది. 7.30గం.కు పాదయాత్ర మొదలై హెచ్‌పిసిఎల్ గేటు, ఈఎస్ఐ హాస్పటల్, హిందుస్తాన్ షిప్‌యార్డు (సింధియా) డాక్ యార్డు లేబర్ గేట్, డాక్ యార్డు, ఎస్‌బిసి, ఆర్‌సిఎల్, ఎస్ఆర్ కాన్వెంట్ జంక్షన్, 9కి.మీ 9.30గం.కు చేరుతుంది.

దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ పాదయాత్రకు సంఘీభావంగా అక్కడ కలుస్తారు. పోర్ట్ రోడ్డు గుండా 70 అడుగుల రోడ్డు నుంచి డాల్ఫిన్ హోటల్ జగదంబ మీదుగా కలెక్టర్ ఆఫీసుకు కి.మీ. పాదయాత్ర చేసి 10గం.కు చేరుకుని, స్పందన కార్యక్రమంలో కలెక్టర్ పరిశ్రమల్లో కార్మికుల సమస్యలపై, నిర్వాసితుల సమస్యలపై, పరిశ్రమ పొల్యూషన్స్ పై పరిశ్రమల్లో జరిగే ప్రమాదాలపై, వినతిపత్రంఅందజేయడం జరుగుతుంది. తరువాత అక్కడ కార్మికులను ఉద్దేశించి ముఖ్యమైన నాయకులు విశాఖ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌చార్జ్ ఎమ్మెల్యేలు, టిఎన్‌టియుసి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, పెద్దలు మాట్లాడి సమావేశం 12గం.కు ముగింపు జరుగుతుంది. కావున విశాఖపట్నం జిల్లాలో ఉన్న ప్రభుత్వ, పబ్లిక్, ప్రైవేట్, కాంట్రాక్ట్, కార్మికులందరూ ఈ పాదయాత్రలో పాల్గొనాలని, కార్మిక సమస్యలను ఈ పాదయాత్ర ద్వారా మన నిరసనను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి కొర్రాయి నాగార్జునరావు తెలిపారు.









## 31 హిందీ పరీక్షలకు గడువు పెంపు

భీమునిపట్నం, జూలై 27, ప్రభాతవార్త

దక్షిణ భారత హిందీ ప్రచార సభ చైనె ్న ఆధ్వర్యంలో సెప్టెంబర్ 9,10వ తేదీల్లో జరిగే పరిచయ, ప్రాథమిక, మాధ్యమిక, రాష్ట్ర, ప్రవేశిక, లోయర్ పరీక్షలకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 31వరకు గడువు పెంచారు. హయ్యర్ పరీక్షలైన రాష్ట్ర భాష విశారద, పూర్వార్థ, రాష్ట్ర భాష విశారద ఉత్తరార్ధ, రాష్ట్ర భాష ప్రవీణ పూర్వార్థ, రాష్ట్ర భాష ప్రవీణ ఉత్తరార్ధ పరీక్షలకు పది రూపాయలు అపరాధ రుసుముతో ఫీజులు చెల్లించవచ్చున్నారు. వివరాలకు ఆదర్శ హిందీ ప్రేమీ మండలి, అధ్యక్షులు కె.ఎస్. ఆర్. కృష్ణా రావు తెలిపారు.




## బోయివాల్మీకీలను ఎస్టీలో చేర్చడం.. నూతన అటవీ సవరణ బిల్లు ఆమోదం తీర్మానంపై నిరసన



రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త

బోయివాల్మీకిలను ఎస్టీ చేర్చాలంటూ పార్లమెంట్ లోతీర్మానంతో బాటు నూతన అటవీచట్ట సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలంటూ గురువారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ కేశవరం గ్రామంలో గిరిజనసంఘం రాష్ట్రఅధ్యక్షులు లోతా రామారావు ఆద్వర్యంలో ప్రభుత్వ వైఖరికి పట్ల నిరసన కార్యక్రమం జరిగింది. కాపాడాలి ఆదివాసీ చట్టాలు, ఆదివాసీ హక్కులంటూ నిరసనలో నినాదాలు చేసారు. ఈసందర్భంగా రామా రావు మాట్లాడుతూ మైదాన ప్రాంతాన్ని అన్ని విదాలా అభివృద్ధి చెందిన బోయివాల్మీకిలను ఎస్టీలో చేర్చడం వెనుక ఓట్ల రాజకీయమని ఆరోపించారు.. పార్లమెంట్‌లో నూతన అటవీ చట్ట సవరణ బిల్లు వెనుక కేంద్ర ప్రభుత్వ కుట్ర దాగి ఉందని రామారావు ఆరోపించారు. ఇప్పటివరకూ గిరిజన ప్రాంత అడవులు పరిరక్షణకు దోహదపడిన పీసా, అటవీహక్కుల చట్టం, 1/70 చట్టాలు ప్రక్కకు పోయి, నూతన అటవీ చట్ట సవరణ బిల్లు వలన కార్పోరేట్ సంస్థలకు అడవులను అప్పగించే వ్యూహమని రామారావు అన్నారు. గిరిజనులకు నష్టం కలిగించే ఈరెండు బిల్లులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెనక్కి తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, మండల నాయకులు మేలిన రమేష్,మేలిన మురళి, మణుగుల రాజు, లోతా అర్జున్, కె.కృష్ణ, మేలిన గంగ, సిహెచ్.లోవకుమారి, రామలక్ష్మి, బాలకొండ పాల్గొన్నారు.

## డా.అబ్దుల్ కలాంకు ఘన నివాళి



పీఎం పాలెం, జూలై 27, ప్రభాతవార్త

మధురవాడ చంద్రపాలెం హైస్కూల్లో డా.అబ్దుల్ కలాం 8వ వర్ధంతి సందర్భంగా పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు నాగోతు సూర్యప్రకాష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి బెల్ల పాపారావు, జగన్మోహన్ చౌదరి, బైపల్లి సతీష్‌కుమార్, మామిడి వరలక్ష్మి, ఎస్సీ రమణ, కాకి నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, కావ్య రెడ్డి హాజరయ్యారు.




## సింగనబంధ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ వాయిదా




భీమునిపట్నం, జూలై 27, ప్రభాతవార్త

సింగనబంధ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం సింగన బంధ గ్రామ సచివాలయంలో భీముని పట్నం తహశీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభ అర్థాంతరంగా వాయిదా పడింది. సింగనబంధ గ్రామంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న భూ రీసర్వేలో చేసిన డ్రాఫ్ట్ కాపిని గ్రామ సచివాలయంలో పెట్టారు. రైతులు సదరు డ్రాఫ్‌ట కాపిని చూసుకోగా సదరు డ్రాఫ్‌ట కాపీ తప్పులు తడఖగా ఉన్నందున వలస రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామంలో భూ రీ సర్వే అధికారులు సక్రమంగా చేయలేకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో సర్వే లోపా భూయిష్టంగా చేస్తూ సర్వేయర్లు కొన్ని సర్వే నంబర్లు చూసి మిగిలిన కొన్ని నంబర్లకు సచివాలయంలో కూర్చొని రికార్డులు తయారు చేసినారు. దీనివలన రైతులు న్యాయం కోసం ప్రతీ ఒక్కరు నిరసనలు తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజాప్రతినిధులు భీమునిపట్నం జెడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పడు మాట్లాడుతూ తహశీల్దార్‌ని మరలా భూ సర్వే జరిపించి రైతులు స్వాధీనంలో ఉన్న భూములకు సరైనటువంటి హక్కులు కలి ్పంచాలని భూములను సర్వే చేసినప్పుడు పక్క రైతులను కూడా పిలిపించి సరిహద్దులు వేయాలని తెలిపారు. మరికొన్ని రోజుల సమయం తీసుకుని సమగ్రమైన సర్వే నిర్వహించి రైతులు అందరికి కూడా న్యాయం చేయాలని కోరారు. అలాగే రైతులు సంతృప్తి వ్యక్తం చేసిన తరువాత మాత్రమే గ్రామంలో మరొక్కసారి గ్రామ సభ నిర్వహించాలని వెంకటప్పడు తహశీల్దార్‌ని కోరారు. ఈ కార్యక్రమంలో సింగనబంధ గ్రామం సర్పంచ్ గాడు వెంకటనారాయణ భీమునిపట్నం మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు బోని బంగారు నాయుడు వైఎస్సా ర్ సీపీనాయకులు కెపి సత్యనారాయణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.












## దేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి డా.అబ్దుల్ కలామ్

### భీమిలి జోన్ 3వ డివిజన్ టిడిపి కమిటి



భీమునిపట్నం, జూలై 27, ప్రభాతవార్త

భారతదేశ ఔన్నత్యాన్ని క్షిపణి పరిశోధనలు ద్వారా ప్రపంచం నలుమూలలా వ్యాపింప చేసిన గొప్ప ఆదర్శ మూర్తి, మహోన్నత వ్యక్తి డా.ఎపిజె అబ్దుల్ కలామ్ అని భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. అబ్దుల్ కలాం 8వ వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు సూచనలు మేరకు భీమిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉన్న కలామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి విశిష్టమైన సేవలు అందించిన గొప్ప ఆదర్శ వ్యక్తి అబ్దుల్ కలాం అని అన్నారు. మద్రాస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అన్నా యూనివర్సిటీలో విద్యను పూర్తి చేసుకున్న కలాం క్షిపణి శాస్త్రవేత్తగా ఇస్రోకి ఎంతో సేవ చేశారని అన్నారు. ఎన్నో పరిశోధనలు చేసి దేశం యొక్క ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పారని అన్నారు. అందుకే అబ్దుల్ కలాం చేసిన సేవలకు గాను ఆ మహానుభావునికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ఇచ్చి గౌరవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు, పైడిపల్లి నర్సి ంగరావు, కొక్కిరి అప్పన్న, కంచెర్ల కామేస్, కె.ఎస్.ఆర్.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. భరతమాత ముద్దుబిడ్డకు ఘన నివాళులు వైఎస్ఆర్‌సిపి యువజన విభాగం తుది శ్వాస వరకు భరతమాత సేవలో తరించి దేశ యువత ఉజ్వల భవిత కోసం తపించిన మహా తపసి ్వ, భారతావనికి విశిష్ట సేవలు అందించి, భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన బహుముఖ ప్రజ్ఞాశాలి, మిస్సైల్ మ్యాన్, మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా.ఏపిజె అబ్దుల్ కలాం 8వ వర్ధంతి సందర్భంగా భీమిలి వైఎస్సా ర్‌సి యువజన విభాగం నాయకులు బింగి హరికిరణ్ రెడ్డి, రంభుక్త ప్రభాకర్ నాయుడు ఆధ్వర్యంలో ఆయన చేసిన సేవలను స్మరిస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొంకి వెంకటేష్, సిహెచ్ రాజశేఖర్, ఎల్.సంతోష్, ఎ.కృష్ణ, జె.సురేష్, టి.కుమార్, ఆర్.మోహన్, జె.శ్రీను, ఎం.గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.













## కశింకోట తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్



కశింకోట జూలై 27,ప్రభాతవార్త

కశింకోట లోని పలు ప్రాంతాల లోని తాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమ ర్నాథ్ తెలియ జేశారు. కశిం కోటలోని కస్పా వీధి ఉప్పునీటి దిబ్బ తదితర ప్రాంతాలలో గురువారం జరిగిన గడపగడపకు వెళ్లి లబ్దిదారు లకు ప్రభుత్వ పదజకాలను అందజేశారు.జగనన్న ఇళ్ల పదజకం తమకు వర్తింప జేయాలని కొంతమంది మంత్రి అమర్నాదజ్ కోరారు.అలాగే రోడ్లు, డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటి కుళాయిలు కనెక్షన్ ఇచ్చినప్పటికి నీటి సరఫరా జరగటం లేదని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకురాగా,ఇందుకు గల కారణాలను మంత్రి అమర్నాథ్ సంబంధిత శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుత ఉన్న కొళాయి కనెక్షన్లకు నీటి సరఫరా అందాలంటే 2.5 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు.దీనిపై స్పందించిన మంత్రి అమర్నాథ్ దీనికి సంబందించిన ప్రతిపాదన తనకు ఇవ్వాలనికోరారు. అలాగే స్థానిక సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పారు.ఇది ఇలా ఉండగా తాళ్లపాలెం గ్రామంలో 50 లక్షల రూపాయలతో నిర్మించ నున్న పీహెచ్సీ యూనిట్‌కు మంత్రి అమర్నాథ్ శంకుస్థాపన చేవారు.అలాగే పూసర్ల వీధ రామాలయం నుంచి నిర్మించిన ఇంటర్నల్ డ్రైవ్ లను మంత్రి ప్రారంభించారు.అలాగే తగరంపూడి వారి దీధి నుంచి ఎస్సీ కాలనీ వరకు పది లక్షల రూపా యలతో నిర్మించిన సమ్మెంట్ రోడ్లను మంత్రి అమర్నాదజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజల సద్విని యోగం చేసుకోవాలని కోరారు.ప్రజా సమస్యలను పరిష్క రించే విషయంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరి స్తుందని అన్నారు. అనకాపల్లి నియో జికవర్గంలో స్థానిక సమస్యలను పరాష్కరిం చేందుకు పెద్దపేట వేశా మని ఆయన చెప్పారు. సామాజిక వర్గంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పార్టీ అధికార ప్రతినిధి మళ్ల బుల్లి బాబు, ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్ రాజు, సర్పంచ్ మంత్రి రజిని పాల్గొన్నారు.












# వడ్లపూడి ఏరియాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

జోన్ -2 పరిధిలో వడ్లపూడి ఏరియాలో గల శివాజీ నగర్ కూర్మనపాలెం, ప్రశాంతినగర్, రాజీవ్‌నగర్ రాసాలమ్మకాలనీ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగునని శుక్రవారం నాడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ శాఖ వారు ఆపరేషన్ జోన్-2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేవిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు టోకరా

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

నేవిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగులకు టోకరాల వేసిన నకిలీ నేవి అధికారి పోలీసులు అరెస్టు చేసారు. నేవి అధికారి దుస్తులు ధరించి తూర్పు నావికా దళానికి చెందిన ఐఎన్ఎస్ఎస్ తృప్తి ప్రాంగణం లోకి అడుగుపెట్టడంతో నకిలీ నేవీ అధికారి వ్యవహారం బయటపడింది.దీనికి సంబంధించిన వివరాలను హార్బర్ ఎసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జోన్2 డిసిపి ఆనంద్‌రెడ్డి వివరించారు. విశాఖజిల్లాకు చెందిన సత్యసూర్య చలపతిరావు అలియాస్ శశికాంత్ అనే వ్యక్తి విలాసాలకు అలవాటుపడి గత 10 సంవత్సరాలుగా నిరుద్యోగులను టార్గెట్ చేసుకుని వారికి నేవిలో ఉద్యోగాలు ఇప్పిస్తామంటు పెద్దమొత్తంలో నగదుకాజేసే వాడని తెలిపారు. ఈనేపథ్యంలో ఈనెల 26వ తేదీన కళ్యాణి హాస్పిటల్ వద్ద జరుగుతున్న అగ్నివీర్ సెలక్షన్స్ వద్దకు వెళ్ళి నిరుద్యోగుల నుండి డబ్బులు కాజేద్దామనే దురుద్దేశ్యంతో నేవి అధికారి దుస్తులుతో నేవి క్యాంటీన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా నేవీ అధికారులు గుర్తించి పట్టుకుని మల్కాపురం పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. దీంతో అతడిని విచారించగా అతను నకిలీ అధికారిగా తేలడంతో నేవి అధికారుల ఫిర్యాదు మేరకు అతనిఐ వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరుగుతుందన్నారు. ముద్దాయిపై గతంలో విశాఖపరిధిలోనిపరవాడ, న్యూపోర్ట్, టూటౌన్ పోలీస్‌స్టేషన్లతో పాటుగా విజయవాడ సిటీ పెనమలూరు పరిధిలో కూడా కేసులు ఉన్నట్టు పేర్కొన్నారు. జైలు జీవితం గడిపి వచ్చినప్పటికి చలపతిరావులో మార్పు రాలేదుఅని డిసిపి ఆనందరెడ్డి మీడియాకు తెలిపారు. కేసులో పురోగతి సాధించిన సిఐ జిడిబాబుతోపాటుగా ఇతర సిబ్బందిని డిసిపి అభినందించారు.









# జెడ్పీ స్థాయి సంఘ సమావేశాలు : జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ విశాఖపట్నంలో 4వస్థాయి సంఘ సమావేశం నిర్వహించారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరం నుందు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొని మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాఠశాలలో ఉపాధ్యాయులను నియమిం చారు. కానీ సరియైన పాఠశాల భవనములు లేవని భాషా పండితులను నియమించాలని కోరారు. జిల్లా విద్యాశాఖాధికారి సమాధానం ఇస్తూ 940పాఠశాలలకు ప్రతిపాదనలు తయారు చేసి తదుపరి మంజూరుకై ప్రభుత్వమునకు పంపియు న్నామని తెలియజేశారు. ప్రస్తుతం కండ్ల కలకలు విస్తారంగా వ్యాప్తి చెందుతుందని దానిపై జిల్లా వైద్యాధికారులు ఏమి చర్యలు, జాగ్రత్తలు తీసుకుంటున్నారో తెలియజేయాలని కోరారు. జిల్లా వైద్యాధికారులు సమాధానం ఇస్తూ అన్ని స్థానిక, జిల్లా ఆసుపత్రులలో సరిపడినన్ని కంటి చుక్కల మందు అందా బాటులో ఉంచామని కండ్లకలకలు వ్యాప్తి చెందకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తు న్నామని తెలియజేశారు గిరిజన ప్రాంతంలో రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యవసర పరిస్థి తులలో రక్తం సరఫరా చయడంలేదని అవసరమైన వారికి కడా రక్తం ఎక్కించడం కోసం డోనర్ కావాలంటున్నారని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ అధికారులు జడ్ పిటిసీలు, గ్రామ ప్రతి నిధులను ఆహ్వానిం చడం లేదనిఫిర్యాదు చేశారు. జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ ప్రభుత్వం పథకములు అమలులో తప్పక అందరు ప్రజా ప్రతి నిధులను భాగం చేయాలని లేనిచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వర్షాకాలంలోఉపాధి హామీ పథకంలో పనిచేయుచున్న కూలిలకు ఏ విధంగా ఉపాధి కల్పిస్తున్నారో తెలియజేయాలని కోరారు. ప్రాజెక్టు డైరెక్టర్, డిడబ్ల్యు ఎంఏ సమాధానమిస్తూ



పంటకాలువలకు రాష్ట్రంలో 21కోట్లు పనులు మంజూరు అయినవని తెలియ జేశారు మొక్కల పెంపకంలో టేకు, సరుగుడు మొక్కలు ఎక్కడ అందుబాటులో ఉన్నవో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. చింత మొక్కలు పెంపకంనకు వీలుగా సరఫరా చేయాలని తెలియజేశారు. జడ్‌పిటిసి దేవరాపల్లి కర్రి సత్యం మాట్లాడుతూ హౌసింగ్ సేమెంట్ సరిగా అందటం లేదని తెలియజేశారు నాలుగు సంవత్సరంల క్రితం కట్టుకున్న ఇండ్లకు పర్మిషన్ కావాలని పథక సంచాలకులు తెలయజేశారు. దంబ్రిగుడ జెడ్‌పిటిసి సి.జానకమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ బిల్డింగ్ 4సెంటర్లు వున్నవని వాటికి కొత్త బిల్డింగ్లు కావాలని కోరియున్నారు. 5వ సంఘ చైర్మన్ ఈర్లె అనురాధ మాట్లాడుతూ 15వ ఫైనాను గ్రాంటుని గాని ఐటిడిఎ నిధులు నుంచి గాని బిల్డింగ్ పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ 1నుంచి 7వరకు స్థాయి సంఘ సమావేశాలకు ముఖ్య కార్యానిర్వహణాధికారి పి.శ్రీరామ మూర్తి, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి డి సత్యనారాయణ ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి జడ్ పిటిసిలు, మూడు జిల్లాల అధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# నేడు మంత్రి జోగిరమేస్ చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై
# జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద టిడిపి నిరసన

జగదాంబ, జూలై 27,ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడుపై మంత్రిజోగి రమేస్ చేసిన అనుచిత వ్యాఖ్లపై ఈనెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమం చేపడుతున్నట్టు విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఇన్‌చార్జిలు, రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.




# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం శుక్రవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 11కేవీ టిపీటి కాలనీ, 11కేవీ వుడా కాంప్లెక్స్ ఫీడర్లు విద్యుత్ మరమ్మత్తులు చెట్టు కొమ్మలు ట్రిమింగ్ చేయి నిమిత్తం ఈ క్రింద పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. టీపీటీ కాలనీ ఏరియా, హిందూ ప్రెస్ ఏరియాలో అంతరాయ వుంటుందని ఈఈ జోన్ 1 జి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.















# పెదగుమ్ములూరులో పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కార్యక్రమం

నక్కపల్లి, జూలై 27 ప్రభాతవార్త

14వవిడత పిఎం కిసాన్‌సమ్మాన్ నిదిని భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోడీ గురువారం రాజస్థాన్‌లో విడుదలచేసారు. ఈనేపధ్యంలో ఎస్‌రాయవరం మండలం పెదగుమ్ములూరు గ్రామంలో ఇక్కడ ఆర్‌బికె కేంద్రంలో జరిగిన ప్రత్యక్షప్రసారాన్ని వీక్షించారు. అలాగే కేంద్రం ప్రారంభం కార్యక్రమంలో భాగంగా రైతులకు సబ్సిడీలు తదితర అంశాలను విధివిధానాలను రైతులకు అవగాహన కలుగచేసారు. ఈకార్యక్రమంలో బిజెపికిసాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజిల్లా కన్వీనర్ పాలకపాటిరవిరాజు. నాయకులు సూర్యారావు, జిరమణ, వైకాపానాయకులు ఎంమణిరాజు, వైకిరణ్‌కుమార్‌రాజు, వైశ్రీను తదితరులు పాల్గొన్నారు.






# వాతంగిలో ఎయిర్‌టెల్ సెల్‌టవర్ నిర్మాణానికి స్థలదాత సహకారం

రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామంలో ఎయిర్‌టెల్ సంస్థ సెల్ టవర్ నిర్మాణానికి అవసరమైన 8 సెంట్లు స్థలాన్ని ఉచితంగా ఇవ్వడానికి అదే గ్రామానికి చెందిన దాత భీమిరెడ్డి బ్రహ్మానందం ముందుకు వచ్చారని సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి అన్నారు. గురువారం స్థలప్రాంతాన్ని రెవిన్యూ సిబ్బందితో కలిసి ఎయిర్‌టెల్ సంస్థ సిబ్బంది పరిశీలించారు. ప్రజాప్రతినిధులు, రెవిన్యూ అధికారులు సహాకారంతో టవర్ నిర్మాణ పనులను వేగవంతంగా ప్రారంబిస్తామని సంస్థ సిబ్బంది అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి, ఉపసర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, వైసిపి సీనియర్ నాయకులు జుర్రా జాన్‌బాబు, విఆర్వో చదల వెంకటరెడ్డి, సర్వేయరు కాకర అప్పన్నబాబు, ఎయిర్‌టెల్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త



గురువారం రంపచోడవరం కృషి విజ్ఞానకేంద్రంలో పియం.కిసాన్ 14వ విడతలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం జరిగింది. పి.ఇ శ్రీనివాసరావు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో గుల్లి రాగి సాగుపై ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణలో వివరించారు. 250 కిలోలు రాగి విత్తనాలను వ్యవసాయశాఖ ఏడి సిహెచ్. కాశీవిశ్వనాద్ చౌదరి చేతులు మీదుగా రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో కె.వి.కె డైరక్టర్ లలితాకామేశ్వరి, వ్యవసాయశాఖ ఏడి సిహెచ్.కాశీవిశ్వనాద్ చౌదరి, మండల వ్యవసాయాధికారి కె.లక్ష్మణ్ కుమార్, పి.ఇ శ్రీనివాసరావు, ఎన్ఎప్ఏ గంగరాజు, యంటి నాగరాజు, ఏపిసిఎన్ఎప్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలను మోడరన్ ఫెర్టిలైజర్ రిటైల్ షాపులుగా రూపాంతరం

నక్కపల్లి, జూలై 27 ప్రభాతవార్త



భారతదేశప్రధానమంత్రి నరేంద్రమోది కిసాన్‌సేవా కేంద్రాలను ఎరువుల రిటైల్‌షాపులుగా మార్చుతున్నారు. దేశంలో ఉన్న 8కోట్లషాపులను కిసాన్ సమృద్ధికేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నారు. మొదటివిడతగా గురువారం 1.25లక్షల షాపులను ప్రారంభిస్తున్నారని అనకాపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ పొల్నాటినానాజి నక్కపల్లిమండలం ఉపాధ్యక్షులు గట్టెంనానాజీ అన్నారు. ఈషాపుల్లో యూరియా రైతులకు అందుబాటులోనికి తెస్తున్నట్లు తెలిపారు. అలాగే తక్కువధరలకు విత్తనాలు ఎరువులు వ్యవసాయ పనిముట్లు యంత్రాలను రైతులకు సబ్సిడిపై అందిస్తున్నట్లు తెలిపారు. వేంపాడు పిఏసిఎస్ వద్ద జరిగిన ఈకార్యక్రమంలో ఎరాజు, రామకృష్ణ, వేంపాడుగ్రామవైస్ ప్రెసిడెంట్ అయినంపూడి అప్పలరాజు స్థానిక రైతులు పాల్గొన్నారు.







# జగనన్న గోరుముద్దను పరిశీలించిన ఎంఈవో నరేష్

నక్కపల్లి, జూలై 27 ప్రభాతవార్త



నక్కపల్లి బిసి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నభోజనపధకాన్ని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కెనరేష్ పరిశీలించారు. మెనూప్రకారం వండుతున్నారా లేదా అన్న విషయంపట్ల విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. స్వయంగా రుచిచూసి సంతృప్తి వ్యక్తంచేసారు. అనంతరం పాఠశాలో అమలుచేస్తున్న టరల్ అభ్యసనా సామర్థ్యాలను అంచనావేసి రికార్డులను పరిశీలించారు. అన్నిపాఠశాలలో వెనుకబడిన విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలు ప్రణాళికలు సిద్దంగా ఉంచాలన్నారు. పఠనానైపుణ్యం పెంపొందించాలని అభ్యసనాకృత్యాలతో భోదన చేయాలన్నారు. జిల్లాఉన్నతాధికారులు పాఠశాలలు సందర్శన సమయంలో ప్రతి ఉపాధ్యాయుడు వెనుకబడిన విద్యార్థుల కోసం అమలుచేస్తున్న అంశాలను తెలియచెయ్యాలని ఎంఈవో నరేష్ పేర్కొన్నారు.







# సమస్యలపై విద్యుత్‌శాఖ ఉద్యోగుల నిరసన



పాయకరావుపేట, జూలై 27 ప్రభాతవార్త

విద్యుత్‌శాఖ ఉద్యోగులు సమస్యలపై విద్యుత్ ఉద్యోగుల జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు పాయక రావుపేటలో విద్యుత్‌శాఖ సిబ్బంది విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం వద్ద గురువారం నల్లబేడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న పర్మినెంట్ ఉద్యోగుల జీతాలు పెంచాలని కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా రాత్రిపగలు తేడాలేకుండా ఉద్యోగాలు నిర్వహిస్తూ వర్షాల సమయంలో వరదల్లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా విదులు నిర్వహించే మాకు జీతాలు కూడా కష్టానికి తగినంతగా ఇచ్చి ఆదుకోవాలన్నారు. విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగభద్రత కల్పించి ఆదుకోవాలని సిబ్బంది కోరారు. పెరిగిన పనికి భారానికి తగ్గట్టుగా పోస్టులు భర్తీచేయాలని కోరారు. విద్యుత్‌శాఖలో ఏళ్ళ తరబడి ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. బకాయి పడిన కరువు భత్యాన్ని వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో జెఏసి నాయకులు ఎల్‌నూకరాజు, సిహెచ్‌వి సత్యనారాయణ, ఎన్‌సత్యనారాయణ, వైరాజయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.







# బూత్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం



పాయకరావుపేట, జూలై 27 ప్రభాతవార్త

పాయకరావుపేట పట్టణ భూత్‌నెంబర్ 79 అలాగే 14, 15 వార్డుల ప్రాంతంలో గురువారం భూత్ ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టారు. భూత్ కన్వీనర్, టిఎన్‌యుటిసి అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సూరాసుబ్రహ్మణ్యం అధికారుల సమక్షంలో ఓటర్లదృవీకరణ విషయంపై ఇంటింటికీ వెళ్ళి పరిశీలించారు. ఓటుహక్కులేని వ్యక్తుల పేర్లు నమోదుచేసుకున్నారు. అలాగే చెల్లాచెదురైన ఓట్లపరిస్థితిపై పరిశీలించారు. ఓటుహక్కు పొందే విషయంలో ఓటర్లలో ఏర్పడిన పలుసందేహాలను నివృత్తిచేసారు. ఓటర్లు జాబితాలో సక్రమంగా పొందుపరచబడి ఉన్నాయో లేదో అన్న అంశాలపై అధికారుల సమక్షంలో పరిశీలించడం జరిగిందని భూత్‌వెరిఫికేషన్ కార్యక్రమం చేపట్టినట్లు సూరాసుబ్రహ్మణ్యం తెలియచేసారు.







# ఎఎల్ పురంలో.. జగనన్న కాలనీలో

## విద్యుత్ సరఫరా ప్రారంభించిన సర్పంచ్ సుజాత

గొలుగొండ జూలై 27, ప్రభాతవార్త



ఎఎల్ పురం జగనన్న కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విధ్యత్ లైన్లు సర్పంచ్ లోచుల సుజాత ప్రారంభించారు. మేజర్ పంచాతీలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణాలు జరుగుతన్న జగనన్న కాలనీలో అన్ని వసతులు కల్పనలో భాగంగా విధ్యత్ సౌకర్యం ఏర్పాటు చేసామన్నారు. దీంతో నిర్మాణాలకు ఏటువంటా అటకం లేకుండా ఇళ్ల నిర్మాణాలు జరగుతాయని అన్నారు. ప్రభుత్వం కాలనీలకు తాగునీరు, విధ్యుత్, రోడ్లు వసతులు సమక్చూతుందని తెలిపారు. ప్రభుత్వం పేదలకు అన్ని వసతులతో సంపూర్ణమైన ఇంటిని అందించే సదుద్ధేశంతో శరరవేగంగా వసతులు సమూర్చుతుదని సర్పంచ్ అన్నారు. లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పించే మరింత వేగవంతంగా పోంత ఇంటి కళ కలనెరవేరుతందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బుల్లి ప్రసాద్,కార్యదర్శి శ్రీనివాస్,ఇంజనీరంగ్ అసిస్టెంట్ జాన్సీ,సచివాలయం లైన్‌మెన్ నాని,జగధీష్ పాల్గోన్నారు.




# డబ్బులు వ్యవహారంలో వ్యక్తి హత్య

చోడవరం, జూలై 27, ప్రభాతవార్త

చోడవరం మండలం బెన్నవోలులో డబ్బులు వ్యవహారంలో వ్యక్తి హత్యకు గురయ్యాడు, ఇందుకు సంబంధించి చోడవరం సీఐ శ్రీనివాసరావు అందించిన వివరాలిలా వున్నాయి. చోడవరం మండలం బెన్నబోలు గ్రామానికి చెందిన పోతుమంతి పోతురాజు అనే వ్యక్తి సేనాపతి కన్నంనాయుడుకు రూ.50వేలు అప్పు ఇచ్చాడు. అప్పు తీర్చమని అడుగుతున్నా కన్నంనాయుడు తీర్చేవాడు కాదు. ఈ సొమ్ము వ్యవహారంలో తరచూ వీరిద్దరి మధ్య వాగ్వాదాలు జరుగుతూ వుండేవి. తరచూ అప్పు తీర్చమని అడుగుతున్నాడన్న అక్కస్సుతో కన్నంనాయుడు గత ఏడాది డిసెంబరు నెలలో పోతురాజుపై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. గాయాలతో చికిత్స పొందుతూ ఇటీవల పోతురాజు మృతి చెందాడని సీఐ తెలిపారు. తండ్రి మృతి చెందడానికి కారణం కన్నంనాయుడు అనే కోపంతో పోతురాజు కుమారుడు ఆంజనేయులు తట్టుకోలేక కన్నంనాయుడు కుమారుడు అప్పారావుపై కత్తితో దాడి చేసి హత్య చేశాడని వివరించారు. ఈ సంఘటనకు సంభందించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.






## యలమంచిలి గ్రామీణ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ మురళి కృష్ణ

యలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త

యలమంచిలి, అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ గురువారం ఎలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎస్పీ మురళీకృష్ణ యలమంచిలి రూరల్ పోలీస్ స్టేషన్ లోని రికార్డుల పరిశీలించి క్రైమ్ రేట్‌ని అడిగి తెలుసుకున్నారు. విజువల్ పోలీసింగ్, బీట్ బుక్కులు ఏఏ ప్రదేశాలలో బీట్లను ఏర్పాటు చేశారు వాటి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు, జాతీయ రహదారి మీద ప్రమాదాలు నియంత్రించే పనిలో భాగంగా సిబ్బందికి కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు, కొత్తపాలెంలో సమీపంలో కనుగొన్న గుర్తు తెలియని మృతదేహం సంబంధించిన అన్వేషణ నిమిత్తము కొన్ని సూచనలు ఇచ్చారు. గ్రామీణ పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పరవాడ డిఎస్పి సత్యనారాయణ, సిఐ గపూర్, రూరల్ ఎస్సై సన్నీబాబు, ట్రాఫిక్ ఎస్ఐ ఈశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గడప ముందుకే ఉచిత సేవలు తీసుకొచ్చిన ప్రభుత్వం మాదే : ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

పాడేరు, జూలై 27, ప్రభాతవార్త

ప్రజల గడప ముందుకే ఉచిత సేవలు తీసుకొచ్చిన ప్రభుత్వం తమదేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. జూలై ఒకటో తేదీ నుంచి నేటి వరకు ఈ జగనన్న సురక్ష కార్యక్రమం దిగ్విజయంగా ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఏదైనా ధృవీకరణ పత్రం లేక సంక్షేమ పథకాలు పొందని వారి కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకురావడం జరిగిందన్నారు. పాడేరు మండలం సలుగు గ్రామ సచివాలయం లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి ఆంధ్ర ప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు హాజరై టోకెన్లు జనరేట్ చేసుకున్న వారికి సర్టిఫికెట్‌లు అందచేశారు. ఇంతకుముందు విద్యార్థులకు క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటే మండల తహసిల్దార్ కార్యాలయం దరఖాస్తు చేసుకుంటే ఇచ్చేవారిని నేడు వైయస్సార్ చేయూత కార్యక్రమానికి కూడా క్యాస్ట్ సర్టిఫికెట్ అవసరం ఉంటుందని ఆ ధృవీకరణ పత్రం లేక పథకం పొందని వారు చాలామంది ఉన్నారని వారికి ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇంతకుముందు కార్యాలయాలు చుట్టూ తిరిగినా రానటువంటి సర్టిఫికెట్లను వారం రోజులుపాటు మీ వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది గృహసారథులు మీ ఇళ్లకు వచ్చి ఎవరెవరికి ఏయే సర్టిఫికెట్లు కావాలో తెలుసుకొని వారికి టోకెన్లు జనరేట్ చేసి జగనన్న సురక్ష కార్యక్రమం జరిగిననాడే అందించడం జరుగుతుందన్నారు. సలుగు సచివాలయం పరిధిలో 1169 సర్టిఫికెట్లు కావాలని టోకెన్లు జనరేట్ చేయడం జరిగిందని, వాటిలో 518 సర్టిఫికెట్లు ఈరోజే ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మిగిలిన సర్టిఫికెట్లు కూడా ఒకటి రెండు రోజుల్లో అందిస్తారని తెలిపారు. మన అవసరాల కోసం మన సమస్యల పరిష్కారం కోసం మీ పిల్లలైనా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది మీ ఇంటికే వచ్చి పరిష్కరిస్తున్న ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని తెలిపారు. ఒకపక్క సంక్షేమంతో పాటు మరోపక్క అభివృద్ధిని పథంలో నడిపిస్తున్న ప్రభుత్వం అన్నారు. సలుగు సచివాలయం పరిధిలో 12 మైలురాయి దగ్గర నుంచి ఈదురుపాలెం, దేవాపురం వరకు అధ్వానంగా ఉండే రహదారి ఈరోజు అద్భుతంగా నిర్మించడం జరిగిందనీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు. సలుగు పంచాయతీలో రెల్లమామిడి నుంచి మాలపాడు వరకు రూ.40 లక్షలు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, మాలపాడు నుంచి చీడిమెట్ట రీచ్ ఒకటి, రెండులకు రూ.80 లక్షలు, చీడిమెట్ట నుంచి కోడిచెట్టు రూ.40 లక్షలు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయయ్యాన్నారు. దాదాపు కోటి 50 లక్షలతో జీఎస్‌బి రోడ్డును నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్టు తెలిపారు.

### 32 గ్రామాలకు 13 సెల్ టవర్లు

సలుగు పంచాయతీలో పదమూడు సెల్ టవర్ ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 10 బిఎస్ఎన్ఎల్, 3 జియో టవర్లు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా గతంలో అత్యవసర సమయంలో కూడా సిగ్నల్స్ లేక ఫోన్లు పని చేయక పడ్డ ఇబ్బందులను గుర్తు చేశారు. 32 గ్రామాలకు 13 సెల్ టవర్లు మంజూరు చేయడం చారిత్రాత్మకమన్నారు. ఒక సెల్ టవర్ నిర్మాణానికి రూ.75 లక్షల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. ఇంత భారీ ఎత్తున అభివృద్ధి చేస్తూ మరోపక్క ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం నేరుగా ఇంటికి వచ్చి పనులు చేస్తున్న కొందరు తెలుసో తెలియకో ప్రభుత్వంపై లేనిపోని మాటలు ఆడుతున్నారన్నారు. మీ పరిధిలో ఉన్న సచివాలయం వ్యవస్థలను వినియోగించుకోవడం మానేసి విమర్శలు చేయడం తగదన్నారు. స్థానిక సర్పంచ్ గెమ్మిలి అప్పలకొండ, ఎంపీటీసీ చిప్పాడ మీనా, సర్పంచ్ కిళ్ళు పరమేశ్వరి, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, సర్పంచులు వంతల రాంబాబు, ఎంపీటీసీలు చిప్పాడ మీనా, లకే రామకృష్ణ పాత్రుడు, సీనియర్ నాయకులు సీదరి మంగ్లన్న దొర, గప్పాడ రాజారావు, మోద బాబురావు, కిల్లు కృష్ణ, కిల్లు రవి, వంజరంగి నూకరాజు, కొట్టగుల్లి నాగేంద్ర, అల్లాడ నగేష్, కోరాబ కృష్ణంనాయుడు, పైలస్వామి, వేమల గోపి, పసుపుల సత్యనారాయణ రొబ్బా కృష్ణారావు, దాసురి గంగరాజు, రంగసింగి రాంబాబు, రంగ సింగి ఈశ్వరమ్మ, డిప్పల అప్పారావు, గెమ్మిలి అప్పారావు, సూకూరు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితులకు తక్షణ సహాయ సహకారాలు అందించాలి : తహశీల్దార్ శ్రీధర్‌కు సిపిఎం నేతల వినతి

వి.ఆర్.పురం, జూలై 27, ప్రభాతవార్త

మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామాల్లోని వరద బాదిత ప్రజలకు ప్రభుత్వం తక్షణమే అన్ని సహాయ, సహకారాలు అందించాలని కోరుతు, గురువారం తహశీల్దార్ శ్రీధర్‌కు సిపిఎం నేతలు వినతిపత్రం అందించారు. వినతి పత్రాన్ని పరిశీలించిన తహశీల్దార్, సమస్యను ఉన్నత స్థాయి అదికారుల దృష్టికి తీసుకొని వెళ్ళి తగిన న్యాయం చేస్తానని వారికి హామి ఇచ్చారు. అనంతరం సిపిఎం నేతలు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసితుల పట్ల నిర్లక్ష ధోరణి ప్రదర్శిస్తుందని ఆరోపించారు. గడిచిన పదిరోజులుగా ఒకవైపు వరదలు, మరో వైపు భారి వర్షాలతో, ముంపు గ్రామాల ప్రజలు నరకం చవిచూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు వస్తున్నాయని, సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్ళాలని ఆదేశించిన ప్రభుత్వం, వారం గడుస్తున్నా, వరద బాధితులకు బియ్యం, పప్పులు మినహా, గుడారాలపై కప్పుకోవటానికి బరకాలు, దీపాలు వెలిగించుకోవటానికి కిరోసిన్ అందివ్వలేకపోయిందని వారు ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం పునరావాస కేంద్రాల్లోని వరద బాదితులకు నిత్యవసర సరుకులు, కూరగాయలు, కిరోసిన్, బరకాలు అందించాలన్నారు. అంతకు ముందు సిపిఎం బృందం సభ్యులు శ్రీరామగిరి తదితర ముంపు గ్రామాల్లో పర్యటించి, గుట్టలపై గుడారాలు వేసుకొని ఆశ్రయం పొందుతున్న వరద బాదితులను పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యాదర్శి పులి సంతోష్ కుమార్, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబు, సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, సోడి మల్లయ్య, వీర్ల నాగేశ్వరావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, గుండిపూడి లక్ష్మణ్ రావు, నాగేశ్వరరావు, కాంతారావు, రాజు, చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల స్వామి ఆలయానికి పైలా రూ.20 వేలు విరాళం

మాడుగుల, జూలై 27, ప్రభాతవార్త

మాడుగులలోని కొబ్బరితోట వీధిలో గల సీతారాములస్వామి ఆలయ పునర్నిర్మానికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాద రావు రూ.20 వేలు ఆర్ధిక సహాయంగా అందజేశారు. సాయంత్రం అయన ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక శోభతో మాడుగుల వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ప్రసాద్ తో పాటు అల్లూరి సీతారామరాజు యూత్ క్లబ్ సభ్యులు మండల సతీష్,పుట్టా మురళి, పి.బలరాం కే.గాటేశ్వర రావు,మాడుగుల టీడీపీ పార్టీ నాయకులు రంజిత్ వర్మ, కొట్నాల త్రినాథ్, పుప్పాల రమేష్, భీమర శెట్టి పైడినాయుడు, ఆడిటర్ మూర్తి, కోడూరు సూరిబాబు, జొన్నపల్లి రమేష్, సిహెచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ వాటర్ స్కీం కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సిఐటియు డిమాండ్

పాడేరు, జూలై 27, ప్రభాతవార్త

గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ త్రాగునీరు సరఫరా విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గురువారం పాడేరు గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ కార్యనిర్వహక ఇంజనీరు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఏళ్ల తరబడి గ్రామీణ ప్రాంతంలో నీటి సరఫరా చేస్తున్న కార్మికులను థర్డ్ పార్టీ కాంటాక్ట్‌లో పనిచేస్తున్నారని వేతనం నెలకు నాలుగు వేల నుండి 9000 వరకు చెల్లిస్తున్నారని చెల్లిస్తున్నారు. ఈ వేతనం కూడా వివిధ పథకాలు ద్వారా చెల్లిస్తున్నారు. వీరికి ప్రభుత్వం గుర్తింపు లేదు పని మాత్రం అధికారులు చేయించుకుంటున్నారు. జగన్ ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని ఆర్డబ్ల్యూఎస్‌లో పనిచేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని బకాయి పడ్డ వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఇంజనీర్ వారికి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ వర్కర్స్ యూనియన్ నాయకులు. గోపి, పి. శంకర్రావు, ఎస్ ప్రసాదరావు, 11 మండలాల నుండి కార్మికులు పాల్గొన్నారు.

## ఓటర్ సర్వే చేయని బిఎల్ఎలపై చర్యలు తీసుకోవాలని డిఆర్డిఓకు ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి అయ్యన్న

నర్సీపట్నం, జూలై 27, ప్రభాతవార్త

ఓటర్ సర్వే చేయని బిఎలీలపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం అనకాపల్లి డిఆర్డిఓకు ఫిర్యాదు చేశారు. తెలుగుదేశం నాయకులతో కలిసి వెళ్లి జూలై 21 నుండి ఓటర్ సర్వే మొదలైన వేటికి కొంతమంది బిఎల్ఎలు బూత్లకు వెళ్లి ఓటర్ సర్వే. చేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ జూలై 21 నుండి ఓటర్ సర్వే మొదలైన నేటికీ కొన్ని బూతుల్లో ఓటర్ సర్వేకు బిఎల్ రాకపోవడంపై ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కొంతమంది బిఎల్ఎలు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, కొంతమంది ట్యాబ్‌లో నమోదు చేయకుండా మాన్యువల్‌గా నమోదు చేస్తున్నారన్నారు. కొంతమంది బిఎల్వోలు రోజుకు 3,5,10, 20 ఓట్లు సర్వే చేస్తున్నారని, ఇలాగైతే ఎప్పటికి అవుతుందని వీరందరికీ సరైన గైడెన్స్ ఇచ్చి ఆగస్టు నాటికి సర్వే పూర్తి చేసే విధంగా చూడాలని, కోరామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా సెక్రటరీ లాలం కాశీనాయుడు, మల్ల సురేంద్ర, మాకవరపాలెం మండలం పార్టీ ప్రెసిడెంట్ ఆర్.వై.పాత్రుడు, సీనియర్ నాయకులు అల్లు స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో అపోహలు నమ్మవద్దు.. రోడ్డు విస్తరణ జరిగి తీరుతుంది : కమిషనర్ కనకారావు

నర్సీపట్నం, జూలై 27, ప్రభాతవార్త

నర్సీపట్నం రోడ్డు విస్తరణలో భాగంగా ప్రభుత్వం నుండి 80 అడుగులుకు జీవో వచ్చిందని పుకార్లు షికారు చేస్తుండటంతో నర్సీపట్నం పురపాలక సంఘం కమిషనర్ కనకారావు వివరణ ఇచ్చారు ఎట్టి పరిస్థితుల్లోని 90 అడుగులకు తగ్గేది లేదని తెలిపారు. ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ భవన యజమానులు గృహాలకు వెళ్లి వారిని కలిసి రోడ్లు విస్తరణకు సహకరించాలని కోరగా వారు 90 అడుగులకు అంగీకారం తెలిపారని కోర్టుకు వెళ్లిన వారిని కూడా ఒప్పిస్తున్నామని ఎమ్మెల్యే గణేష్ తెలియజేశారన్నారు. వారికి టిడిఆర్ బాండ్లు మంజూరు చేస్తామని అన్నారు. టిడిఆర్ బాండ్లకు అంగీకరించకపోతే కలెక్టర్ వారికి ఫైలు పెట్టి ల్యాండ్ ఎక్విజేషన్ ద్వారా వంద అడుగుల రోడ్డు విస్తరణకు నిర్ణయం తీసుకుంటామని ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డు విస్తరణ ఆగిపోయే పరిస్థితి లేదని తెలిపారు. 100 అడుగులు విస్తరణ జరిగితే నష్టపోతున్న భవన యజమానులు క్యాష్ రూపంలో నష్టపరిహారం చెల్లిస్తామని కమిషనర్ తెలిపారు. అపోహలు నమ్మవద్దని రోడ్డు విస్తరణ కచ్చితంగా జరుగుతుందని తెలిపారు. భవన యజమానులలో ముఖ్యుడైన వర్తకుడు సుతాపల్లి శ్రావన్ ఇచ్చిన సమాచారం మేరకు ఎమ్మెల్యే స్థాయి తగ్గించుకొని భవన యజమానుల గృహాలకు వెళ్లి రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరడం చేస్తున్నారని. అలాచేయవద్దని రిక్వెస్ట్ చేశామని మాకు కూడా బాధ్యత ఉండటమే మీకు గౌరవించి అందరి చేత అంగీకారం పత్రాలు అందించేటట్టు మన ఎమ్మెల్యేకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. దీంతో కోర్టుకు వెళ్లిన వారు కేసులు వెనక్కు తీసుకుంటారని సమాచారం ఈ పరిణామంతో రోడ్డు వెడలకు ఆటంకాలు తొలగినట్టేనని అంటున్నారు.

## యలమంచిలిలో జగనన్న సురక్ష కార్యక్రమం

యలమంచిలి, జూలై 27, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో 22, 23వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని కొక్కిరాపల్లి సచివాలయం కార్యాలయం ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు, మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, డీసీసీబి మాజీ చైర్మన్




సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వి. రమణమూర్తి రాజు మాట్లాడుతూ ప్రజా ప్రయోజనాల కోసం జగనన్న సురక్ష కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యాలయం చుట్టూ తిరిగి అవసరం లేకుండా వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేశారని ఈ వ్యవస్థ ద్వారా 90 శాతం మంది మహిళలకు ఉపాధి లభించిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష ద్వారా దీర్ఘకాలంగా ఆఫీసులు చుట్టూ తిరిగే పని లేకుండా సత్వరము ధృవపత్రాలను అందించే మహత్తర కార్యక్రమమని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు పూర్తయిన ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, గుప్త, కమిషనర్ వీరయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, యలమంచిలి వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు ఎర్రయ్య దొర, 21వ వార్డు కౌన్సిలర్ గొర్ల సంధ్య, గొర్ల వెంకట్ వైసీపీ నాయకులు పిల్ల త్రినాథ్ బాలిక ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ చైర్మన్ గంధం శివ, దాసరి కుమార్ కోడిగుడ్ల రమణ, రెవెన్యూ సిబ్బంది సచివాలయ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## ఐసిఐసిఐ ప్రుప్రొటెక్ట్ ఎన్‌గెయిన్‌ను విడుదల చేసిన ఐసిఐసిఐ

జగదాంబ, జూలై 27, ప్రభాతవార్త

ఐసిఐసిఐ ప్రుడెన్సియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ కుటుంబానికి ఆర్థిక భద్రతను అందిస్తూ వార్షిక ప్రీమియం కంటే 100 రెట్లు అధికంగా జీవితకాల కవరేజీని అందిస్తుంది. దీర్ఘకాలిక సంపదను నిర్మించడంలోను, ఆర్థికలక్ష్యాలను సాధించడంలో సహాయపడుతుంది. ప్రమాదవశాఆత్తు మరణం, ప్రమదం కారనంగా శాశ్వత వైకల్యం నుండి రక్షణను అందిస్తుంది. సున్నా ఖర్చుతో రాబడిని పెంచడానికి ఈక్విటీ, డెట్ మధ్యప్రీమియం కేటాయింపులో అపరిమిత మార్పులుచేసే సౌలభ్యం వినియోగదారులకోసం సాధారణ కొనుగోలుప్రక్రియ. ఇది సమగ్ర జీవిత భీమా కవరేజి అందిస్తుంది. ఈ పథకం వార్షిక ప్రీమియం కంటే 100 రెట్లు ఆప్షన్‌లను అందించడం ద్వారా కస్టమర్‌లు గరిష్ట రాబడిని పొందేలా చేసు_ంది. సర్వైవల్ సమయంలో గణనీయమైన మొత్తంలో నగదు పొందేలా ఇది తోడ్పడుతుంది. 45 ఏళ్ళలోపు కస్టమర్‌లు శారీరక వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదని ఐసిఐసిఐ ప్రుడెన్సియల్ లైఫ్ ఇనూ స్యూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ శ్రీమిత్‌పాల్టా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## స్థాయీ సంఘ సమావేశంలో అన్ని అంశాలు ఆమోదం

7వ పేజీ తరువాయి

కోట్లు ఆమోదం తెలిపారన్నారు. రెవెన్యూ విభాగానికి చెందిన లీజుల పొడిగింపుతో పాటు తదితర అంశాలను ఆమోదించారన్నారు. ఈ సమావేశంలో స్థాయి సంఘం సభ్యులతో పాటు పట్టణ ప్రణాళికాధికారి సునీత, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్ డిసి (రెవెన్యూ ఫణిరాం కార్యదర్శి నల్లనయ్య జోనల్ కమిషనర్ సింహాచలం, సిటీ వెటరినరీ డాక్టర్ కిషోర్ ఏఎంఓహెచ్లు డాక్టర్ రాజేశ్, డాక్టర్ సునీల్, పరిపాలనా విభాగం ఏ ఒ పద్మజ, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉలిక్కిపడ్డ విశాఖ

7వ పేజీ తరువాయి


అప్పటికే కిరణ్ మరణించినట్టుగా గుర్తించారు. హతుడు కిరణ్‌పై దాడికి దిగిన వారెవరో తెలియాల్సి ఉంది. ఏకారంణం చేత ఈ ఘాతుకానికి ఒడిగట్టారో తెలియడం లేదని స్థానికులు అంటున్నారు. ఫోర్త్‌టౌన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు. సిఐ శ్రీనివాసరావు నేతృత్వంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## కంపెనీ బలమైన పనితీరు మూడురెట్లు పెరిగిన ఈబిఐటిడిఏ

జగదాంబ, జూలై 27, ప్రభాతవార్త

అమెరికా కార్యకలాపాలతో వ్యాక్సిన్ ఒప్పందంతో వ్యాపార కార్యకలాపాలను పునరుద్ధరించాలని వోక్హార్ట్ లిమిటెడ్ లక్ష్యంగా వివరించారు. 2023 నాలుగో త్రైమాసికంలో కంపెనీ బలమైన పనితీరు 3రెట్లు పెరిగిందని వివరించారు. యుఎస్ వ్యాపార పునర్నిర్మిణంతో 12 మిలియన్ డాలర్ల వార్షిక ఆదా అవుతుందని కంపెనీ అంచనా .సామర్థ్యాన్ని రిజర్వ్ చేయడానికి 10 మిలియన్ పౌండ్లను విరాళంగా పొందింది. 15 సంవత్సరాలలో 150 మిలియన్ డోస్‌లు ,2023నాలుగో త్రైమాసికంలో ఆదాయం ఏడుశాతం వృద్ధితో రూ.710 కోట్లకు, ఇబిఐటిడిఏ మూడు రెట్లుపెరిగి రూ.47కోట్లకు చేరాయి.







## మంత్రి అమర్నాథ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం భేటీ

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

మాజీ మంత్రి కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌తో భేటీ అయ్యారు. మింది లోని మంత్రి అమర్నాథ్ క్యాంపు కార్యాలయంలో గురువారం సాయంత్రం వీరి మర్యాదపూర్వక కలయక జరిగింది. ఈసందర్భంగా గుడివాడ కుటుంబంతో తనకున్న స్నేహ బంధాన్ని ముద్రగడ ఈసందర్భంగా ప్రస్తావించారు. గుడివాడ అప్పన్న సమకాలికులుగా ముద్రగడ పని చేశారు. భేటీ అనంతరం మంత్రి అమర్నాధ్ ముద్రగడను సత్కరించారు ఈ భేటీలో తోట రాజీవ్ గుడివాడ అప్పల రామ్మూర్తి గుడివాడ లతీష్ తదితరులు పాల్గొన్నారు.







































## గీతం ఎంబిఎ, బిబిఎ, బికామ్ కోర్సులలో ప్రవేశాలు

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ బిజినెస్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ , బిబిఎ, బికామ్ కోర్సులలో ప్రవేశాలకు గాను విశాఖ ప్రాంగణంలో అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్ భద్ర తెలిపారు. ఎంబిఎలో మార్కెటింగ్ ఫైనాన్స్ ఆపరేషన్స్ సప్లైచెన్ మేనేజ్‌మెంట్ హ్యూమన్ రీసోర్సెస్, బిజినెస్ ఎనలిటిక్స్ ఇంటర్నేషనల్ బిజినెస్ స్పెషలైజేషన్‌లను ఆఫర్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిగ్రీలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణలైనవారు ధరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. దీనితో పాటు బిబిఎ మరియు బికామ్ కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 28వ తేదీలోగా గీతం అడ్మిషన్ టెస్ట్-2023 కు ధరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు అందజేస్తామన్నారు. పూర్తి వివరాలకు గీతం వెబ్ సైట్ ను సందర్శించ వలసిందిగా కోరుచున్నాము.

## గుడ్ లైఫ్ ఫెస్ట్ పేరుతో క్రోమా రాయితీలు

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

వర్షాల ప్రారంభంతో క్రోమా తన మాన్ సూన్ ప్రచారం గుడ్ లైఫ్ ఫెస్ట్‌ను ప్రారంభించినట్లు ప్రకటించింది. విస్తృత శ్రేణి గృహోపకరణాలపై అనేక ఆఫర్లు తగ్గింపులను ఈ ఫెస్ట్ ఈ ఫెస్ట్ తీసుకురావడం ద్వారా అందరికీ సౌకర్యవంతమైన ఆహ్లాదకరమైన వర్షాకాలాన్ని నిర్ధారిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. వాషింగ్ మెషీన్లు వాటర్ ప్యూరిఫైయిర్లు ఎయర్ ఫ్రైయిర్లు ఓటిజిలు, మైక్రోవేవ్‌లు, కెటిల్స్ మరెన్నో రకాల గృహోపకరణాలపై వినియోగదారులకు క్రోమా 50శాతం వరకు తగ్గింపు అందిస్తున్నారు. 250ప్లస్ వాషింగ్ మేషీన్లు పై గరిష్టంగా 12నెలల వరకూ ఈఎంఐ, మార్ఫీ ఓటీజీ పై 50శాతం వరకు తగ్గింపు ఉన్నాయి అన్నారు.



## దాసరివీధి డ్రైనేజ్‌ను శుభ్రం చేయించిన కార్పొరేటర్ పులి లక్ష్మీభాయి

గాజువాక, జులై27, ప్రభాతవార్త

తను ఎన్నికైన దగ్గర నుండి దాసరివీధి ప్రజలు ఎదుర్కొంటున్న ఈ డ్రైనేజ్ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నాను అని దానిని త్వరలోనే పూర్తి చేస్తాను అని స్థానిక హెల్త్ ఆఫీసర్‌తో కలిసి డ్రైనేజీను క్లియర్ చేస్తున్న సందర్భంలో కృతజ్ఞతలు తెలియజేయడానికి అక్కడికి వచ్చిన స్థానికులతో 75వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి పులి లక్ష్మీభాయి వెంకటరమణారెడ్డి అన్నారు. తాము వాట్సప్ యాప్ ద్వారా సమస్యను దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించి శానిటేషన్ సిబ్బందిని పంపించి సమస్య పరిష్కారం చేసినందుకు స్థానికులు కార్పొరేటర్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## 65వ వార్డులో ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ సుడిగాలి పర్యటన

గాజువాక, జులై27, ప్రభాతవార్త




జీవీఎంసీ 65వ వార్డు బాపూజీకాలనీ ఎంపీపీ గవర్నమెంట్ స్కూల్‌కి గ్రౌండ్ కేటాయించమని స్కూల్ ఎంఈఓ, హెడ్ మాష్టార్, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, కార్పొరేటర్ కేబుల్‌మూర్తికి అభ్యర్ధించారు. వారి అభ్యర్ధన మేరకు ఎమ్మెల్యే లిఖిత పూర్వకంగా జిల్లా జాయింట్ కలెక్టర్ స్పందించి గురువారం ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్‌ని పెదగంట్యాడ ఎమ్మార్వో రమాదేవి స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మద్దాల అప్పారావు, మొదలవలస లోకనాధ్‌రావు, రూప, గొల్లపల్లి రాంబాబు, అన్నాజీ, గోవింద, లక్ష్మీ, సచివాలయ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కూలిన పంటకాలువ వంతెన

### 1500ఎకరాల ఆయకట్టుకు సాగునీరు బంద్

కొయ్యూరు, జూలై27, ప్రభాతవార్త



గతకొన్నేళ్లుగా శిధిలావస్థలో ఉన్న మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం గ్రామదరిలోని పంటకాలువ వంతెన ఎట్టకేలకు కూలిపోయింది. దీనితో దొడ్డవరం, తాళ్లపాలెం, మర్రివాడ, చీడిపాలెం తదితర గ్రామాలకు చెందిన సుమారు 1500ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందని పరిస్తితి ఏర్పడింది. ఈ వంతెన శిధిలావస్థలో ఉండగా మరమ్మతులు చేయించాలని ఆయకట్టుప్రాంత రైతులు పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నపాలు చేస్తూ వస్తున్నారు. అయితే దీనిని మరమ్మతులు చేయించడానికి ఎటువంటి చర్యలు జరగలేదు. ఎట్టకేలకు ఇది కూలిపోవడంతో సాగునీరు వృధగా క్రిందికి పోతోంది. మని ఇప్పుడైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెనను నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

### రైతులపై ప్రభుత్వనిర్లక్ష్యం తగదు ...

రైతుప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం కాదని, రైతుల సమస్యలపట్ల స్పందించాలని మండలజనసేన నేతలు విమర్శిస్తున్నారు. మండలంలోని దొడ్డవరంలోని పంటకాలువ వంతెన కూలిపోవడంతో రైతులు సాగునీరులేక దిక్కుతోచని స్తితిలో ఉన్నారని వారికి పరిష్కారం చూపాలని జనసేననేతలు సాగినబుజ్జిబాబు, గూడెంలక్ష్మణ్, గోకిరిశ్రీను, వాసంసాయిబాబు, సెగ్గెభావన సాయి జయంతి, కారంగినవీన్ డిమాండ్ చేస్తున్నారు.

## ఓటరు సవరణ సర్వే నిర్ధిష్టంగా సాగాలి : ఆర్‌డిఓ హెచ్‌డి జయరాం

గొలుగొండ జూలై 27,ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న ఓటరు జాభితా సవరణ సర్వే నిర్ధిష్టంగా జరిగేలా సిబ్బంది పనిచేయాలని నర్సీపట్నం అర్‌డిఓ హెచ్‌డి జయరాం సూచించారు. జోగంపేటలో అయన ఓటరు సవరణ సర్వేను సరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేసారు. నిష్పక్షపాతంగా సవరణ సర్వే సాగించి సమగ్రమైన జాభితా రూపొందించాలని అన్నారు. అక్కడ జరుగుతున్న సర్వేను పరిశీలించి అప్పటికే పూర్తి అయిన ఇళ్ళవెల్లి ఓటర్లుతో మాట్లాడారు. సర్వేపై అభిప్రాయాలను కోరారు. ఏలా జరుగుతుంది సర్వే ఓటర్లు సంతృప్తి చెందారా అంశాలపై అరాతీసారు. డివిజన్‌లో అన్ని పోలింగ్ బూత్‌ల పరిదిలో సర్వే కోనసాగుతుదని అభ్యంరాలు ఉంటే తెలియజేయవచ్చు అన్నారు. ఈ సర్వేల్లో చనిపోయిన ఓటర్లు తెలగింపు చేపడతామని కుటుంబ సభ్యుల అభిప్రాయం మేరకు సవరణ చేస్తామన్నారు. అయన వెంట తాహశీల్ధార్ జి అనందరావు,జోగంపేట సచివాయల విఅర్ఓ గోవర్ధన్ సిబ్బంది పాల్గోన్నారు.

## పీఎం కిషాన్ సమవృద్ధి కేంద్రంలో రైతులకు ఎరువులు అందజేత

చోడవరం, జూలై 27, ప్రభాతవార్త



చోడవరంలో ప్రధానమంత్రి కిషాన్ సమవృద్ధి కేంద్రంలో సల్ఫర్ యూరియా మరియు రైతు లకు కిషాన్ సమ్మాన్ నిధి విడుదల చేశారు. పీఎస్‌పేట రోడ్డులో కోర్మండల్ ఫర్టిలైజర్ స్టోర్స్ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మి ప్రసన్న కుమార్ స్టోర్ మేనేజర్ కిషోర్ కుమార్, చోడవరం పావని మరియు అసెంబ్లీ ఇంఛార్జి కందర్ప రమణ మూర్తి మండల అధ్యక్షులు బుద్ద అమర్నాధ్, దేవర పల్లి చంటి, గొర్లె నర్సింగరావు నాగులాపల్లి సత్యారావు మరియు రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

























































# పాడేరు డివిజనల్ విద్యుత్ కార్యాలయం వద్ద విద్యుత్ ఉద్యోగులు భోజన విరామం సమయంలో ధర్నా






పాడేరు,జూలై 27.ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జెఎసి కార్యచరణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు పాడేరు డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్నం భోజన విరామం సమయంలో విద్యుత్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు గురువారం, శుక్రవారాల్లో మధ్నాహ్నం భోజన విరామం సమయంలో ఉద్యోగులు డిమాండ్లు పరిష్కరించాలని నిరసిస్తూ ధర్నా చేపట టడం జరుగుతుందని ఇందులో భాగంగా తొలిరోజు ధర్నా నిర్వహించామన్నారు. అలాగే 31వ తేదీన స్వతంత్ర్య సమరయోధుల విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించడం, ఆగస్టు 1వ తేదీన సర్కిల్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకూ మాస్ ర్యాలీ నిర్వహించడం, ఆగస్టు 2వ, 3వ తేదీల్లో రిలే నిరాహారదీక్షలు, 4వతేదీ, 5వ తేదీ, 7వ తేదీన వర్కు టూరూల్, ఆగస్టు 8వ తేదీన విజయవాడ విద్యుత్ సౌధ వద్ద మహా ధర్నా, 8వ తేదీన డిపార్ట్‌మెంటల్ సిమ్స్ హాండింగ్ ఒవర్, 10వ తేదీన నిరవధిక సమ్మె విద్యుత్ ఉద్యోగులు చేపట్టనున్నామని తెలియజేసారు. పాడేరులో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జెఎసి నాయకులు సిహెచ్ త్రిమూర్తులు, పి.సింహాచలం, డి.శ్రీనివాసరావు, సిహెచ్ రమణ, జెఎఎ రామకృష్ణ, డివిజన్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.




## అర్చకుల అవగాహన సదస్సు




పాడేరు,జూలై 27,ప్రభాతవార్త

పాడేరు శ్రీ త్రిలింగేశ్వర స్వామి దేవాలయంలో అర్చకుల అవగాహన సదస్సు అల్లూరి జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షులు కూడా రామకృష్ణ పరమహంస ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని దేవాలయాల్లో గుడి గుడికి అర్చక సమాఖ్య వెళ్లి ఆలయాల ఆస్తులు పరిరక్షణ, ధూపదీప నైవేద్యం అర్చకుల సంక్షేమమే ధ్యేయంగా వైఎస్ జగన్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే గుడిగుడికి అర్చక సమాఖ్య వాల్‌పోస్టర్‌ను



అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




## జలదిగ్బంధంలో చిక్కుకున్న విలీన మండలాలు

**పెరుగుతున్న శబరి-తగ్గుతున్న గోదావరి -పునరావాస కేంద్రాలకు తరలుతున్న ప్రజలు -నీట మునిగిన రెండు జాతీయ రహదారులు -నిలిచిపోయిన రాకపోకలు**




చింతూరు జూలై26 ప్రభాతవార్త

గోదావరి, శబరి నదుల ఉగ్రరూపంతో చింతూరు భద్రాచలం మధ్య రెండు జాతీయ రహదారులు యన్.హెచ్.30, యన్.హెచ్ 326 నీటమునిగాయి. దాంతో రహదారి సౌకర్యం లేక ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. బుధవారం రాత్రి భద్రాచలం వద్ద 51.2అడుగులకు చేరుకున్న గోదావరి నీటి మట్టం క్రమంగా తగ్గుతూ గురువారం రాత్రి 9గం॥47 అడుగులకు చేరింది. దాంతో రెండవ ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం 40 అడుగులు దాటింది. చింతూరు నుంచి ఒరిస్సాను కలిపే జాతీయ రహదారి యన్.హెచ్ 326 పూర్తిగా మునిగిపోయింది. రెండు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచి పోయాయి. భద్రాచలం నుంచి నెల్లిపాక మార్గంలో వెంకటరెడ్డి వద్ద జాతీయ రహదారి యన్.హెచ్.30 గోదావరి వరద నీటిలో మునిగి పోగా భద్రాచలం నుంచి కూనవరం. వి.ఆర్.పురం, నెల్లిపాక, చింతూరుకు రహదారి సౌకర్యం లేకుండా పోయింది. చింతూరు మండలం చట్టి వద్ద, చింతూరు మండలం వీరాపురం వద్ద జాతీయ రహదారి నీటమునిగి పోవటంతో చింతూరు నుంచి ఛత్తీస్‌ఘడ్ వెళ్ళే మార్గం లేకుండా పోయింది. గోదావరి, శబరి నదులు ఉధృతితో కూనవరం వద్ద శబరి నది వంతెనపై లాంచీలను లంగరు వేశారు. అంటె వరద ఏ స్థాయిలో ప్రవహిస్తుందో అర్ధం చేసుకోవచ్చు. శబరి నది వరద పోటుతో చింతూరు నుంచి అన్ని మార్గల్లో రహదారులని నీటమునిగి నాలుగు మండలాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయ. భద్రా చలం వద్ద గోదావరి తగ్గుముఖం మట్టినా మళ్ళి పెరుగుతుంది అన్న ప్రచారంతో ముందస్తు జాగ్రత్త చర్యలతో భాగంగా లోతట్టు ప్రాంతల ప్రజలు పునరావాస కేంద్రాలకు తరలిపోతుం డగా, కొందురు ఎగువ ప్రాంతాల్లో గుడారాలు ఏర్పాటు చేసు కుంటున్నారు. ప్రస్తుతానికి వరద ముంపు తప్పినా ఆగస్టు నెలలో ఎట్టాగు మునగక తప్పదు అనే ఆలోచనలో ఉన్నారు ముంపు ప్రాంతాల ప్రజలు. ఎక్కడ చూసినా పగలు, రాత్రి తేడా లేకుండా ఎవరికి తోచిన రీతిలో వాళ్ళు సామాన్లు సర్దుకోవటం, ఎగువ ప్రాంతాలకు తరలి వెళ్ళే దృశ్యాలే కనిపిస్తున్నాయి. ఇది



ఇక్కడి తాజా పరిస్థితి. అయితే శబరి ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల్లో పెద్దగా వరద నీరు లేకపోవటం కాస్త ఊరట కలిగించే అంశం. శబరి నదికి ప్రస్తుతం కొనసాగుతున్న వరద ఉధృతి మరో రెండు రోజులు కొనసాగితె వందలాది గ్రామాలు నీటమునిగే ప్రమాదం మాత్రం పొంచి ఉంది. దాంతో అధికారులు సైతం అప్రమత్తమై ముందస్తు జాగ్రత్త చర్యలకు శ్రీకారం చుడుతున్నారు.
















### శ్యామ్ సంగ్ తన ఐదవతరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గ్యాలెక్సీజెడ్ ఫ్లిఫ్ 5, ఫోల్డ్ 5 విడుదల

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

శామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ నేడు తన ఐదవ తరం గెలాక్సీ ఫోల్డబుల్స్ గెలాక్సీ జెడ్ ఫిప్ 5, గెలాక్సీ ఫోల్డ్ 5లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇండస్ట్రీ లీడింగ్ ఫారమ్ కారకాలు సొగసైన కాంపాక్ట్ డిజైన్ లు లెక్కలేనన్ని కస్టమైజేషన్ ఎంపికలు శక్తివంతమైన పనితీరుతో ప్రతి వినియోగదారునికి ప్రత్యేక అనుభవాలను అందిస్తాయి. ఫ్లెక్స్ కామ వంటి అసాధారణ కెమెరా అన్‌లాక్ చేస్తాయి. వినూత్న సాంకేతికత ద్వారా మా వినియోగదారుల అవసరాలను తీర్చడంలో మా నిబద్ధతను నిరూపించే సరికొత్త పరికరాలు అని పేర్కొన్నారు. శామ్‌సంగ్ గెలాక్సీ రెండూ నీటి నిరోధకత కోసం ఎపిఎక్స్8 మద్దతు కలిగి ఉండగా ఆర్మర్ అల్యూ మినియమ్ ఫ్రేమ్ లు డ్యామేజ్ ప్రొటెక్షన్ కోసం గొరిల్లా గ్లాస్ విక్టస్ 2తో మరింత మన్నికగా ఉండాలా పలు జాగ్రత్తలు తీసు కున్నారు. మల్టీ విండో యాప్ కంటిన్యూటీ నుంచి టాస్కబార డ్రాగ్ డ్రాప్ థర్డ్ పార్టీ యాప్‌ల ఆస్టిమైజేషన్‌తో సహా అనేక రకాల ఫీచర్‌లకు పరిణామం చెందుతూ దృఢమైన పెద్ద స్క్రీన్ అనుభవం ద్వారా రోజువారీ ఉత్పాదకతను మార్చడంలో అగ్రగామిగా ఉంది.















26 JULY TERA without pg number.qxp:26 JULY TERA without pg number.qxd 1/1/02 6:24 AM Page 1



# కేథరిన్ థెరిసా, సందీప్ మాధవ్ కొత్త చిత్రం

'ఓదెల రైల్వేస్టేషన్'న దర్శకుడు అశోక్‌తేజ దర్శకత్వంలో రూపొందుతున్న నూతన చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. పాపులర్ హీరోయిన్ కేథరిన్ థెరిసా హీరోయిన్ గా జార్జిరెడ్డి, వంగవీటి చిత్రాల హీరో సందీప్ మాధవ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రాన్ని కేసీఆర్ ఫిలిమ్స్, శ్రీమహా విష్ణు మూవీస్ బ్యానర్లపై దావులూరి జగదీష్, పల్లి కేశవరావు నిర్మిస్తున్నారు. గురువారం జరిగిన ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.. హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన తొలిసన్నివేశానికి ప్రముఖ




దర్శకుడు సంపత్‌నంది క్లాప్ ఇచ్చారు. సి.కళ్యాణ్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రసన్నకుమార్, జెమిని కిరణ్ గౌరవ దర్శకత్వం వహించారు.. అనంతరం దర్శకుడు మాట్లాడుతూ, కథ వినగానే నిర్మాత, హీరో, హీరోయిన్లు ఎంతో ఆసక్తి చూపించారని అన్నారు. ఓదెల రైల్వేస్టేషన్‌కు పదిరెట్లు అద్భుతంగా ఈసినిమా ఉంటుందన్నారు.. చిత్ర సమర్పకులు సోమ విజయప్రకాష్ మాట్లాడుతూ ఇంతవరకు నేను వినని సస్పెన్స్ థ్రిల్లర్ అని అన్నారు.. నిర్మాతల్లో ఒకరైన పల్లి కేశవరావు మాట్లాడుతూ,కొంత విరామం తర్వాత నిర్మాతగా ఈసినిమా చేస్తున్నానని అన్నారు. మంచి టీంతో పనిచేస్తున్నామని తెలిపారు. చిత్రీకరణ పూర్తయ్యేవరకు కంటిన్యూ షెడ్యూల్ ఉంటుందన్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతలుగా రొంగల శివశంకర్, గౌటీ హరినాథ్ వ్యవహరిస్తున్నారు.

# కథ వినగానే కొత్త కాన్సెప్ట్ అన్పించింది: బ్రహ్మాజీ

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.. రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నప రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం ఈనెల 29న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఇందులో నటించిన ప్రముఖ సీనియర్‌నటుడు బ్రహ్మాజీ మీడియాతో మాట్లాడారు. మామూలుగా నేను కొత్తగా చేసే పాత్రలు రావు, ఎందుకంటే రకరకాల పాత్రలు చేసి ఉన్నాను.. కానీ ఇందులో మాత్రం నిజంగానే ఓ కొత్త క్యారెక్టర్ దొరికింది.. ఓల్డ్‌సిటీలో ఉండే లాయర్..ఉర్దూ, తెలుగు మిక్స్ చేసి మాట్లాడే ఓ క్యారెక్టర్ .విడాకుల స్పెషలిస్ట్ లాయర్ గా ఇందులో కన్పిస్తాను.. మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా షూటింగ్ టైంలోనే నిర్మాత అప్పిరెడ్డి ఈ కథ చెప్పారు. ఓ కొత్త దర్శకుడు కథను చెప్పాడు విను అని అన్నారు. సలహా చెప్పండి అని అడిగారు. కాన్సెప్ట్ కొత్తగా అన్పించింది. బాగుందని అన్నాను.. పుష్ప2 షూటింగ్‌లో రాత్రి పూట బన్నీ ఈ ట్రైలర్‌నుచూసి నా దగ్గరకు వచ్చి ప్రశంసించాడు. ఇంటర్వ్యూల్లో సినిమాల గురించి తక్కువగా మాట్లాడుకుంటాం..



కానీ సినిమాల గురించి నేనేమీ సలహాలు ఇవ్వను.. అందిరిలా సినిమాలు చేస్తే ఏముంటుంది.. కొత్తగా ప్రయత్నించు అని మాత్రం చెబుతుంటాను.. డిఫరెంట్ పాత్రలు ఎంచుకోమని చెబుతాను.. అదే బెటర్ ఆప్షన్.. సోషల్ మీడియాను ఎంతో సరదాగా తీసుకుంటాను..నేను సీరియస్‌గా తీసుకోను. నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని ప్రయత్నిస్తాను..భీమ్స్ మంచి సంగీతం అందించారు.. మహేష్‌బాబు గుంటూరు కారం, ప్రభాస్ సలార్, బాలయ్యగారి భగవంత్ కేసరి, ఊరి పేరు భైరవకోన, నాగశౌర్యతో ఓ సినిమా ఇలా చాలానే ఉన్నాయి. ప్రభాస్ సలార్ సినిమాలో కొత్త క్యారెక్టర్ చేస్తున్నాను. రెండో పార్ట్‌లోనూ ఎక్కువగా కన్పిస్తాను.




# 'భోళాశంకర్' ట్రైలర్‌ను రిలీజ్ చేసిన రామ్‌చరణ్

మెగాస్టార్ చిరంజీవి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్' మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రం మెగా మాసీవ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. టీజర్ నుంచి పాటల వరకు సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ ఎలిమెంట్‌తో ఆకట్టుకున్న మేకర్స్ గురువారం థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. కోల్‌కతాలోని ఆందోళనకర పరిస్థితుల్లో ఆసక్తికరమైన నోట్‌తో ప్రారంభమైంది. చాలా మంది యువతులు కిడ్నాప్ అవుతారు. వారి పేరెంట్స్, పోలీసులు భయాందోళనలో ఉంటారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కిడ్నాప్‌ల వెనుక ఉన్న సూత్రధారిని పోలీసులు కనుగొనలేకపోయారు.. అపుడు భోళాశంకర్ నేరస్తుడిని పట్టుకోవటానికి అమ్మాయిలను రక్షించటానికి వస్తాడు.. సీరియస్‌గా ప్రారంభమైన కథనం ఒకదాని తర్వాత ఒక ప్రధాన పాత్రల ప్రవేశంతో వినోదాత్మకంగా మారుతుంది.. చిరంజీవి వింటేజ్ అవతార్‌లో కన్పించి తన మాస్ పవర్‌ను మరోసారి చూపించారు. యాక్షన్‌తోపాటు వినోదాత్మక సన్నివేశాల్లో కూడ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నారు. డిఫరెంట్ సీన్స్‌లో రాజశేఖర్, పవన్‌కల్యాణ్‌లను మెగాస్టార్ అనుకరిస్తూ కన్పించటం ఆసక్తికరంగా ఉంది..తమన్నాభాటియా లాయర్‌గా, కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా , సుశాంత్ అమె బాయ్‌ఫ్రెండ్‌గా కన్పించారు. అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'పెదకాపు-1' నుంచి 'చనువుగా..' గీతం



దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల తన సినిమాల్లో ప్లజంట్ ట్యూన్‌లు ఉండేలా చూసుకుంటారు.. ఇపుడు ఆయన దర్శకత్వంలో విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం పెదకాపు1లో కూడ బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి.. సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండను అందించిన ద్వారకా క్రియేషన్స్ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రానికి మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్‌సింగిల్ ప్రోమోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈపాటను మేకర్స్ విడుదల చేశారు. లీడ్ పెయిర్ ఆకర్షణీయంగా రొమాంటిక్ కెమిస్ట్రీతో ప్రోమో అలరించింది.. పూర్తి పాట వారి ప్రేమ కథను ప్రజెంట్ చేసింది. విజువల్స్ చాలా బాగున్నాయి.. విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ అందంగా కన్పించారు. అణచివేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది.

# పూ ఎంటర్‌టైన్‌మెంట్ ఎజితో హార్న్‌బిల్ స్టూడియోస్ ఎంఒయు



డెట్రాయిట్‌లో ప్రముఖ హార్న్‌బిల్ స్టూడియోస్, పూ ఎంటర్‌టైన్‌మెంట్ ఎజి, స్విట్జర్యాండ్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది.ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ ఎంఒయుపై సంతకాలు చేశారు.ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌కు చెందిన హార్న్‌బిల్ స్టూడియోస్ రాబోయే సిరీస్‌ల్లో స్విస్ ఎంటర్‌టైన్‌మెంట్ , మల్టీమీడియా మేజర్‌కు ప్రొడక్షన్ పార్ట్‌నర్‌గా వ్యహరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పూ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, దివంగత గాయకుడు మైఖేల్ జాక్సన్ కొరియోగ్రాఫర్ క్రిస్‌డీ, హార్న్‌బిల్ స్టూడియోస్ ప్రెసిడెంట్ శరత్ కొత్తపల్లి, ఎండి రవి కొత్తపల్లి, సిఇఒ శ్రీనివాస్‌రాజు, పూ ఎంటర్‌టైన్‌మెంట్ జిఎం ఐజాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# 'పేక మేడలు'. టీజర్ లాంచ్

వినోద్ కిషన్, అనూష కృష్ణ జంటగా నీలగిఆరి మామిళ్ల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పేక మేడలు'. రాకేశ్ వర్రే తాజాగా కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ ఆయన నిర్మించిన ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు..ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ టీజర్‌ను లాంచ్ చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ, రాకేష్ యాక్టర్‌గా నటిస్తూనే నిర్మాతగా కూడ మారటం ఆనందంగా ఉందన్నారు. మన సంకల్పం గట్టిదైతే ఏదైనా సాధించవచ్చని అనానరు. ఈచిత్రం మంచి విజయం సాధిస్తునందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత రాకేష్ వర్రే, దర్శకుడు నీలగిరి, వినోద్, హీరోయిన్ అనూష తదితరులు మాట్లాడారు

# 'భయం కేరాఫ్ దెయ్యం'

శ్రీకృష్ణార్జున మూవీ మేకర్స్‌లో మొదటిఆ చిత్రం నిర్మిస్తూ ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్న పెదారికట్ల చేనెబయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు యాదవ్ సివిఎస్‌ఎం వెంకట రవీందర్‌నాథ్, ఎంఎస్‌ని డైరెక్టర్‌గా పరిచయం చేస్తూ తొలి చిత్రంగా గ్రామాల్లో మాతంగులుగా జీవిస్తున్న వాళ్లలో ఒక స్త్రీ నిజజీవిత ఆధారంగా ఒక కథను తీసుకుని దానికి కొంచెం హారర్ థ్రిల్లర్ జడించి



'భయం కేరాఫ్ దెయ్యం' పేరుతో రెండో షెడ్యూల్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు. ప్రముఖ విలన్ పాత్రధారి సత్యప్రకాష్ ఈచిత్రంలో గుప్తనిధులు తీసే తాంత్రికుడు పాత్రలో నటించారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సివిఎస్‌ఎం రవీంధ్రనాథ్ ఎంఎస్, నిర్మాత పెదారికట్ల చేన్నెబయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు, ముఖ్యపాత్రధారి రమ్య తదితరులు మాట్లాడారు.

# వరుణ్‌తేజ్ కొత్త చిత్రం 'మట్కా' ప్రారంభం

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన 14వ చిత్రాన్ని 'పలాస' ఫేం కరుణకుమార్ దర్శకత్వంలో చేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం) డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈచిత్రం ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్‌లో ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది. సురేష్‌బాబు, చిత్ర నిర్మాతలు ప్రొసీడింగ్స్ ప్రారంభించేందుకు దర్శకుడికి స్క్రిప్టును అందించారు. తొలి సన్నివేశానికి దర్శకుడు మారుతి కెమెరా స్విచ్చాన్ చేయగా, మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. దిల్‌రాజు గౌరవ దర్శకత్వం వహించారు. టైటిల్ పోస్టర్‌ను హారీశ్ శంకర్ విడుదల చేశారు.. ఈచిత్రానికి మట్కా అనే టైటిల్‌ను పెట్టారు.. మట్కా అనేది ఒకరకమైన జూదం.. 1958-1982 మధ్య



జరిగే కథ యావత్ దేశాన్ని కదిలించిన యదార్ధ సంఘటన ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. కథ వైజాగ్ నేపథ్యంలో జరుగుతుందని మేకర్స్ తెలిపారు. 1958 నుంచి 82 వరకు సాగే కథలో వరుణ్‌తేజ్‌ని నాలుగు డిఫరెంట్ గెటప్‌లో చూడబోతున్నారని తెలిపారు. వరుణ్ కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా ఉండే ఈచిత్రం కోసం ఆయన మేకోవర్ అవుతున్నారు. ఈచిత్రంలో నోరాఫతేహి , మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నాను. పాన్‌ఇండియా రేంజ్‌లో నోరా ఫతేహి ఒకప్రత్యేక పాత్రలో అలరించనున్నారు. ఈచిత్రం కోసం 60వ దశకంలో వైజాగ్‌ను తలపించే భారీ వింటేజ్ సెట్‌ను నిర్మించనున్నారు. వరుణ్‌కు ఇది తొలి పాన్‌ఇండియా ప్రాజెక్టు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' ట్రైలర్

యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.ఆగస్టులో ఈచిత్రం విడుదల కానుంది..వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఈచిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డ, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. ఈమూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు..



సాధారణ మధ్యతరగతి యువకుడు సూర్య ఆకాశంలో ఎగరాలని కలలు కంటాడు. ఆ కలలను సాధిస్తాడు. ఆయువకుడి కోపైలెట్ జ సెఫ్ డిసౌజా పాత్రలో గౌతమ్ వాసుదేవ్ నటించారు,. సూర్య పాత్రలో శ్రీసింహా కోడూరి నటిస్తే, తన ప్రేయసి పాత్రలో కావ్యా కళ్యాణ్‌రామ్ నటించింది..ఈచిత్రానికి అకీవా.బి సంగీతం అందిస్తున్నారు.

# 'మేక్ ఎ విష్' ఫస్ట్‌లుక్ పోస్టర్




ఎకెఎం ఫిలిమ్స్ పతాకంపై ఎకిరణ్ కస్తూరి నిర్మాతగా, సంధ్య బయిరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం మేక్ ఎ విష్... ఈచిత్రం సస్పెన్స్ డ్రామా తో ఇది ముగ్గురు స్త్రీల కథ.. వారి ప్రేమ కథలతోపాటు వారి సంబంధాల సమస్యల చుట్టూ తిరుగుతుంది.. కథ మొత్తం వారి జీవితంలో కి చొరబడిన వ్యక్తితో టైమ్‌లైన్‌లో ముందుకు వెనుకకు తిరుగుతుంది.. ఈచిత్రం వాషింగ్టన్ డిసి, యుఎస్ఎ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరిగింది. త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. తాజాగా ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసన్నకుమార్, రామసత్య నారాయణ, చిత్ర నిర్మాణ,నిర్వహణగా ఉన్న భవాని శ్రీను చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.

# 'వృషభ' ట్రైలర్



వికె మూవీస్ పతాకంపై యుజిఒన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సగర్వ సమర్పణలో అశ్విన్ కామరాజ్ కొప్పల దర్శకత్వంలో ఉమాశంకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం వృషభ... నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి కథను అందించిన ఈచిత్రంలో జీవన్, అలేఖ్య హీరో హీరోయిన్లుగా నటించారు.. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతంగా ఉందన్నారు. ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ నిర్మాత సంతోషం అధినేత సురేష్ కొండేటి, హీరో కృష్ణ (నటుడు గౌతమ్‌రాజు తనయుడు),హీరో జీవన్, నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి, హీరోయిన్ అలేఖ్య, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజు మాట్లాడారు.

# నిష్రింకల..'స్వతంత్ర ప్రవేశం'



ప్రముఖ కూచిపూడి నర్తకి వెంపడప్ప లక్ష్మి అద్భుతమైన విజయాలు, ప్రయాణాన్ని స్మరించుకోవటానికి సంధ్యా రాజు స్థాపించిన నిష్రింకల డ్యాన్స్ అకాడమీ 'స్వతంత్ర ప్రవేశం' శీర్షికన కార్యక్రమాన్ని నిర్వహించింది.. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ సుచిత్రా ఎల్లా, పద్మశ్రీ అవార్డు గ్రహీత,భరతనాట్య విద్వాంసురాలు లీలా శాంసన్ హాజరయ్యారు.అరష విద్యా మందిర్ చైర్, రామ్‌కో సిఎస్‌ఆర్ డైరెక్టర్ నిర్మల రాజా, హైదరాబాద్ యూనివర్సిటీలో కూచిపూడి, ఎక్స్‌పోనెంట్ , హెచ్‌ఒడి డాక్టర్‌అనురాధ తడకమల్ల, టెలివిజన్ వ్యాఖ్యాత, నటి,9 నంది అవార్డుల గ్రహీత రఘు ఝాన్సీ పాల్గొన్నారు.కాగా సంధ్యారాజు టాలీవుడ్ మూవీ 'నాట్యం' సినిమాతో పేరొందిన విషయం విదితమే.




# సచివాలయ భవనాలు వేగంగా పూర్తి చేయాలి : పంచాయితీరాజ్ ఇఇ బి.వి.ఎస్.ఎన్.మూర్తి

రాజవొమ్మంగి, జూలై 27, ప్రభాతవార్త

సచివాలయ బవనాలు, రైతుబరోసా కేంద్రాలు, హెల్త్‌వెల్‌నెస్ సెంటర్ల సకాలంలో పూర్తి చేయించాలని పంచాయతీరాజ్ ఇఇ బి.వి.ఎస్.ఎన్.మూర్తి ఇంజ నీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయంలో గురువారం సమావేశం ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో జరిగింది. నిధులు ఉన్నాయని పనులు పూర్తి కావాలన్నారు. పాత్రికేయులుతో మాట్లాడుతూ రాజవొమ్మంగి మండలంలో ఎనిమిది గ్రామసచివాలయాలు, ఎనిమిది రైతు బరోసా కేంద్రాలు, నాలుగు వెల్‌నెస్ సెంటర్లకు తంటికొండ సచివాలయం పూర్తి అయ్యిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఇఇ బి.వి.ఎస్.ఎన్.మూర్తి, డిఇ శ్రీనివాసరావు, జెఇ రవితేజ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.







# భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పాటు అందించే సామర్థ్యం విశాఖకే ఉంది...



జగదాంబ, జూలై 26, ప్రభాతవార్త

భారత ఆర్థిక వ్యవస్థవృద్ధికి తోడ్పాటు అందించే సామర్థ్యం విశాఖ పట్నంకు అధికంగా ఉంని హరికృష్ణాగ్రూప్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ థోలాకియా తెలిపారు. హరికృష్ణ గ్రూపునకుచెందిన కిస్నా డైమండ్, గోల్డ్‌జ్యూవల్లరీ ఆధ్వర్యంలో నగరంలోని గేట్‌వే హోటల్లో క్లస్టర్ మీట్ నిర్వహించారు. ఈ క్లస్టర్ మీట్‌లో ప్రధానంగా పరిశ్రమ పోకట డలపై అంతర్థబుష్టితో కూడిన చర్చకు వేదికు అందించడం, కిస్నా ఫ్రాంచైజ్ స్లోర్టను ప్రారంభించడం కోసమనిచెప్పారు. క్లస్టర్ మీట్ ఆహ్లాదకరమౌన వాతావరణంలో జరిగిందన్నారు. హరికృష్ణ గ్రూప్‌నకు చెందిన కిస్నా-2005నుంచి ప్రసిద్ధ ఆభరణాల బ్రాండ్ అన్నారు. దేశ వ్యాప్తంగా 3,500 పైగా రిటైలర్‌లకు విస్తృతంగా పంపినిచేస్తూ అతిపెద్ద డైమండ్ జ్యువెలరీ బ్రాండ్‌గా నిలిచిందన్నారు. 2022లోకిస్నా తన ఎడుదటిస్టోర్‌ను సిలిగురిలో ప్రారంభించి హైదరాబాద్, హిస్సార్, అయోధ్యన బరేటీ, రాయ్‌పూర్, ఢిల్లీ, ముంబై, జమ్ముఓ ప్రారంభించామన్నారు. డైరెక్టర్ పరాగ్‌షా మాట్లాడుతూ ఈ బిజినెస్‌కాన్‌క్లేవ్‌లో కిస్నాతో ఇంటరాక్ట్ అవ్వ డానికి, నేర్చుకోవదడానికి, వృద్ధిచెందడానికి మరిన్ని వ్యాపార అవకాశా లను అన్వేషించడానికి మా రిటైలర్‌లు ఒకే వేదిక కిందకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో కిస్నాఎపి రీజినల్‌మేనేజర్ మహేష్ గందీనీ, నికుంజ్‌కోరట్ తదితరులు పాల్గొన్నారు.



# సినీ కార్మికులకు కష్టానికి తగ్గ ఫలితం అందాలి

## -సినీమాటో గ్రాఫ్ బిల్లుపై చర్చలో విజయసాయిరెడ్డి సూచన

విశాఖపట్నం, జూలై 27, ప్రభాతవార్త

చలన చిత్ర రంగంలో హీరోలకు చెల్లించే పారితోషకాలు కోట్లలో ఉంటే చిత్ర నిర్మాణం కోసం వివిధ భాగాల్లో పరిచేసే కార్మికుల వేతనాలు మాత్రం అంతంతమాత్రంగానే ఉన్నాయి. ఈ పరిస్థితులలో మార్పు తీసుకువచ్చి సినీ కార్మికుల కష్టానికి తగిన ఫలితం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రాజ్యసభ లో వైఎస్సార్సీపీ సభ్యులు వి విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. రాజ్యసభలో గురువారం సినిమాటోగ్రాఫ్ చట్టాన్ని సవరించేందుకు ప్రవేశపెట్టిన బిల్లుపై జరిగిన చర్యలో పాల్గొంటూ ఆయన ఈ సూచన చేశారు. భారతీయ చలన చిత్ర రంగంలో వివిధ విబాగాల్లో రెడు లక్షల మందికిపైగా కార్మికులు పని చేస్తున్నారు. కానీ చిత్ర నిర్మాణం వ్యయంలో మూడోవంతు బడ్జెట్ హీరోలు ఇతర అగ్రనటుల పారితోషకాలకే సరిపోతున్నాయి. ఉదాహరణకు టాప్ హీరో సల్మాన్ ఖాన్‌తో 400కోట్ల వ్యయంతో నిరి ్మంచే బాలీవుడ్ చిత్రంలో ఆయన పారితోషకమే 250కోట్లని తెలుస్తోంది అదిపోగా మిగిలిన బడ్జెట్ తోనే చిత్ర నిర్మాణం పూర్తి చేయాలి చిత్ర నిర్మాణంలో రేయింబవళ్ళు కష్టపడే కార్మికులకు వారి శ్రమకుతగ్గ ప్రతిఫలం దక్కడం లేదు నిర్మాణ వ్యయంతో సింహభాగం పారితోషకం తీసుకుంటున్న హీరోలే నిజమైన లబ్ధిదారులవుతున్నారు. ఈపరిస్థితిలో మార్పు తీసుకురావడానికి ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజయసాయిరెడ్డి సభలో సినిమాటోగ్రఫీ మంత్రి అనురాగ్ ఠాకూర్‌కు సూచించారు. అలాగే భారతీయ చిత్రపరిశ్రమను ఒక్కసారి పరిశీలిస్తే హీరోల కుమారులే హీరోలు అవుతున్నారు. కానీ హీరోల కుమార్తెలు మాత్రం హీరోయిన్లు అవుతున్న ఉదంతాలు చాలా తక్కువ కనిపిస్తాయని అన్నారు. హీరోలు అయ్యే హీరోల కుమారులకంటే అందగాళ్ళయిన అబ్బాయిలు దేశంలో లెక్కకు మించి ఉన్న వారికి హీరోగా అవకాశాలు ఎందుకు దక్కడం లేదో అర్థం కావడంలేదని అన్నారు. భారతదేశ జనాభా 140కోట్లతో చైనాను దాటి పోయింది., చైనాలో 80వేల థియేటర్లు ఉంటే భారత్‌లో మాత్రం 8వేల థియేటర్లు మాత్రమే ఉన్నాయని విజయసాయిరెడ్డి అన్నారు. సినిమా అనేది సామాన్యుడికి చౌకగా లభించే వినోదం దీనిని సామాన్యులందరికీ అందుబాటులో కి తీసుకురావడానికి దేశంలో థియేటర్ల సంఖ్యను మరింత పెంచాల్సి న అవసరం ఉంది. అందుకోసం ప్రభుత ్వం నుంచి కూడా తగిన ప్రోత్సా హం ఉండాలని ఆయన అన్నారు. ఒక చిత్రం నిర్మాణం పూర్తి చేసుకుని విజయవంతంగా సెన్సార్ సర్టిఫికేట్ పొందినదంటే ఆ చిరత లేదా దర్శకుడికి కేసలు నుంచి పూర్తిగా రక్షణ కల్పించినట్లే పరిగణించాలి సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ పొందిన చిత్ర నిర్మాత లేదా దర్శకుడిపై ఎలాంటి క్రిమినల్ కేసులు దాఖలు కాకుండా నిరోధించేలా సినిమాటోగ్రాఫ్ చట్టంలో సవరణ చేయాలని విజయసాయిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## రైల్వే అప్రెంటీస్‌లకు న్యాయం చేయండి

## ఎంపీ రైల్వే మంత్రికి విజయసాయిరెడ్డి విజ్ఞప్తి

నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ట్రైనింగ్ చేసిన తప్పిదం కారణంగా వందలాది కోర్సు కంప్లీటెడ్ అప్రెంటీస్ అభ్యర్థులకు రైల్వే నియామకాలలో తీవ్ర అన్యాయం జరిగిందని వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాజ్యసభ లో గురువారం ప్రత్యేక ప్రస్తావన ద్వారా ఆయన ఈ అంశం లేవనెత్తుతూ మాట్లాడారు అప్రెంటీష్ పూర్తి చేసిన అభ్యర్థులను రైల్వే గ్రూప్ డి విభాగంలో నియమిస్తుంది ఈ మేరకు 1.03.769 ఖాళీలను భర్తీ చేయడానికి రైల్వే 2019ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ చేసింది ఈ మొత్తం ఖాళీలలో 20శాతం అంటే 20,734 ఖాళీలు కోర్సు కంప్లీట్ చేసిన అప్రెంటీస్‌లకు రిజర్వ్ అయ్యాయి 2017-18లో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వందలాది మంది నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషనల్ ట్రైనింగ్ (ఎన్‌సివిటి) పరీక్షకు హాజరై నేషనల్ అప్రెంటీస్ సర్టిఫికేట్‌ను పొందారని విజయసాయిరెడ్డి తెలిపారు. 2019లో సార్వత్రిక ఎన్నికల కారణంగా ఏప్రిల్ జరగాల్సి న పరీక్షలను నేషనల్ కౌన్సిల్ ఫర్ వొకేషన్ ట్రైనింగ్ ఆ ఏడాది జూలైలో నిర్వహించింది. కానీ ఎన్‌సివిటి అభ్యర్థులకు జారీ చేసిన సర్టిఫికెట్లలో మాత్రం వారు ఏప్రిల్ 2019లోనే అర్హత పొందినట్లుగా పేర్కొన్నది రైల్వే గ్రూప్ డి ఉద్యోగాల నియామకం కోసం ఫిబ్రవరి 2022లో నోటిఫికేషన్ విడుదల చేస్తూ అప్రెంటీస్ సర్టిఫికేట్ పొందిన అభ్యర్థులను శరీర దారుఢ్య పరీక్ష నుంచి మినాహాయింపు ఇస్తూ ఆమేరకు కొన్ని మార్కులను అదనంగా ఇచ్చి వాటిని ఆప్‌లోడ్ చేయమని అప్రెంటీస్ అభ్యర్థులకు సూచించింది. ఆ విధంగా అప్‌లోడ్ చేసిన అభ్యర్థులు నియామకానికి అర్హులుగా రైల్వే నిర్ధారించిందని చెప్పారు. అయా అభ్యర్థులు నియామకం కోసం విధించిన 12ఏప్రిల్ 2019లోగా ఎన్‌సివిటి పరీక్షకు హాజరు కాలేదన్న సాకుతో వారి నియామకానిన రైల్వే పెండింగ్‌లో పెట్టిందని చెప్పారు సార్వత్రిక ఎన్నికల కారణంగా డైరెక్టర్ జనరల్ ట్రైనింగ్ అప్రెంటీస్ పరీక్షను 2019 జూలై నిర్వహించినప్పటికీ అభ్యర్థులు ఏప్రిల్ లోనే పరీక్ష ఉత్తీర్ణులైనట్లుగా పేర్కొంటూ సర్టిఫికెట్లు జారీ చేసింది. ఈ వాస్తవాన్ని రైల్వే పరిగణలోకి తీసుకోకపోగా కట్ ఆఫ్ డేట్ తర్వాత నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన 108వ బ్యాచ్ అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేసిందని ఆయన అన్నారు. తమ తప్పు ఎంతమాత్రం లేని 109వ బ్యాచ్ కోర్ ్స కంప్లీటెడ్ అప్రెంటీస్ అభ్యర్థులకు నియామక పత్రాలు జారీ చేయడానికి రైల్వే నిరాకరిస్తోంది. ఈపరిస్థితుల నేపథ్యంలో వందలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని అన్నారు. వీరి కేసును మానవతాదక్పృథంతో పరిశీలించి నాలుగేళ్ళుగా నియామకం కోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేయవలసిందిగా విజయసాయిరెడ్డి రైల్వే మంత్రికి విజ్ఞాప్తి చేశారు.

## అణురియాక్టర్లలో కోసం అమెరికన్ కంపెనీతో చర్చలు

## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

దేశంలో న్యూక్లియర్ పవర్ ప్లాంట్లు నిరి ్మంచేందుకు అమెరికన్ కంపెనీతో చర్చలు జరుపుతున్నట్లు పీఎంవో మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. రాజ్యసభలో గురువారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. భారత్-ఫ్రాన్స్ దేశాల మధ్య అణుశక్తి సహకారంపై 2008లో జరిగిన పరస్పర ప్రభుత్వ ఒప్పందానికి అనుగుణంగా మహారాష్ట్రంలోని జైతాపూర్‌లో ఒక్కొక్కటి 1650మెగావాట్ల సామర్థ్యంతో ఆరు అణు విద్యుత్ రియాక్టర్ల ఏర్పాటు కోసం ఫ్రాన్స్‌కు చెందిన ఈడీఎఫ్ కంపెనీతో 2018లో వే ఫార్వర్డ్ అగ్రిమెంట్ జరిగిందని తెలిపారు. ఈడీఎఫ్ కంపెనీ సమర్పించిన టెక్నో కమర్షియల్ ఆఫర్‌పై ప్రస్తుతం విస్తృతంగా చర్చలు జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రాజెక్టు ప్రపోజల్ ఖరారై ప్రభుత్వం ఆమోదం తెలిపిన అనంతరం ప్రాజెక్టు షెడ్యూల్‌కు సంబంధించి పూర్తి వివరాలు తెలుస్తాయని మంత్రి అన్నారు. రాబోయే కాలంలో శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి అణుశక్తి వినియోగాన్ని ప్రోత్సహించాలన్న ఒత్తిడి మొత్తం ప్రపంచ దేశాలన్నింటిపైనా ఉందని అన్నారు. విద్యుత్ ఉత్పత్తికి అణుశక్తి అత్యంత స్వచ్ఛమైన అశాజనకమైన శక్తిగా పరిగణింపబడుతోందని మంత్రి తెలిపారు. పెద్ద న్యూక్లియర్ పవర్ ప్లాంట్లు స్థాపించేందుకు అనువుగా లేని ప్రదేశాల్లో చిన్న మాడ్యులర్ రియాక్టర్లు దేశవ్యాప ్తంగా ఏర్పాటు చేయడం ద్వారా తక్కువ కార్బన్ కాలుష్యంతో పెద్ద ఎత్తున విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు. కార్బన్ కాలుష్యంతో పెద్ద ఎత్తున విద్యుత్ ను ఉత్పత్తి చేయవచ్చుని తెలిపారు. శిలాజ ఇంధన వినియోగాఆనికి స్వస్తి పలికేందుకు కాలంచెల్లిన శిలాజ ఇంధన ఆధారిత పవర్ ప్లాంట్లుకు పున : ప్రయోజనం చేకూర్చేందుకు చిన్న మాడ్యులర్ రియాక్టర్లు ఏర్పాటు చేసి నిర్వహించవచ్చని అన్నారు. అయితే ఇప్పటివరకు దీనిపై విధానపరమ ఐన ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మ ంత్రి తెలిపారు.





















28-7Pg10:Layout 1 1/1/02 7:18 AM Page 1





## సిక్స్‌ప్యాక్‌లో అర్జున్ టెండూల్కర్, నెట్టింట వైరల్

**ముంబయి:** సెలబ్రిటీ పిల్లలంటే అందరికీ ఆసక్తే. వాళ్లకు సంబంధించిన చిన్న విషయం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్. ఈ క్రమంలో ఇటీవల ఐపిఎల్‌లోకి అరంగేట్రం చేసిన టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ నెట్టింట వైరల్‌గా మారాడు. ముంబయి ఇండియన్స్ తరఫున ఆడాడు. ఈ 23 యేళ్ల పేసర్ దేవధర్ ట్రోఫీలో సౌత్ జోన్ జట్టు తరఫున ఆడుతున్నాడు. తన ఆటను మెరుగుపరుచుకుంటూనే అర్జున్ ఫిట్‌నెస్‌పైనా దృష్టిపెట్టాడు. దీనికోసం జిమ్‌లో కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుతం అర్జున్ చొక్కా లేకుండా సిక్స్ ప్యాక్ ఫొటోను మిర్రర్ సెల్ఫీగా ఇన్‌స్టాలో పంచుకున్నాడు. దీంతో ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, శుభ్‌మన్‌గిల్ కూడా సిక్స్‌ప్యాక్ సంబంధించిన ఫొటోలు గతంలో పంచుకున్నారు. ఇప్పుడు అర్జున్ కూడా వారి అడుగుజాడల్లో సిక్స్‌ప్యాక్‌తో అనుసరిస్తున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

## జోకోవిచ్ తండ్రి సంచలన వ్యాఖ్యలు

### ఆందోళనలో అభిమానులు



**న్యూఢిల్లీ:** సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ ఈ యేడాది సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ యేడాది జనవరిలో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన జకోవిచ్ 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో మెరిశాడు. అయితే ఇటీవలే వింబుల్డన్ ఫైనల్లో అల్కారాజ్ చేతిలో అనూహ్యంగా ఓడినప్పటికీ మరిన్ని గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ కొట్టే సత్తా జొకోవిచ్‌కు ఇంకా ఉంది. ఇప్పటికే 23 టైటిల్స్‌తో పురుషుల టెన్నిస్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ఆటగాడిగా జకోవిచ్ చరిత్రకెక్కాడు. ఆగస్టులో యూఎస్ ఓపెన్ జరగనున్న నేపథ్యంలో జకోవిచ్ దానికి సంబంధించిన ప్రిపరేషన్‌ను ఇప్పటికే మొదలు పెట్టాడు. తాజాగా జకోవిచ్ తండ్రి స్ర్జన్ జకోవిచ్ అతని కొడుకు రిటైర్మెంట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. వచ్చే యేడాది జకోవిచ్ టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పే అవకాశముందని తెలిపాడు. టెన్నిస్ ఆట అనేది శారీరకంగా, మానసికంగా ఎంతో సవాల్‌తో కూడినది. అందుకోసం చాలా కష్టపడాల్సి ఉంటుంది. దాంతో, జీవితంలో ఇతర పనులు చేసేందుకు అతడికి సమయం ఉండడం లేదు. టెన్నిస్ అనేది జకోవిచ్ జీవితంలో ఓ భాగం. అంతేకానీ అదే జీవితం కాదు అని పేర్కొన్నాడు. జకోవిచ్ ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడనే వార్తతో అతడి అభిమానుల్లో ఒకింత ఆందోళన మొదలైంది.

## కోహ్లి డాన్స్ మూమెంట్స్

### షాక్ తిన్న హార్దిక్ పాండ్యా

**ముంబయి:** టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి ఇటీవలే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. విండీస్‌తో జరిగిన రెండో టెస్టు ద్వారా 500వ మ్యాచ్ మైలురాయిని అందుకున్న కోహ్లి సెంచరీతో మెరిసి మ్యాచ్‌ను మధురానుభూతిగా మలుచుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 76వ శతకం సాధించి మరో రికార్డు నెలకొల్పాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. దాంతో, టిమిండియా టెస్టు సిరీస్‌ను 1,0తో చేజిక్కించుకుంది. అలా టెస్టు సిరీస్ ముగియగానే వన్డే సిరీస్‌కు టీమిండియా సన్నాహకాలు మొదలుపెట్టింది. గురువారం తొలి వన్డే ప్రారంభానికి ముందు నెట్ ప్రాక్టీస్‌లో కోహ్లి చేసిన పనికి నవ్వులు పూయించింది. విషయంలోకి వెళితే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సాధన చేసిన కోహ్లి ఒక బంతికి చక్కటి షాట్ ఆడి తనదైన శైలిలో సంబురాలు చేసుకున్నాడు. మంచి బంతి వేస్తే ఇలా కొట్టాడేంటి? అన్నట్లు పాండ్యా చూస్తూంటే కోహ్లి మాత్రం ఈ బంతి బౌండ్రీ దాటడం పక్కా అన్నట్లు డ్యాన్స్ చేశాడు. సాధారణంగా ఫీల్డ్ అంపైర్లు ఫోర్ సిగ్నల్ ఇస్తున్నట్లు తనదైన డ్యాన్సింగ్ స్టైల్లో చేతులు ఊపుతూ విచిత్ర హావభావాలు పలికించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.




## తొలి వన్డేలో సంజూ శాంసన్‌కు దక్కని చోటు



**బ్రిడ్జ్‌టౌన్:** టీమిండియా సీనియర్ వికెట్‌కీపర్ సంజూ శాంసన్‌కు మరో సారి అన్యాయమే జరిగింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ కేరళ ఆటగాడికి చోటు దక్కలేదు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్‌కే అవకాశం ఇచ్చింది. దాంతో చాలా రోజుల తర్వాత టీమిండియా పిలుపును అందుకున్న సంజూశాంసన్‌కు మరోసారి మొండిచెయ్యే ఎదురైంది.

మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు టీమిండియా వికెట్ కీపర్‌గా తొలి ఆప్షన్ సంజూశాంసన్‌కే దక్కుతుందని, అంతా భావించారు. టాపార్డర్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మిడిలార్డర్‌లో రాణించలేడని, సంజూ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ టిమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం టాప్ 5 బ్యాటర్లలో లెఫ్టాండర్ లోటు ఉంటుందని ఇషాన్ కిషన్‌కు అవకాశం కల్పించింది. అలాగే టి20 నెంబర్ వన్ బ్యాటర్ అయిన సూర్య కుమార్ యాదవ్ కోసం సంజూ శాంసన్‌పై వేటు వేసింది. ఈ నిర్ణయంపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ కావాలనుకున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టి సంజూను ఆడించాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ముంబై క్రికెటర్ల లాబియింగ్‌తో సంజూ శాంసన్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ ఆటగాళ్ల కోసం శాంసన్ కెరీర్‌ను నాశనం చేస్తున్నాడని మండిపడుతున్నారు. ఇంత మాత్రానికి అతన్ని జట్టులోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ అతన్నిజట్టులోకి తీసుకుఇన ఇలానే బెంచ్‌పై కూర్చోబెట్టారని, ఏదో ఒక మ్యాచ్‌లో ఆడించి పక్కన పెట్టారని గుర్తు చేస్తున్నారు. ఈసారి కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని మండిపడుతున్నారు. నెంబర్ 4లో సీనియర్ బ్యాటర్‌గా సంజుశాంసన్ సరిపోయేవాడని, వరల్డ్ కప్‌కు కూడా పకొస్తాడని సూచిస్తున్నారు. ఈ మ్యాచ్‌తో ముకేష్‌కుమార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా ఉమ్రాన్ మాలిక్ రీఎంట్రీ ఇచ్చాడు. మూడో పేసర్‌గా శార్దూల్ ఠాకూర్ బరిలోకి దిగాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టులోకి రాగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు.



### ఒడిఐ డబ్ల్యుసి 2023 : వారిద్దరిపైనే

## భారత్ ఆధారపడదు

### -శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్

**న్యూఢిల్లీ:** స్వదేశం వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫేవరేట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికిదే చివరి వన్డే ప్రపంచకప్ అనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో వారి నుంచి అత్యుత్తమ ఆటతీరు రావడం ఖాయమనే అభిప్రాయం అభిమానుల్లో ఉంది. వీరిద్దరే కీలకమవుతారని అంతా భావిస్తున్న తరుణంలో శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే వరల్డ్ కప్‌లో ఫేవరేట్ జట్లలో టీమిండియా ముందుంటుంది. కేవలం విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఉన్నారని అలా చెప్పడం లేదు. వారు కీలక ఆటగాళ్లని తెలుసు. అయితే భారత్ మాత్రం వీరిద్దరిపైనే ఆధారపడి ఉండదని భావిస్తున్నా. ఆ జట్టులో కీలకమైన ఆటగాళ్ల జాబితా పెద్దదే. అందులో హార్దిక్ పాండ్య, సూర్యకుమార్, యశస్వి జైస్వాల్, గిల్ వంటి స్టార్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ మ్యాచ్ విజేతలే. బ్యాటింగ్ విషయానికొస్తే రోహిత్, విరాట్ మీదనే ఆధారపడదు. వీరిద్దరూ రాణిస్తే మాత్రం భారత్ సునాయాసంగా విజయం సాధిస్తుంది. విఫలమైనప్పటికీ యువకులు ఆదుకోగలరు. ఇక గాయం నుంచి కోలుకుని బుమ్రా వరల్డ్ కప్‌లో ఆడటం అంత సులవేం కాదు. అయితే బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ బౌలర్. నిలకడగా రాణించగల ఆటగాడు. అతడు లేకుండానే భారత్ ఏడాదిపాటు ఆడేసింది. ఈసారి మాత్రం బుమ్రాను బరిలోకి దింపాలని యోచిస్తోంది. గాయం నుంచి కోలుకున్న బుమ్రా ఫిట్‌నెస్ సాధించడానికి ట్రైన్, టీమ్ ఫిజియో విపరీతంగా కష్టపడాలి. అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధిస్తే వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు భారీగా ప్రయోజనం కలుగుతుంది అని చమిందా వ్యాఖ్యానించాడు.



## మెరిసిన ఇషాన్ కిషన్

### తొలి వన్డేలో టీమిండియాదే విజయం

**బ్రిడ్జిటౌన్:** బ్రిడ్జిటౌన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియానే విజయం సాధించింది. తొలుత వెస్టిండీస్‌ను 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూల్చిన టీమిండియా ఆ తర్వాత 22.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేధించింది. కెన్సింగ్ టన్ ఓవల్ మైదానంలో టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అర్ధసెంచరీతో మెరిశాడు. కిషన్ 46 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 52 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ విఫలమయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ 19 పరుగులుచేశాడు. హార్దిక్‌పాండ్యా 5 పరుగులు చేసి రనౌట్ కాగా, శార్దూల్ ఠాకూర్ ఒక్క పరుగుకే అవుటయ్యారు. రవీంద్రజడేజా , కెప్టెన్ రోహిత్ శర్మ లాంఛనాన్ని పూర్తి చేశారు. రోహిత్ శర్మ రొటీన్‌కు బిన్నంగా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. రోహిత్ ఇన్నింగ్స్ షాట్‌గా ఫోర్ కొట్టడంతో మ్యాచ్‌పూర్తయింది. విండీస్ బౌలర్లలో గుడాకేశ్ మోతీ 2 వికెట్లు, జేడేన్ సీల్స్1, యానిక్ కరియా 1 వికెట్ తీశారు. ఈ విజయంతో టీమిండియా మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య రెండో వన్డే జులై 29నబ్రిడ్జ్‌టౌన్‌లోనే జరగనుంది.

## బియ్యం ఎగుమతుల్లో భారత్ నంబర్ వన్


**న్యూఢిల్లీ, జులై 27:** నాన్ బాస్మతీ బియ్యం ఎగుమతులను నిషేధిస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ వ్యాప్తంగా కలకలానికి దారి తీసింది. అంతర్జాతీయంగా ఆహార ధరలు పెరుగుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిషేధం గురించి తెలిసిన వెంటనే విదేశాల్లో అనేక మంది బియ్యం బస్తాలను భారీ స్థాయిలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కలకలం రేపుతున్నాయి. అమెరికా ప్రభుత్వ లెక్కల ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు ఇందులో సగానికిపైగా నాన్



బాస్మతీ బియ్యమే. ఇక 2022లో భారత్ 22.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతిచేసింది. భారత్ తర్వాతి స్థానాల్లో వరుసగా థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికాలున్నాయి. గతేడాది థాయ్‌లాండ్ 8.5 మిలియన్ టన్నులు బియ్యం ఎగుమతి చేయగా, వియత్నాం 7.5 మిలియన్ టన్నులు, పాకిస్థాన్ 3.6 మిలియన్ టన్నులు, అమెరికా 2.1 మిలియన్ టన్నుల మేర బియ్యాన్ని ఎగుమతిచేశాయి. మిలిగిన దేశాలన్నీ కలిపి మరో 11.5 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేశాయి. గతేడాది భారత్ ఎగుమతుల్లో నాన్ బాస్మతీ తెల్ల బియ్యం వాటా 45శాతం. బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటూ ఆఫ్రికా దేశాలు భారత్ నుంచి అత్యధికంగా బాస్మతీయేతర బియ్యాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి బాస్మతీ బియ్యాన్ని అధికమొత్తంలో దిగుమతి చేసుకున్నాయి. దేశంలో రైరుతి తీరుతెన్నులతో ఆధారణ పరిస్థితులు నెలకొన్నాయని భారత్ పేర్కొంది. నైరుతి రాకలో ఆలస్యం కారణంగా దిగుబడులు తగ్గవచ్చున్న అంచనాలతో తొలుత ధరలకు రెక్కలొచ్చాయి. ఆ తర్వాత కురుస్తున్న భారీ వర్షాలతో అనేక రాష్ట్రాల్లో వరి పంటకు నష్టం వాటిల్లుతోంది.

## స్విగ్గీ షేర్లు బైబ్యాక్

**ముంబై, జులై 27:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చొప్పించడం ద్వారా ఫుడ్ డెలివరీ బిజినెస్‌ను మరింత వృద్ధిలోకి తీసుకురావాలని స్విగ్గీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే నిధుల కొరతతో ఇండియన్ స్టార్టప్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో స్విగ్గీ తీసుకుంటున్న నిర్ణయం ఆసక్తిగా మారింది. తన అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా షేర్లు బైబ్యాక్ చేయాలని స్విగ్గీ భావిస్తోంది. ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ (ఇఎస్ఒపి) కింది జారీచేసిన షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని చూస్తోంది. వీటి విలువ 50 మిలియన్ డాలర్లు ఉంటుందని తెలుస్తోంది. కంపెనీ ఇలా చేయడం ఇది ఐదోసారి కావడం విశేషం. కంపెనీ లిక్విడేషన్ ప్రాక్టీస్‌లో భాగంగా స్విగ్గీ ఇప్పటి వరకు 4 సార్లు ఇఎస్ఒపిలను బై చేసింది. 2018లో స్విగ్గీ తన ఉద్యోగుల నుంచి 4 మిలియన్




డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసింది. 2020లో 9 మిలియన్ డాలర్లు, 2022లో 23 మిలియన్ డాలర్లను ఇఎస్ఒపిల తిరిగి కొనుగోలు కోసం ఖర్చుచేసింది. ఇక ఎఐ ప్రణాళిక విషయానికి వస్తే న్యూరల్ సెర్చ్ ద్వారా వినియోగదారులకు మరింత చేరువకావడానికి స్విగ్గీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఓపెన్ ఎండెడ్ ప్రశ్నలతో నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ప్లాట్‌ఫారమ్‌లో సిఫార్సులు చేసేలా మార్పులు చేయనుంది. తద్వారా యూజర్స్ వెతుకుతున్న ఐటమ్స్ పొందడం సులభతరం చేయడమే తమ లక్ష్యమని కంపెనీ సిటిఒ తెలిపారు.

## నెట్‌వెబ్ టెక్నాలజీ ఐపిఒ ఖేష్


**ముంబై, జులై 27:** నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఇండియా ఐపిఒ గురువారం స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ సమయంలో దూసుకెళ్లింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్లను ధనవంతులను చేశాయి. బిఎస్ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్లు రూ.942.50 వద్ద లిస్ట్ చేయబడ్డాయి. ఎన్ఎస్ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్ రూ.947 ధర వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ షేర్లు ఇష్యూ ధర కంటే 88.50శాతం ప్రీమియంతో లిస్ట్‌అయ్యాయి. ఐపిఒలో డబ్బు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.442.50 లాభాన్ని పొందారు. విజయవంతంగా లిస్ట్ అయిన ఐపిఒను పరిశీలిస్తే, నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఐపిఒ 90.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 19.48రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టి ట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 220.69 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒలో నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 83.,21 రెట్లు సబ్‌స్క్రైబ్




కాగా, ఉద్యోగుల కోటా 55.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఐపిఒ ప్రారంభం నాటి నుంచే గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లకు బలమైన స్పందన లభించింది. లిస్టింగ్ ముందురోజు గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లు రూ.400 ప్రీమియంతో ట్రేడవుతున్నాయి. కంపెనీ ఐపిఒ జులై 17న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. జులై 19న ఐపిఒ ముగిసింది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారంతో ముగియనున్న జులై సిరీస్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్ కాంట్రాక్టుల గడువు ముగింపు ఇందుకు కారణం. అనుకున్నట్లుగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీరేట్లు పెంచడంతో అంతర్జా తీయ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్‌ను ఆరంభించాయి. దేశీయ సూచీలు అందుకు అనుగుణంగా లాభాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. చివరికి సెన్సెక్స్ 440.38 పాయింట్లు క్షీణించి 66,266.82 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 118.40 పాయింట్లు క్షీణించి 19,659.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.81.93గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, ఎల్అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి.



## వరుసగా 11వ యేడాది పార్లేకు అరుదైన ఘనత




**న్యూఢిల్లీ, జులై 27:** దేశీయ ఎఫ్ఎంసిజి రం గంలో బిస్కెట్ల తయారీ సంస్థ పార్లే ఇండియా 'అత్యంత ఎక్కువ ఇష్టపడే' ఇన్‌హోమ్ బ్రాండ్‌గా నిలిచిందని ఓ నివేదిక వెల్లడించింది. వరుసగా 11వ యేడాది పార్లే ఈ ఘనతను సాధించడం విశేషం. 2023 యేడాదికి సంబంధించిన నివేదిక ప్రకారం బ్రిటానియా, అమూల్, క్లినిక్ ప్లస్, టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అలాగే నందిని, కోల్‌గేట్, సర్ఫ్‌ఎక్సెల్, ఆవిన్, సన్‌ఫీస్ట్ బ్రాండ్లు దేశవ్యాప్తంగా ఎక్కువమంది ఎంచుకున్న బ్రాండ్ల జాబితాలో ఉన్నాయి. వినియోగదారులు చేసిన వాస్తవ కొనుగోలు, కేలండర్ యేడాదిలో కొనుగోళ్లు చేసిన ఫ్రీక్వెన్సీని బట్టి జాబితాను రూపొందించారు. గత 5 సంవత్సరాలలో ఈ జాబితాలో చేరిన బ్రాండ్‌ల సంఖ్య 16 నుంచి 28కి పెరిగింది. ఫుడ్ అండ్ బేవరేజెస్ విభాగంలో ఎక్కువ బ్రాండ్లు ఉండగా, డైరీ బ్రాండ్‌లు తక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

## అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల పెంపు

**వాషింగ్టన్, జులై 27:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న ఫెడరల్ ఫండ్స్ రేటు 5.50 శాతానికి చేరింది. 2001 నుంచి అంటే గత 22 యేళ్లలో వడ్డీరేటు ఈ స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు 2022 నుంచి అమెరికా ఫెడ్ చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా 2022 మార్చి నుంచి ఇప్పటి వరకు రేట్లను 11వ సారి పెంచింది. ఇక ఈ యేడాది వడ్డీరేట్లను మరోసారి కూడా పెంచాల్సి రావొచ్చని ఫెడ్ రిజర్వ్ అధికారులు అంచనా వేస్తున్నారు. కన్ని నెలలుగా ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతుండడం అమెరికా వ్యాపార వర్గాలను, వినియోగదారులను ప్రోత్సహించేలా ఉంది. మరోవైపు ఫెడ్



రిజర్వ్ మాత్రం మరో అంచనాతో ఉంది. ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతోందని, అందుకే మరోసారి వడ్డీరేట్ల పెంపు తప్పదని ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

## వాణిజ్యం

### రిలయన్స్ రిటైల్‌లో ఖతార్ పెట్టుబడులు!

**ముంబై, జులై 27:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఖతార్‌కు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ ముందుకొచ్చింది. కంపెనీలో చిన్న వాటాను కొనుగోలు చేసేందుకు ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఇప్పటికే చర్చలు జరుపుతోన్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ రిటైల్ ఆదాయం 20శాతం పెరిగి రూ.69,948 కోట్లకు చేరుకున్న విషయం విదితమే. దేశవ్యాప్తంగా 555 స్టోర్లు ప్రారంభించి ఇది రిలయన్స్ సామ్రాజ్యాన్ని పనితీరుతో కాపాడింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ రిటైల్‌లో




ముఖేష్ అంబానీ షేర్ల విక్రయం పెట్టుబడులను ఆకర్షిస్తుందా అనేది ప్రధాన ప్రశ్న. రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ (ఒ2సి) సెగ్మెంట్ పేలవ పనితీరు కనబరుస్తున్న తరుణంలో ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పెట్టుబడిని ఒ2సికి మళ్లించాలని ముఖేష్ అంబానీ యోచిస్తున్నారు. ఇదే క్రమంలో సౌదీ అరామ్‌కో భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. దీనికి తోడు ఇటీవల రిలయన్స్ తన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ వ్యాపారాన్ని డీమెర్జ్ చేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో సుమారు ఒక బిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టవచ్చని తెలుస్తోంది. దీంతో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లకు పెరగనుంది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్ అనేది కిరాణా, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్‌లో రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ కింద అజియో, జియోమార్ట్ మాత్రమే కాకుండా వివిధ దుస్తుల బ్రాండ్లు, సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్లు కూడా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.